ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
28-11-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 300 పేజీలు: 12 వెల: 6.50

**ప్రధాని అభీష్టం మేరకు నడుచుకుంటా: షిండే**

**ఇజ్రాయెల్, హెజ్బొల్లా కాల్పుల విరమణకు మద్దతు**

9లో

## దూసుకొస్తున్న ఫెంగాల్ తుఫాను



### నేడు, రేపు రాష్ట్రంలో భారీ వర్షాలు
### తమిళనాడు, పుదుచ్చేరికి రెడ్ అలర్ట్

**విజయవాడ, నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం తుపానుగా మారనుంది. దీంతో తమిళనాడు, పుదుచ్చేరికి భారత వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. తమిళనాడులోని పలు జిల్లాల్లో ఆకస్మిక వరదలు వచ్చే అవకాశం ఉందని తెలిపింది. ఫెంగల్ తుఫాన్ ప్రభావంతో గురువారం నుంచి రెండు రోజుల పాటు పుదుచ్చేరిలోని కారైకల్‌లో అతి భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ చెప్పింది. తమిళనాడులోని పుదుచ్చేరితో పాటు ఏపీలోనూ మూడు రోజులు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఫెంగాల్ తుపాను తమిళనాడులోని నాగపట్టణం నుంచి 500 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో తమిళనాడు తీరానికి తుపాను దగ్గరగా రాబోతోందని చెప్పారు. మరోవైపు తమిళనాడులోని తిరుచ్చి, రామనాథపురం, నాగపట్నం, కడలూరు, విల్లుపురం, తిరువళ్లూరు జిల్లాల్లో వర్షాల కారణంగా స్కూళ్లు, కాలేజీలకు అధికారులు సెలవు ప్రకటించారు. ఆకస్మిక వరదలు, భారీ >>2

# రాష్ట్రానికి నిధులు పెంచండి

### ప్రధాని మోడీని కోరిన డిప్యూటీ సిఎం పవన్
### జాతీయ పర్యాటక వర్సిటీని ఏర్పాటు చేయండి
### పంచాయతీరాజ్ పటిష్టతకు చేయూతనివ్వండి
### ప్రధానికి విన్నవించిన పవన్



బుధవారం ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయిన డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఈ రోజు ఢిల్లీలో సమావేశమయ్యారు. రాష్ట్రాభివృద్ధికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై ప్రధాని నరేంద్రమోడీతో చర్చించారు. పోలవరం ప్రాజెక్ట్, అమరావతి నగర నిర్మాణానికి కేంద్రం అందిస్తున్న సహకారానికి ధన్యవాదాలు తెలిపారు. గ్రామీణాభివృద్ధి, జల్‌జీవన్ మిషన్ కార్యక్రమాలకు మరింత సహకారాన్ని నిధులను అందించాలని కోరారు.15వ ఆర్థిక సంఘం నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తూ, రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతున్న కేంద్రానికి కృతజ్ఞతలు తెలిపారు. సెప్టెంబరులో మొదటి విడత నిధులుగా రూ.998.74 కోట్లు విడుదల చేయడం సంతోషకరం.

రెండో విడత నిధుల కోసం రూ.1052.46 కోట్లను ప్రతిపాదించడం జరిగింది.గతంలో వివిధ కారణాల రీత్యా పెండింగ్‌లో ఉండిపోయిన రూ.63.73 కోట్ల నిధులనుకూడా రెండోవిడత నిధులతో విడుదల చేయాల"ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రసాద్ (ప్రిలిగ్రిమేజ్ రెజువెనేషన్ అండ్ స్పిరిట్యువల్, హెరిటేజ్, ఆగ్మెంటేషన్ డ్రైవ్) స్కీంను రాష్ట్రంలోని అరసవల్లి, మంగళగిరి ఆలయాలకు అమలు చేయాలని కోరారు. వీటిని ప్రసాద్ స్కీంలో చేర్చడం ద్వారా ఉత్తరాంధ్ర, అమరావతి రీజియన్లలో కీలకమైన ఆలయాలకు కొత్త కళ వస్తుంది. సౌకర్యాలు పెరుగుతాయి. భక్తులు, పర్యటకులు పెరుగుతారు. దీంతో పాటు స్థానికులకు ఉపాధి పెరగడం, వారి జీవన శైలి మెరుగవుతుంది. రాష్ట్ర రాజధాని ప్రాంతం అమరావతిలో నిర్మించ తలపెట్టిన అత్యాధునిక పర్యటక భవన్‌కు కేంద్ర పర్యటక శాఖ ఎంవోటీగా రూ.80 కోట్లు విడుదల చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త పర్యాటక శాఖల కార్యాలయాలు దీనిలో ఏర్పాటు చేస్తారు. దీంతోపాటు పర్యటక భవన్‌లో తగిన >>2

## కూటమి నేతల మధ్య ఫ్లైయాష్ వివాదంపై సిఎం ఆగ్రహం

**విజయవాడ నవంబరు 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వ ప్రతిష్టకు భంగంకలిగించినా, శాంతి భద్రతలకు విఘాతం కలించినా ఎంతటి వారినైనా క్షమించేది లేదని సిఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు. వైఎస్ఆర్ జిల్లా ఆర్టీపీపీ ఫ్లైయాష్ వివాదం టిడిపి.బిజెపి కీలక నేతల నడుమ నెలకుంది.ఇది సున్నిత పరిస్థితులకు దారి తీసింది. సిఎం చంద్రబాబు దృష్టికి వెళ్లింది.ఈ ఘటనపై సిఎం చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. కూటమి నేతలపై సిఎం తీరుపై సిఎం చంద్రబాబు మండిపడ్డారు.ఇటువంటి ఘటనలను ఉపేక్షించేది లేదన్నారు. తెలుగుదేశం పార్టీనేత, మాజీ ఎమ్మెల్యే జేసి ప్రభాకర్‌రెడ్డి భారతీయ జనతాపార్టీ ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. సిఎంవో, జిల్లా అధికారులతో చంద్రబాబు మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ వివాదం ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేలా ఉందని సిఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతిభద్రతల సమస్య సృష్టించేలా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల విషయంలో ఎక్కడా సమస్య రాకుండా చూడాలని కఠినంగా ఉండాలని అధికారులకు స్పష్టం చేశారు. మొత్తం ఘటనపై పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ వ్యవహారాన్ని తక్షణం పరిష్కరించాలన్నారు.చట్టపరిధిని అతి క్రమిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# త్వరలో రెవెన్యూ సదస్సులు

### కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం అమలులోకి
### రాష్ట్రంలో స్వల్ప వ్యవధిలో 52.45 లక్షల టిడిపి సభ్యత్వాలు
### సాగునీటి, సహకార సంఘాలకు త్వరలోనే ఎన్నికలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ.నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అత్యంత శక్తివంతమైన పార్టీగా నిలుస్తోందని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు.ఆయన టిడిపి నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వల్ప వ్యవధిలోనే 52 లక్షల టిడిపి సభ్యత్వాలు నమోదు చేయించడంపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను అభినందించారు. సభ్యత్వ నమోదులో తొలి 10 స్థానాల్లో ఉన్న నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, నాయకులను కూడా అభినందించారు.

రాజంపేట, కుప్పం, కళ్యాణదుర్గం, పాలకొల్లు, ఆత్మకూరు, మంగళగిరి, కనిగిరి, కోడూరు, వినుకొండ, కావలి నియోజకవర్గాలు టాప్ 10లో ఉన్నాయి. అక్కడి నాయత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. సభ్యత్వాల నమోదుపై ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకుని లక్ష్యం దిశగా తీసుకెళ్తున్న మంత్రి లోకేష్‌ను అభినందిస్తున్నా. రోజుకు వేలాదిగా సభ్యత్వాలు నమోదువుతున్నాయి. తెలంగాణలో కూడా సభ్యత్వ నమోదు వేగం పుంచుకుంటోంది. రూ. లక్షతో శాశ్వత సభ్యత్వ విధానం మొదటిసారి తెచ్చాం. దీనికి కూడా అనూహ్యమైన స్పందన వస్తోంది. శాశ్వత సభ్యత్వ రుసుం ద్వారా వచ్చే వాటితో నిరుపేద కార్యకర్తల కుటుంబాలను ఆదుకుంటాం. గతంలో రూ.100లతో రూ.2 లక్షలు బీమా ఉండేది... ఇప్పుడు దాన్ని రూ.5 లక్షలకు పెంచాం. రాబోయే రోజుల్లో కార్యకర్తలను ఆర్థికంగా, రాజకీయంగా పైకి తీసుకొస్తాం అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. గత ఐదేళ్లలో పార్టీ కేడర్‌కు రూ.140 కోట్లు బీమా, ఆరోగ్యం, విద్య కోసం సాయం అందించాం. టిడిపి బలోపేతానికి అన్ని ఆర్గనైజేషన్లలో పార్టీ నాయకత్వాన్ని నియమిస్తాం. రోడ్ల మరమ్మతులకు రూ.14 వందల కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి ఎపిలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తాం. యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజలను చైతన్యవంతం చేస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించాలి. ఇది సంక్షేమానికి పెద్ద పీటవేసే ప్రభుత్వం. అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. సుపరిపాలనకు ప్రాధాన్యత నిస్తున్నాం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం. గత ఐదేళ్ల విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని సిఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.పార్టీని ప్రభుత్వంతో అనుసంధానం చేసి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళతామని చెప్పారు. త్వరలో సాగునీటి సంఘాలు, సహకార సంఘాల ఎన్నికలు ఉన్నాయన్నారు. ఈ ఎన్నికల్లోనూ కూటమి అభ్యర్థులే గెలిచేలా కృషి చేయాలని చంద్రబాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

భవిష్యత్తులోకార్యకర్తలను ఆర్థికంగానూ, రాజకీయంగానూ పైకితీసుకువస్తామని హామీ ఇచ్చారు. గడచిన >>2

## మారిటైమ్ హబ్‌గా రాష్ట్రం

### సుదీర్ఘ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేద్దాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ, నవంబరు 27: ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకునేలా ఎపిని మారిటైమ్ హబ్‌గా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు.దీనిపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. 1,053 కి.మీ పొడవైన తీరప్రాంతాన్ని ప్రభావితం చేస్తూ ప్రపంచ స్థాయి సముద్ర తీర రాష్ట్రంగా మారిటైమ్ పాలసీని రూపొందించాలని అన్నారు. బుధవారం సచివాలయంలో దీనిపై సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి ఎపిని వరల్డ్ క్లాస్ మారిటైమ్ స్టేట్‌గా, వినూత్న విధానాలతో తీరప్రాంతాన్ని అభివృద్ధి చేయడం, మౌలిక వసతుల కల్పన, సమర్థవంతమైన పాలన ద్వారా సుస్థిర ఆర్థిక వృద్ధి సాధించడం రాష్ట్ర విజన్‌గా పేర్కొన్నారు.

**మారిటైమ్ పాలసీలో నాలుగు ముఖ్యాంశాలు :**

పోర్ట్ డెవలప్‌మెంట్, ప్రాట్ ప్రాక్సిమల్ ఏరియా డెవలప్‌మెంట్, షిప్ బిల్డింగ్ క్లస్టర్, అనుబంధ సముద్ర కార్యకలాపాలు.. ఇలా నాలుగు ముఖ్య ప్రతిపాదిత అంశాలు మారిటైమ్ పాలసీలో పొందుపరుస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రతి అంశం కింద ఫోకస్ ప్రాంతాలు గుర్తించామని చెప్పారు.

ఆర్ఓఆర్ఓ, ఆర్ఓపాక్స్ సేవలతో సహా అంతర్గత జలమార్గాల కోసం హైబ్రిడ్ మోడల్‌ను అమలు చేయడం.సముద్ర రంగంలో పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ కార్యక్రమాలను ఏకీకృతం చేయడం.ఏపీలో మారిటైన్ యూనివర్సిటీ స్థాపించడానికి అందుకు అవసరమైన నైపుణ్యాభివృద్ధి, పరిశోధన తదితర అంశాలలో తోడ్పాటు కోసం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ సీన్ను భాగస్వాములుగా చేసుకోవడం. ఈరంగంలో సంస్కరణలద్వారా ఆర్బిట్రేషన్, డిస్ప్యూట్ రిజల్యూషన్ మెకానిజం కొరకు ఉత్తమ పద్ధతులను ప్రవేశపెట్టడం. >>2



బుధవారం త్రాగునీటి సమస్యపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న మంత్రి నారాయణ

## విజయవాడ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు

### అమృత్ పథకంలోని పెండింగ్ పనుల పూర్తికి ప్రాధాన్యం
### ఐలా పరిధిలోని ఇళ్లకు వెంటనే తాగునీటి సౌకర్యం: మంత్రి నారాయణ

**విజయవాడకార్పొరేషన్,నవంబరు 27,ప్రభాత వార్త:** గత ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే విజయవాడలో కొన్ని చోట్ల త్రాగునీటి సమస్య ఉందని, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నగరపాలక సంస్థ అధికారులు,ప్రజా ప్రతినిధులతో మంత్రి నారాయణ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపల్‌కార్పొరేషన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులు,చేపట్టాల్సిన అభివృద్ధి పనులతో పాటు ఇతర అంశాలపై ఆయన చర్చించారు. విజయవాడ ఈస్ట్ ఎంఎల్ఎ గద్దె రామ్మోహన్, సెంట్రల్ ఎంఎల్ఎ బోండా ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర,కార్పొరేషన్ అధికారులు ఈ సమీక్షా సమావేశానికి హాజరయ్యారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో త్రాగునీరు సరిగా అందడం లేదని శాసనసభ్యులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్య పరిష్కారానికి కొన్ని చోట్ల మంచినీటి ట్యాంకులు నిర్మించాలని అధికారులు తెలిపారు. వెంటనే ఆయాట్యాంకుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని,అవసరమైన నిధులను విఎంసి జనరల్ ఫండ్స్ నుండి కేటాయించాలని ఆయన ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో అమృత్ పథకం నిధులు విడుదల కాలేదని ఆ నిధులు కనుక వచ్చి ఉంటే విజయవాడ నగరంలో త్రాగునీటికి కొరత ఉండేది కాదన్నారు. కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన ఇంజనీరింగ్ పనులపై ఆయన సుదీర్ఘంగా చర్చించారు.అమృత్ పథకంలో చేపట్టిన పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయని,వాటిని పూర్తి చేయడానికి ఎంతమేరకు నిధులవసర మవుతాయని అధికారులనడిగి ఆయన తెలుసుకున్నారు. ఇంటింటికీ నీటి కుళాయి కనెక్షన్ల వివరాలు పూర్తి స్థాయిలో ప్రతి ఇంటికీ రక్షిత నీటి సరఫరాకు అవసరమ్యే నిధుల వివరాల గురించి సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియాపరిధిలో గురునానక్‌నగర్‌లోఉన్న సుమారు 400ఇళ్ళకు త్రాగునీటి సరఫరా ఇవ్వడం లేదనే విషయాన్ని గద్దెరామ్మోహన్ ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అయితే ఐలాతో ఉన్న సాంకేతిక పరమైన కారణాలతో కార్పొరేషన్ నుండి మంచినీటి పైప్‌లైన్ ఇవ్వలేదనే విషయాన్ని కమీషనర్ ధ్యానచంద్ర మంత్రిదృష్టికి తీసుకువచ్చారు. ఆయాఇళ్లకు వెంటనే మిచినీటిని అందించేందుకు అవసరమైన పైప్ లైన్‌లు నిర్మించాలని మంత్రి అధికారులను ఆదేశించారు.సాంకేతికపరమైన అవరోధాలను తొలగించేందుకవసరమైన చర్యలను చేపట్టాలన్నారు.

## అనంతపురంలో ఎంబిబిఎస్ విద్యార్థి ఆత్మహత్య



రోహిత్ (ఫైల్)

**ఉరవకొండ, నవంబరు 27 ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఉరవకొండ పట్టణానికి చెందిన ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ చదువుతున్న వైద్య విద్యార్థి గిద్దలూరు వీర రోహిత్ (23) బుధవారం ఆత్మహత్య చేసుకున్నాడు. జిల్లా కేంద్రం అనంతపురంలోని తాను చదువుకొంటున్న మెడికల్ కళాశాల హాస్టల్ గదిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోగా సాయంత్రం తోటి విద్యార్థులు గుర్తించారు. వెంటనే హాస్టల్ అధికారులకు సమాచారం అందించగా వారు ఆత్మహత్య చేసు కున్న గదికి చేరుకొని వీర రోహిత్‌ను కిందకు దించి ఆసుపత్రికి తరలించగా అతను అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పరీక్షల ఒత్తిడిను తట్టుకోలేకపోతున్నానని అందుకే ఆత్మహత్య చేసుకొంటున్నానని తన చావుకు ఎవరూ కారణం కాదని ఆత్మహత్య చేసుకోవడానికి ముందు చిన్నపాటి నోట్ రాసినట్లు కుటుంబ సభ్యుల ద్వారా తెలిసింది. వీర రోహిత్ కుటుంబం పట్టణంలోని షిరిడిసాయినగర్‌లో నివాసముంటుండగా తల్లిదండ్రులు ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులు. తండ్రి శివప్రసాద్ >>2

## ఉరి వేసుకొని కానిస్టేబుల్ ఆత్మహత్య

**విజయవాడ క్రైం,నవంబరు 27,ప్రభాతవార్త:** విజయవాడలో ఓ దారుణం చోటు చేసుకుంది. యనమలకుదురులో చిరంజీవి అనే కానిస్టేబుల్ ఆత మ్రహత్య చేసుకున్నాడని పెనమలూరు సిఐ వెంకటరమణ పేర్కొన్నారు. అతను ప్రస్తుతం ఇంటలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో డ్రైవరుగా పనిచేస్తున్నాడని, అతని స్వస్థలం నెల్లూరు జిల్లా వెంకటగిరి అని తెలిపారు. మంగళవారం రాత్రి తన భార్యకు బంధువులకు తాను ఆర్థిక ఇబ్బందులతో సతమతమవు తున్నానని, >>2





## టిటిడికి నెయ్యి సరఫరాలో గోల్‌మాల్

## కల్తీ నెయ్యితో దేవునికే శఠగోపం!

## మూలాలు కదిలిస్తున్న సిబిఐ సిట్

## నోటీసుల జారీ దిశగా కార్యాచరణ

# టెండర్లు ఒకరికి.. సరఫరా మరొకరు!

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలతిరుపతిదేవస్థానానికి లడ్డూ ప్రసాదాల తయారీకి అవసరమైన స్వచ్ఛమైన నాణ్యత ఉన్న ఆవునెయ్యిసరఫరా చేయడానికి గత మూడేళ్ల క్రిందట టెండర్లు దక్కించుకున్న డైరీలు చేసిన నిర్వాకం సిబిఐ సిట్ అధికారుల బృందాన్ని ఆశ్చర్యచకితుల్ని చేస్తోంది. కల్తీనెయ్యి సరఫరా చేసిన కేసులో లోతుగా దర్యాప్తు చేస్తున్న సిబిఐ సిట్ అధికారులకు అసలు ఊహకు అందని రీతిలో జరిగిన గోల్‌మాల్ వ్యవహారంలో ఎవరి హస్తం ఉంది, దీనివెనుక ఉన్న గత టిటిడి అధికారులు,ధర్మకర్తలమండలి పెద్దలు ఎవరనేది ఇప్పుడు కీలకంగా వెలుగుచూడనుంది.


అసలు టిటిడికి నెయ్యిసరఫరాకు టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు ఎవరు, సంబంధిత వారికి అర్హతలున్నాయా, ఒప్పందం మేరకు ఏ డైరీ నుండి నెయ్యిట్యాంకర్లు పంపారు, ఎక్కడ నుండి వచ్చాయి అనే కోణంలో సిట్ అధికారులు మూలాలు వెలికితీస్తున్నారు. ఈ కోణంలో చేపడుతున్న దర్యాప్తులో భాగంగా గత టిటిడి అధికారులు, ధర్మకర్తలమండలి పెద్దలను కూడా విచారణ చేసే అవకాశం కనిపిస్తోంది. విచారణకు పిలవడానికి ముందే అవసరమైన అన్ని ఆధారాలను సిబిఐ సేకరించింది. ఇప్పటికే అటు వైష్ణవి, ఏఆర్ డైరీల నుండి స్వాధీనం చేసుకున్న ఫైళ్లు, రోజువారీగా నెయ్యిట్యాంకర్లు సరఫరా చేసిన వాహనాలు, డ్రైవర్లు, వైష్ణవి డైరీనుండి పంపిన ట్యాంకర్లు, వాటి నంబర్లు, డ్రైవర్ల సమాచారం రాబట్టారు. వీరిని రెండురోజుల్లో తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్‌లో ఉన్న సిట్ కార్యాలయానికి >>2

## విజయపాల్‌కు రిమాండు

**ఒంగోలు, ప్రభాతవార్త :** విజయపాల్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. విజయపాల్‌కు రిమాండ్ విధించిన గుంటూరు కోర్టు బుధవారం ఈ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది. 14 రోజులు రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు. 11 పేజీల రిమాండ్ రిపోర్టును కోర్టుకు అందించారు. పోలీసులు. వాస్తవాలు రాబట్టేందుకు కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరమని పేర్కొన్నారు. పోలీసులు. ఇంకా రిపోర్టును పరిశీలించి విజయపాల్‌కు రిమాండ్ విధిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసిన కోర్టు. ఆ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇంతకు ముందు సిఐడి మాజీ ఎఎస్పీ విజయపాల్‌ను భారీ భద్రత మధ్య గుంటూరుకు తరలించారు పోలీసులు. ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ నుంచి ఎస్పీ కార్యాలయానికి విజయపాల్‌ను తీసుకెళ్లిన పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. ప్రస్తుత ఉపసభాపతి రఘురామకృష్ణమరాజును అక్రమంగా అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయో >>2

28-11pg2exHMNWJQE.qxd:28-11pg2exHMNWJQE.qxd 01/01/01 9:26 AM Page 1





ఉపరాష్ట్రపతి ధన్కడ్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృశ్యం

## ఉప రాష్ట్రపతితో డిప్యూటీ సీఎం పవన్ భేటీ

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిసారు.ఆయనను ఉచితరీతిన సత్కరించారు. ఆయనకు వీణ బొమ్మను జ్ఞాపికగా అందించారు.గత రెండు రోజులుగా పవన్ కళ్యాణ్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు.రాష్ట్ర సమస్యలపై ప్రధాని నరేంద్రమోదీ,ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సహా పలువురు మంత్రులను కలిసారు.రాష్ట్రానికి నిధులు మంజూరు తదితరాంశాలపై వారితో చర్చించారు. ఈ క్రమంలో ఆయన భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్‌ను కలుసుకున్నారు.ఇద్దరి నడుమ పలు అంశాలపై కీలకంగా మాట మంతి జరిగింది.ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్‌ను భారత ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ విందుకు ఆహ్వానించారు.

## ధాన్యం కొనుగోలు చేసిన 24గంటల్లో రైతుల ఖాతాలకు డబ్బు జమ: మంత్రి నాదెండ్ల

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ధాన్యం కొనుగోలు అవ్వగానే 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో జమ అయ్యే విధంగా ఏర్పాటు చేసే కొన్ని సంస్కరణలను తీసుకొచ్చామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలశాఖ, వినియోగదారులవ్యవహారాల శాఖామంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కృష్ణా జిల్లా కంకిపాడు మండలంలో పునాదిపాడు, కోలవెన్ను రైతు సేవా కేంద్రాలను మంత్రి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు విషయంలో గత సంవత్సరంతో పోల్చుకుంటే కనీవిని ఎరుగని రీతిలో ఈ సంవత్సరంలో నాలుగు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం పూర్తయిందని వివరించారు. వర్షాలు, తుఫాను వచ్చే పరిస్థితి కనపడటం వల్ల రైతులు ఆవేదన చెందుతున్న సందర్భంలో మిల్లుల వద్దకు హడావిడిగా తరలించే ప్రయత్నంలో గోతాలు కానివ్వండి, లారీ ట్రాన్స్ పోర్ట్ కానివ్వండి... ఈ సమస్యలు అధిగమించడానికి అధికారులకు కొన్ని సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కచ్చితంగా రైతుకు ప్రాధాన్యమిచ్చి వారి కోరిన విధంగా వారికి అందుబాటులో దగ్గరలో ఉన్న మిల్లులకు తీసుకువెళ్లే వెసులుబాటు కల్పించామని నాదెండ్ల చెప్పారు. కృష్ణాజిల్లా, ఎన్టీఆర్ జిల్లా ఎక్కడైతే ధాన్యం కొనుగోలు చేస్తున్నామో వారికి ఎక్కడా ఇబ్బంది కలగకుండా 24 నుంచి 48 గంటల్లోపే కల్లాల దగ్గర ఉన్న ధాన్యం మిల్లుల వద్దకు తీసుకెళ్లే ఏర్పాట్లు చేయడానికి యంత్రాంగం సిద్ధంగా ఉందని వివరించారు. ఇంకా చేయాల్సింది చాలా ఉంది. మన రాష్ట్రంలో అనేకమంది కౌలు రైతులు కాబట్టి వారికి నష్టం కలగకుండా చూసే బాధ్యత మాపై ఉందన్నారు.

## విజయపాల్‌కు రిమాండు

>> గుంటూరు కేసులో రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్‌ను మంగళవారం రాత్రి ఒంగోలు ఎస్పీ ఎఆర్ దామోదర్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఒంగోలు జీజీహెచ్‌లో విజయపాల్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గుంటూరు కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు గుంటూరుకు తరలించారు. రఘురామ కృష్ణరాజు కేసులో మంగళవారం విజయపాల్ ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం రాత్రి 9గంటలకు అరెస్టు చేసినట్లు ఎస్పీ ఎఆర్ దామోదర్ ప్రకటించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం దాక ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లో విజయపాల్ ఉన్నారు.

# నిధులు పెంచండి

>> సదుపాయాలు, పర్యాటకులకు అవసరం అయ్యే సమాచారం లభిస్తుంది. దీంతో పాటు రాష్ట్ర పర్యాటక మార్కెటింగ్ చేసుకోవడానికి కేంద్రం తగిన విధంగా సహకారం అందించాలి. కేంద్రం చేసే గ్లోబల్ పర్యటక మార్కెటింగ్ లోనూ తప్పనిసరిగా చూడాల్సిన ప్రదేశాల్లో ఆంధ్రప్రదేశ్‌ను ప్రమోట్ చేయాలి. రాష్ట్ర పర్యాటక ప్రాజెక్టులకు వోటు కల్పించాలి.రాష్ట్రంలో పర్యాటకులను ఆకర్షించేలా, ఈ రంగాన్ని అభివృద్ధి చేసేలా విద్యార్థులకు నైపుణ్యాలను అందించే జాతీయ పర్యటక యూనివర్శిటీని ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పాలని అభ్యర్థించారు.పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేసేందుకు అవసరమైన భవనాల నిర్మాణం, సిబ్బందికి శిక్షణ, సౌకర్యాల కల్పనకు ఉద్దేశించిన రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ యోజన పథకం కింద 202425 ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ రూ.215.8 కోట్లకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది.

అయితే ఈ పథకం కింద 2021 సంవత్సరం తర్వాత రాష్ట్రానికి నిధుల విడుదల పూర్తిగా ఆగిపోయింది. అయితే ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకానికి సంబంధించి 40 శాతం మ్యాచింగ్ గ్రాంటు ఇవ్వడానికి, బ్యాక్ లాగ్ నిధులకు సంబంధించిన మ్యాచింగ్ గ్రాంటు రూ.42.26 కోట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉంది. ప్రతిపాదించిన నిధుల్లో మొదటి విడతగా రూ.107.90 కోట్లను వెంటనే విడుదల చేయండి. 3 లక్షల మంది ఉద్యోగులకు శిక్షణ, రెండు డివిజర్ల భవనాల నిర్మాణం, 200 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, 500 మారుమూల గ్రామ పంచాయతీలకు కంప్యూటర్ల ఏర్పాటు అవసరం ఉంది. వాటికి ఈ నిధులు ఎంతో ఉపయోగపడతాయి.

రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డవలప్మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఏపీఎస్ఐఆర్డీపీఆర్)కి శాశ్వత భవనం లేదు. దీని నిర్మాణ నిమిత్తం రూ.20 కోట్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్రమోదీని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సముచిత రీతిని సత్కరించి.జ్ఞాపికను అందజేసారు. పవన్ కళ్యాణ్‌తో పాటు జనసేన ఎంపీలు వల్లభనేని బాలశౌరి,ఉదయశ్రీనివాస్‌లు ప్రధానిని కలుసుకున్నారు. బీజేపీ ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, టీడీపీ పార్లమెంటరీ పక్షనాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు పవన్ కళ్యాణ్‌ను ప్రత్యేకంగా కలుసుకున్నారు.

# త్వరలో రెవెన్యూ సదస్సులు

>>ఐదేళ్లలో పార్టీ క్యాడర్ బీమా, ఆరోగ్యం, విద్య కోసం రూ.140 కోట్ల మేర సాయం అందించామని వెల్లడించారు.సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామన్నారు. రాష్ట్రంలో రోడ్ల మరమ్మతులకు రూ.1,400 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. సంక్రాంతి నాటికి రోడ్లపై గుంతలు లేకుండా చూస్తామని చెప్పారు.

యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకెళుతున్నామని వివరించారు.

మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమేనని స్పష్టం చేశారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని తప్పులు చేసేవారికి చట్టపరంగా శిక్ష పడేలా చేస్తామని అన్నారు. గత ఐదేళ్ల విచ్చలవిడిగా ఎక్కడిక్కడ భూ సమస్యలు సృష్టించారని చంద్రబాబు ఆరోపించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తామని చెప్పారు. గత నెల 26న పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. పార్టీ సభ్యత్వం అంచనాలు దాటడం సంతోషంగా ఉందన్నారు.ఇదోక చరిత్ర అన్నారు.పార్టీ ఎంపీలు, ఎంపీలు,ఎంఎల్సీలు, పార్లమెంట్ నియోజక వర్గాల అధ్యక్షులు, గ్రామ స్థాయి కార్యకర్తలతో తాను నేరుగా మాట్లాడుతుంటానన్నారు. అన్ని విధాలుగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని గాడిన పెడుతున్నామన్నారు. పార్టీ కోసం కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు ఇచ్చామన్నారు.సరైన వ్యక్తిని సరైన చోట ఉంచుతామన్న మాటకు కట్టుబడి.పార్టీ కోసం క్రమశిక్షణగా పనిచేసిన వారిని పదవుల్లో నియమిస్తున్నామన్నారు. గత అరాచక పాలనలో మన కార్యకర్తలు ప్రాణాలు,ఆస్తులు పోగొట్టుకున్నారు.

బెదిరింపులు భయపడకుండా పోరాటం చేయడం వల్లే 57 శాతం ఓట్లతో 93శాతం స్ట్రైకరేట్‌తో కూటమి విజయం సాధించిందన్నారు.మనం 11 స్థానాలు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయామన్నారు.కొత్తగా పొలిటికల్ గవర్నెన్స్ విధానం అమలులోకి తీసుకువచ్చామన్నారు. ఐదేళ్లలో పార్టీ కేడర్ కు రూ.140 కోట్ల బీమా, ఆరోగ్యం, విద్య కోసం సాయం అందించాం. టీడీపీ బలోపేతానికి అన్ని ఆర్గనైజేషన్లలో పార్టీ నాయకత్వాన్ని నియమిస్తాం. రోడ్ల మరమ్మతులకు రూ.14 వందల కోట్లు మంజూరు చేశాం. సంక్రాంతి నాటికి ఏపీలో ఎక్కడా రోడ్లపై గుంతల్లేకుండా చేస్తాం.

యువతకు ఉద్యోగ కల్పనే ప్రధాన లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. మనం చేసే రాజకీయం కేవలం ప్రజల కోసమే. ప్రజలు చైతన్యవంతం చేస్తూ మనం చేస్తున్న మంచి కార్యక్రమాలను వివరించాలి. ఇది సంక్షేమానికి పెద్ద పీట వేసే ప్రభుత్వం. అభివృద్ధికి నాంది పలుకుతున్నాం. సుపరిపాలనకు ప్రాధాన్యత ఇస్తున్నాం. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తప్పులు చేసిన వారిని చట్టపరంగా శిక్షపడేలా చేస్తాం. గత ఐదేళ్ల విచ్చలవిడితనంతో ఎక్కడికక్కడ భూ సమస్యలు సృష్టించారు. త్వరలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తాం అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు.



మాజీ స్పీకర్ జీవి మవలంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా

## లోక్‌సభ స్పీకర్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్న శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణ రాజు బుధవారం ఢిల్లీ పార్లమెంట్ హౌస్‌లో లోక్‌సభ గౌరవనీయ స్పీకర్ ఓం బిర్లాని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా, అయ్యన్న పాత్రుడు రఘురామ కృష్ణ రాజు త్వరలో జరుగనున్న 16వ ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ నూతన సభ్యుల అవగాహన కోసం శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ఓం బిర్లా గారిని ఆహ్వానించారు.

చట్టసభలు,శాసన నిర్వహణ,ప్రవర్తనావళి తదితరాంశాలపై ఈ శిక్షణ తరగతుల్లో వివరించాలని అభిప్రాయపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఓం బిర్లా ఆ ఆహ్వానాన్ని గౌరవంగా స్వీకరించి, ప్రతిపాదిత అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడానికి లోక్‌సభ కార్యదర్శుల కార్యాలయం ద్వారా అవసరమైన అన్ని సహాయాలు అందించవచ్చున్నట్లు హామీ ఇచ్చారు.

## పార్లమెంటును కుదిపేసిన అదానీ వ్యవహారం

**న్యూఢిల్లీ, నవంబరు 27:** పార్లమెంటు శీతాకాల సమావేశాలు ప్రారంభంనుంచి కూడా అదానీ వ్యవహారంపై ఉభయసభల్లో గందరగోళం నెలకొంది. అమెరికా కోర్టులో అభియోగాలు నమోదయిన క్రమంలో ఈ వ్యవహారంపై చర్చ జరపాలని కాంగ్రెస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. విపక్షాలతో అంశాన్ని లేవనెత్తడంతో ఉభయసభల కార్యకలాపాలకు అంతరాయం కలిగింది.ఇ దాంతో లోక్‌సభ అలా ప్రారంభం అయి ఇలా మధ్యాహ్నం 12 గంటలవరకూ వాయిదాపడింది.ఇ రాజ్యసభను కూడా ఛైర్మన్ జగదీప్‌ధన్కర్ 11.30 గంటలవరకూ వాయిదా వేసారు. తర్వాత ఉభయసభలు ప్రారంభమైనప్పటికీ పరిస్థితిలో ఎలాంటి మార్పురాకపోవడంతో రేపటికి వాయిదాపడ్డాయి. సోషల్ మీడియాలో అసభ్యకర సందేశాల కట్టడికోసం ఉన్న చట్టాలనుద్దేశించి కేంద్ర సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడారు.

## విద్యార్థి ఆత్మహత్య

>> పట్టణంలోని ఎస్ఎల్ఎన్ కాలనీలోని పాఠశాలలో, తల్లి శారద అమిద్యాలలోని పాఠశాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు సంతానంలో పెద్ద వాడిన కుమార్తె లోకేష్ ప్రస్తుతం నీట్ లాంగ్ టెర్మ్ కోచింగ్ తీసుకుంటోంది. కొడుకు మరణవార్త తెలియడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా బోరున విలపిస్తూ జిల్లా కేంద్రానికి హుటాహుటిన బయలుదేరారు. గురువారం మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం ఉరవకొండకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు సమాచారం.

## ఆత్మహత్య

>> తనకు ఎవరెవరు ఎంతెంత డబ్బులు ఇవ్వాలో వారి పేర్లతో పాటు తాను ఎవరికి డబ్బులు,ఎంతెంత ఇవ్వాలో అనే విషయాలను కూడ వాయస్ రికార్డ్ంగును పెట్టినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ తాను ఆత్మ హత్యకు పాల్పడుతున్నట్లు వాయిస్ రికార్డ్ంగ్‌లో చెప్పినట్లు పోలీసుల విచారణలో తేటతెల్లమైంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని మృత దేహాన్ని ప్రభుత్వాసుపత్రికి పంపామని ఆయన తెలిపారు.

### THE GOVERNMENT OF BODOLAND
Results of 27/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 118257
2nd Prize Rs.7000/- 88634
3rd Prize Rs.3500/-
05182 18225 24806 35100 41230
52006 56772 61175 89704 90225
4th Prize Rs.200/-
0541 2014 2429 2855 7440
7495 7755 7874 8000 8591
5th Prize Rs.100/-
0595 0759 1050 1984 2077
2141 4075 5161 5902 9833
6th Prize Rs.50/-
0068 1786 3806 5693 7064 8665
0076 1908 3883 5769 7070 8864
0141 1942 3898 5812 7146 8870
0186 2047 4322 5956 7251 8957
0264 2086 4356 6018 7355 9245
0363 2209 4510 6033 7478 9429
0415 2860 4593 6056 7496 9515
0754 2959 4677 6071 7794 9674
0763 2974 4714 6230 7834 9682
0902 2987 4723 6347 7964 9689
1067 3117 4782 6374 7965 9753
1088 3156 4967 6429 8030 9758
1169 3283 5082 6497 8050 9934
1448 3349 5160 6576 8171 9935
1644 3512 5171 6678 8230 9999
1693 3766 5199 6759 8354
1775 3773 5247 6835 8383

SINGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 855486
2nd Prize Rs.7000/- 69485
3rd Prize Rs.3500/-
19500 29173 30856 32610 36886
38977 59640 67156 77297 94495
4th Prize Rs.200/-
0702 4314 6680 7245 7387
7463 7709 7817 7836 8404
5th Prize Rs.100/-
2265 2555 3325 4342 4871
5146 5366 6107 7404 8505
6th Prize Rs.50/-
0000 2045 3690 5190 6661 8376
0073 2279 3752 5222 6679 8545
0116 2301 3817 5442 6792 8602
0280 2524 3879 5520 6903 8787
0332 2575 3883 5594 6919 9134
0400 2601 3942 5702 7082 9186
0570 2703 4105 5771 7111 9225
0624 2722 4145 5783 7215 9353
0668 2843 4228 6035 7667 9431
0845 2861 4427 6038 7722 9601
0854 2992 4594 6064 7909 9627
0968 3097 4799 6127 7937 9630
1008 3351 4836 6145 7962 9700
1067 3355 4928 6504 8002 9865
1231 3524 4952 6523 8020 9901
1766 3602 4976 6543 8044
1949 3612 5165 6588 8180

KUIL SERIES Dr No:22
1st Prize Rs.100000/- 069084
2nd Prize Rs.7000/- 69138
3rd Prize Rs.3500/-
01603 06517 07788 22341 35602
72610 76120 77706 91444 93552
4th Prize Rs.200/-
1115 2580 4543 4989 5038
7415 8566 8682 8702 8733
5th Prize Rs.100/-
0155 2243 2536 3393 3566
5876 6042 6735 7493 8340
6th Prize Rs.50/-
0054 1276 2614 4153 6293 8387
0237 1343 2622 4482 6392 8416
0261 1428 2631 4644 6478 8739
0359 1445 2688 4675 6497 8809
0388 1576 3190 4685 6841 8940
0444 1764 3244 4836 6936 9060
0468 1803 3320 4881 6995 9169
0680 2031 3400 4964 7173 9451
0743 2144 3450 5135 7210 9497
0758 2156 3476 5295 7277 9584
0793 2191 3479 5350 7773 9617
0944 2270 3592 5469 7787 9688
0953 2280 3736 5618 7903 9713
1059 2284 3837 5704 8087 9738
1127 2473 3933 6021 8165 9964
1170 2476 4023 6067 8244
1214 2502 4053 6112 8342

ROSA SERIES Dr No:22
1st Prize Rs.100000/- 117725
2nd Prize Rs.7000/- 38889
3rd Prize Rs.3500/-
13076 15065 24352 24987 25488
48222 66697 80666 84564 97413
4th Prize Rs.200/-
0007 0749 0758 1007 1502
2113 2305 2878 3220 6232
5th Prize Rs.100/-
1372 2667 3335 3493 4511
4682 5857 6346 6526 7000
6th Prize Rs.50/-
0092 1810 3553 5012 7459 8881
0195 1842 3563 5681 7475 8886
0235 1898 3680 5709 7483 8936
0250 1957 3739 5721 7524 9055
0652 2052 3809 5752 7560 9168
0697 2136 3867 5795 7673 9181
0791 2159 3927 5915 7806 9279
0805 2262 4042 6153 7854 9284
0946 2327 4080 6474 7901 9301
0950 2400 4118 6536 7912 9389
1047 2440 4195 6561 7964 9448
1063 2840 4615 6725 8142 9497
1335 2895 4632 6795 8161 9606
1475 3074 4760 6860 8507 9633
1671 3161 4793 6863 8652 9852
1706 3205 4806 7034 8731
1739 3250 4925 7357 8852

DEAR SERIES Dr No:22
1st Prize Rs.100000/- 598252
2nd Prize Rs.7000/- 29948
3rd Prize Rs.3500/-
02956 16370 21100 25257 40802
46126 63681 68644 85964 92677
4th Prize Rs.200/-
1029 1265 1402 1787 2198
4137 5054 5317 6296 8565
5th Prize Rs.100/-
0649 0662 1955 3211 4261
4857 4866 5299 5436 7190
6th Prize Rs.50/-
0142 2334 4254 5898 7512 8707
0183 2400 4300 5953 7513 8744
0402 2413 4380 6266 7517 8749
0479 2520 4544 6372 7521 8789
0488 2857 4623 6489 7607 8952
0907 2926 4699 6496 7663 9043
1008 2941 4883 6564 7712 9061
1046 3079 4930 6625 7713 9166
1056 3108 4946 6662 7792 9237
1203 3147 5233 6682 7946 9316
1236 3283 5291 6958 8084 9422
1498 3363 5363 6977 8191 9758
1669 3391 5396 7047 8339 9773
1693 3452 5515 7050 8346 9926
1705 3984 5725 7352 8503 9957
2128 4015 5757 7436 8604
2250 4241 5787 7475 8608

THANGAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 385649
2nd Prize Rs.7000/- 07691
3rd Prize Rs.3500/-
02569 19367 20253 21566 31473
38858 44701 46066 68793 77138
4th Prize Rs.200/-
2012 2294 2481 3038 4567
4578 4863 7377 7455 8788
5th Prize Rs.100/-
0996 1781 2943 3673 3737
4576 4648 5087 7156 7226
6th Prize Rs.50/-
0196 2146 3929 5417 6891 8558
0280 2264 3973 5574 6951 8667
0342 2299 3978 5594 7012 8760
0397 2340 4003 5652 7027 8936
0455 2387 4204 5704 7058 9042
0714 2515 4209 6023 7090 9045
0773 2852 4398 6091 7146 9053
1109 2869 4498 6115 7173 9149
1183 2927 4523 6263 7575 9203
1276 3045 4533 6275 7790 9215
1314 3065 4631 6335 7795 9290
1505 3219 4807 6565 7815 9635
1591 3386 4914 6614 7979 9666
1697 3402 5053 6709 8148 9722
1744 3800 5098 6717 8332 9864
2009 3864 5349 6721 8375
2039 3871 5392 6822 8418

### THE GOVERNMENT OF BODOLAND
Results of 27/11/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:22
1st Prize Rs.100000/- 928179
2nd Prize Rs.7000/- 70342
3rd Prize Rs.3500/-
14443 20894 39551 58299 71206
73832 80594 82872 95800 98808
4th Prize Rs.200/-
0103 0854 3070 3259 4748
5875 5947 6276 8925 9461
5th Prize Rs.100/-
1722 1838 3504 4471 5756
5845 6205 7057 8511 8706
6th Prize Rs.50/-
0301 1790 3616 5393 6718 8392
0461 1810 3738 5437 6744 8590
0621 1845 3778 5500 6805 8594
0678 1852 3782 5666 6824 8651
0828 1869 3928 5693 6892 8818
0845 1933 3973 5789 7184 9085
0969 1966 4087 5939 7233 9135
0978 2037 4182 5982 7316 9263
1043 2383 4190 6017 7502 9306
1071 2523 4390 6070 7692 9398
1108 2533 4612 6096 7709 9443
1171 2534 4663 6123 7781 9449
1272 2686 5032 6237 7810 9705
1352 2753 5108 6265 7886 9836
1555 3116 5272 6454 7985 9916
1602 3163 5333 6494 8084
1765 3545 5354 6524 8277

NALLANERAM SERIES Dr No:22
1st Prize Rs.100000/- 194729
2nd Prize Rs.7000/- 47712
3rd Prize Rs.3500/-
04389 10190 19748 25094 30592
32233 62726 68107 88706 98853
4th Prize Rs.200/-
1094 5307 5308 6114 6203
6416 7857 8152 9073 9396
5th Prize Rs.100/-
0128 1049 2396 2504 3655
3916 5421 8627 9120 9475
6th Prize Rs.50/-
0008 2268 3987 6010 7689 8900
0023 2490 4319 6049 7795 8922
0095 2616 4334 6050 7876 9011
0191 2648 4502 6051 7883 9154
0305 2671 4517 6075 8044 9219
0316 2917 4680 6226 8108 9342
0339 2926 4930 6233 8240 9445
0433 2960 4942 6250 8311 9544
0523 2961 5246 6499 8321 9600
1108 3231 5333 6966 8343 9652
1249 3651 5394 7249 8383 9654
1282 3676 5451 7331 8470 9723
1543 3714 5701 7455 8614 9776
1740 3804 5837 7540 8662 9841
2172 3862 5874 7555 8720 9887
2204 3899 5888 7652 8734
2222 3951 6002 7676 8742

KUMARAN SERIES Dr No:22
1st Prize Rs.100000/- 857553
2nd Prize Rs.7000/- 43544
3rd Prize Rs.3500/-
01924 12281 15071 52704 55725
60851 66550 71089 73011 96930
4th Prize Rs.200/-
1958 2765 2899 5771 6419
7209 7603 8037 9151 9357
5th Prize Rs.100/-
0044 0642 1337 1737 2147
3646 3680 6110 7343 8305
6th Prize Rs.50/-
0123 1905 4244 5488 7412 8736
0285 2119 4296 5555 7527 8767
0355 2219 4362 5679 7724 8861
0361 2262 4434 5926 8057 8887
0455 2569 4502 6107 8122 8997
0893 2587 4532 6318 8132 9034
1136 2722 4773 6326 8281 9180
1163 2875 4917 6440 8324 9188
1203 2884 4922 6477 8378 9300
1517 3075 4929 6520 8425 9311
1527 3105 5032 6649 8435 9457
1577 3342 5180 6726 8473 9647
1579 3670 5256 6802 8521 9939
1649 3689 5289 6943 8539 9954
1794 4116 5344 7227 8609 9977
1834 4122 5396 7364 8640
1862 4205 5405 7381 8705

VISHNU SERIES Dr No:22
1st Prize Rs.100000/- 938852
2nd Prize Rs.7000/- 54283
3rd Prize Rs.3500/-
07752 08468 12362 15828 22040
36086 41216 72145 89711 91377
4th Prize Rs.200/-
0402 2450 3671 4399 5096
5923 6522 6929 8307 8479
5th Prize Rs.100/-
1049 1706 1871 4089 4516
6939 7102 7227 7305 8231
6th Prize Rs.50/-
0085 2093 3287 4827 7550 8764
0143 2237 3328 5366 7578 8771
0158 2258 3349 5611 7599 8787
0233 2478 3561 5666 7632 8841
0244 2492 3684 5763 7655 8848
0346 2691 3968 5889 7744 8966
0384 2731 3999 6194 7799 9107
0522 2734 4003 6248 7901 9186
0615 2748 4091 6268 7942 9214
1013 2811 4184 6646 7961 9434
1050 2877 4210 6653 8132 9531
1331 2928 4226 6813 8153 9535
1355 2930 4493 6875 8208 9812
1465 2940 4538 7054 8239 9892
1564 2957 4582 7076 8272 9990
1807 3001 4764 7429 8553
1912 3023 4783 7517 8733

SWARNALAXMI SERIES Dr No:22
1st Prize Rs.100000/- 532838
2nd Prize Rs.7000/- 65432
3rd Prize Rs.3500/-
19492 21277 32196 32665 43890
54498 65909 76643 87517 98509
4th Prize Rs.200/-
1294 1673 1725 2276 5000
5572 5988 6808 8804 9139
5th Prize Rs.100/-
0020 0970 1303 1562 1992
2036 5409 7080 7444 9772
6th Prize Rs.50/-
0049 1763 3523 5206 6711 8606
0058 1882 3525 5429 6726 8726
0273 2116 3622 5477 6804 8816
0411 2139 3707 5500 6813 8876
0578 2197 3713 5566 7022 9010
0627 2379 3777 5570 7258 9062
0688 2418 3853 5590 7283 9109
1020 2426 3974 5647 7315 9110
1325 2450 4169 5701 7541 9147
1339 2687 4300 5721 7831 9188
1341 2738 4321 5841 7832 9242
1493 2764 4515 5920 8047 9349
1534 2833 4746 6273 8158 9357
1543 2947 4924 6281 8310 9439
1545 2979 5043 6289 8392 9803
1687 3246 5053 6404 8427
1720 3464 5084 6645 8559

LION SERIES Dr No:22
1st Prize Rs.100000/- 153354
2nd Prize Rs.7000/- 75640
3rd Prize Rs.3500/-
18977 29833 31184 42535 53606
64598 75342 86385 97144 97714
4th Prize Rs.200/-
1046 1961 2925 3516 4115
4189 4488 7953 9790 9806
5th Prize Rs.100/-
0131 0201 1683 2012 2404
3147 3806 3814 7791 8417
6th Prize Rs.50/-
0211 1164 2793 5139 7012 7895
0252 1220 2862 5191 7047 7987
0302 1354 2960 5217 7089 8108
0312 1612 3213 5284 7152 8321
0479 1619 3220 5683 7179 8445
0498 1829 3435 5701 7307 8527
0515 1874 3452 5798 7328 8633
0556 1885 3546 5868 7341 8668
0662 1954 3743 6067 7391 8684
0682 2246 3946 6146 7415 8758
0737 2266 4008 6202 7429 8785
0790 2282 4013 6233 7669 9425
0833 2417 4546 6243 7679 9525
0884 2430 4614 6299 7682 9836
0952 2580 4809 6437 7685 9983
1076 2696 4854 6450 7786
1120 2716 5085 6927 7891

# ఫెంగాల్ తుఫాను

>> వర్షాలు అంటూ ఐఎండీ జారీ చేసిన హెచ్చరిక నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ అలర్ట్ అయ్యారు. ముందుజాగ్రత్త చర్యలపై సమీక్షించేందుకు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధ్యక్షతన సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. తంజావూరు జిల్లాకు రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రప్పించారు. తిరువారూర్, మయిలాడుతురై, నాగపట్నం, కడలూరు జిల్లాల్లో రెండు బృందాలు పంపబడ్డాయి. మైలాడుతురై, తిరువారూర్, నాగపట్నం, చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం, చెంగెల్‌పేట్, కడలూరు సహా పలు ప్రాంతాల్లో పాఠశాలలు, కళాశాలలకు అధికారులు సెలవు ప్రకటించారు. తుపాను ప్రభావంతో గురువారం కాకినాడ, కోనసీమ, కృష్ణా, నెల్లూరు, సత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని ఏపి విపత్తుల నిర్వహణ సంస్థ అంచనావేసింది. శ్రీకాకుళం, గుంటూరు, ఏలూరు, ఉభయగోదారి జిల్లాలు, అనకాపల్లి, మన్యం, బాపట్ల, ప్రకాశం జిల్లాల్లోనూ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవనున్నాయి. తుఫాను ప్రభావంతో సముద్రం అలజడిగామారుతుందని..మత్స్యకారులు వేటకువెళ్లొద్దని తుపాను హెచ్చరికల కేంద్రం హెచ్చరించింది.

# మారిటైమ్ హబ్‌గా రాష్ట్రం

>> వీటిని సాధించడానికి ఏపి మారిటైమ్ బోర్డును బలోపేతం వంటివి చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. క్రూయిజ్ టెర్మినల్స్, ఫ్లోటెల్స్ వంటి వాటితో మారిటైమ్ టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. అలాగే, క్లీన్ ఎనర్జీ వినియోగించి స్వయం సమృద్ధి సాధించేలా పోర్టులను తీర్చి దిద్దింది.రాష్ట్రం ప్రస్తుతం నాన్ మేజర్ పోర్టుల కేటగిరీలో ఎక్సిమ్ కార్గో హ్యాండిల్‌లో 16 వృద్ధితో దేశంలో రెండవ ర్యాంకు సాధించిందని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ. 15.89 లక్షల కోట్ల జీఎస్డీపీ సాధిస్తామని అంచనా వేశామన్నారు. సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతుల్లో గత ఆర్థిక సంవత్సరానికి గాను 32 వృద్ధితో దేశంలోనే మొదటి స్థానంలో ఉన్నామన్నారు. 202324 సంవత్సరం జాతీయ జిడిపిలో రాష్ట్రవాటా 4.84శాతంగా ఉందన్నారు.రాష్ట్రంలో ప్రస్తుతం మేజర్ పోర్టు విశాఖపట్నంతో సహా, నాన్ మేజర్ పోర్టులు 5, నిర్మాణంలో ఉన్న గ్రీన్ ఫీల్డ్ పోర్టులు 4, నోటిఫై చేసిన పోర్టులు 7 వరకు ఉన్నాయి. ఫిషింగ్ హార్బర్లు ఫేజ్ 1 కింద రాష్ట్రంలో జువ్వలదిన్నె, ఉప్పాడ, నిజాంపట్నం, మచిలీపట్నంలో నిర్మాణ దశలో ఉండగా, ఫేజ్2 కింద బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (అనకాపల్లి), కొత్తపట్నం (ప్రకాశం), ఒడరేవు (బాపట్ల), బియ్యపుతిప్ప (పశ్చిమగోదావరి), మంచినీళ్లపేట (శ్రీకాకుళం) ఫిషింగ్ హార్బర్లు ప్రతిపాదన దశలో ఉన్నాయి. ఏపీ పోర్టు పాలసీ2015లో పోర్టుల అభివృద్ధి, ఉత్తరమధ్య భారతానికి సరుకు రవాణా, ప్రైవేట్ సెక్టార్‌కు ప్రోత్సాహం, పోటీ వాతావరణం, పారదర్శకతకు పెద్దపీట వేయడం జరిగింది. ఈసారి ఇంతకుమించేలా మారిటైమ్‌పాలసీ2024కి తుదిరూపం ఇచ్చే పనిలో అధికారులు ఉన్నారు.

# సరఫరా మరొకరు!

>> పిలవనున్నారు. విచారణలో గత టిటిడి ధర్మకర్తలమండలి సభ్యులు, పెద్దలు ఎవరు సహకరించారనేది ఇప్పుడు వెలుగులోకి రానుంది. ఈ మొత్తం వ్యవహారంలో ఎవరి మెడకు కల్తీపాపం ఉచ్చు బిగియనుందనేది ఇప్పుడు హాట్‌టాఫిక్‌గా మారింది. తిరుమల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యి వినియోగించారనే సంచలనంపై సిబిఐ "ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)లోతుగా విచారణ ప్రారంభించింది. ఈ బృందంలోని 10మంది సభ్యులు నాలుగు బృందాలుగా గత నాలుగురోజులుగా దర్యాప్తు మొదలుపెట్టారు. గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలోని పూర్వటిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారి, కొనుగోలుకమిటీ ఏమేరకు నిబంధనలు పాటించి నెయ్యిసరఫరాకు టెండర్లు పిలిచారు, టెండర్లలో పాల్గొన్న ఐదుసంస్థలు, కాంట్రాక్టర్ల వివరాలు సేకరించిన సిట్ అధికారులు కల్తీనెయ్యికి సూత్రధారులు,పాత్రధారులు ఎవరని తేల్చేపనిలో మూలాలు కదిలిస్తున్నారు. ఇప్పటికే సిబిఐ సిట్ అధికారులు పలు కోణాల్లో టిటిడి మార్కెటింగ్, కొనుగోలు విభాగం, పోటు విభాగంలో కీలక అధికారులను పిలిపించుకుని కొన్ని వివరాలు సేకరించారు. తిరుమలకు 2019 నుండి 2024 మేనెల వరకు నెయ్యి సరఫరాచేసేందుకు టెండర్లు పిలవడం, పాల్గొన్న సంస్థలు ఏవీ,ఎంతవరకు టెండర్లు దక్కించుకుని ఎంతకాలం సరఫరా చేశారు అనే వివరాలు రాబట్టుకున్నారు. ఈ ఆధారాలతో ముఖ్యంగా 2023 డిసెంబర్‌నెల నుండి2024 మేనెల వరకు తిరుమల తిరుపతి దేవస్థానానికి నెయ్యిసరఫరా చేసిన సంస్థలపై కేసులు నమోదుకు అవకాశం ఉంది.ఇందులో ముఖ్యంగా నెయ్యిసరఫరాకు కీలకంగా అనుమతించడంలో పూర్వ టిటిడి బోర్డు పెద్దలు, ఓ ఉన్నతాధికారికి నోటీసులు ఇవ్వాలని నిర్ణయించారు. గత జులైనెలలోనే మూడుసార్లు కల్తీనెయ్యి సరఫరా జరిగిందని గుర్తించిన టిటిడి ఇఒ ఆ ట్యాంకర్లను తిరుమలలో నెయ్యి తీసుకోకుండా వెనక్కుపంపిన విషయం విదితమే. ఆ ట్యాంకర్లలో నెయ్యి కల్తీ జరిగిందనేది ముందుగానే తేల్చేసిన టిటిడి అధికారులు ఏఆర్ డైరీ నెయ్యిట్యాంకర్లను తిప్పిపంపారు. మరీ జులైలో కల్తీనెయ్యి వ్యవహారం వెలుగుచూస్తే సెప్టెంబరు 20వతేదీ వరకు ఎందుకు పోలీసులకు ఫిర్యాదు చేయలేదనేది ఇప్పుడు సిట్ అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. దీనివెనుక ఎవరి ప్రమేయం ఉంది.ఎందుకు అంతకాలం మౌనంగా కల్తీనెయ్యినే లడ్డూలకు వినియోగించారనేది ఇప్పుడు సిట్ కీలక దర్యాప్తులో వెలుగుచూడనుంది.

## వారం - వర్జ్యం

తేది : 28-11-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, కృష్ణపక్షం,
ద్వాదశి ఉ.6.24
చిత్త ఉ.7.35
వర్జ్యం : మ.1.49-3.36
దు.ఉ.10.11-10.56,
2) మ.2.40-3.25
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** శుభప్రసంగాలతో కాలం గడుపుతారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

**వృషభం:** కోపతాపాలకు దూరంగా ఉండండి. ఆర్థిక విషయాలలో ఒడి దుడుకులు ఎదురైనా అధిగమిస్తారు.

**మిథునం:** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ఆరోగ్య, వాహనాల విషయంలో మెలకువ అవసరం.

**కర్కాటకం :** చేపట్టిన పనులు సకాలంలో పూర్తి చేయగలుగుతారు. నూతన మిత్రులతో పరిచయాలు.

**సింహం:** వృత్తి, వ్యాపారాలలో అనుకూలత ఆశించిన స్థాయిలో ఉంటుంది. క్రయ విక్రయాలలో తొందరపాటు వద్దు.

**కన్య :** కుటుంబంలో ప్రశాంతత లోపించకుండా జాగ్రత్త వహించడం చెప్పదగిన సూచన. ఆరోగ్యంపట్ల జాగ్రత్త అవసరం.

**తుల :** సహోద్యోగులతో మెలకువగా ఉండండి. ఎవరో చేసిన పనికి మీపై నిందలు పడే సూచనలు ఉన్నాయి.

**వృశ్చికం:** మొహమాటానికి పోయి మధ్యవర్తిత్వం చేయవలసి రావచ్చు. ఇది ఎంతమాత్రం లాభించే అంశం కాదు.

**ధనుస్సు:** గృహ నిర్మాణము, భూసంబంధిత వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. ధనలాభం.

**మకరం:** నలుగురిని కలుపుకొని సమిష్టి కృషిని సాగించి లబ్ధి పొందుతారు. ఆరంభ శూరత్వ కలిగి ఉంటారు.

**కుంభం:** వ్యాపారస్తులు కొత్త పెట్టుబడుల విషయంలో తగు జాగ్రత్తలు వహించవలసి ఉంటుంది.

**మీనం :** క్రిందపడినా మీదే పై చేయిగా సాగాలని మొండివంతం వడతారు. పుకార్లను విని నిజమని భ్రమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

28-11Pg3exHMNWJQEPLC.qxd:28-11Pg3exHMNWJQEPLC.qxd 01/01/01 9:08 AM Page 1



# రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధికి నూతనోత్తేజం

## పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్



**విజయవాడ,నవంబరు 27,ప్రభాత వార్త ప్రతినిధి:** రాష్ట్ర పర్యాటక రంగానికి ఊతమిస్తూ కేంద్ర ప్రభుత్వ పథకమైన "సాస్కి2024- 25 "ద్వారా తొలి విడతగా రూ.113.751 కోట్లు (66 శాతం) విడుదల చేస్తూ కేంద్ర ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ కందుల దుర్గేష్ తెలిపారు.తొలి విడత నిధుల్లో 75 శాతం వినియోగించాక తదుపరి విడత నిధులు (34 శాతం) విడుదల చేస్తామని కేంద్ర ఆర్థిక శాఖ వెల్లడించిందన్నారు,సాస్కి పథకం ద్వారా విడుదలైన నిధులతో అఖండ గోదావరి, గండికోటను అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు.సాస్కి నిధులతో ఆయా ప్రాంతాల్లో మోలిక వసతులు, సౌకర్యాల కల్పనతో పాటు పర్యాటకులను ఆకర్షించేలా ఏర్పాట్లు చేస్తామని వెల్లడించిన మంత్రి కందుల దుర్గేష్.. కీలకమైన ప్రాజెక్టులను తగిన విధంగా అభివృద్ధి చేయడం ద్వారా రాష్ట్రంలోని పర్యాటకులనే కాకుండా, జాతీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకర్షించవచ్చని మంత్రి కందుల దుర్గేష్. తెలిపారు.ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం తరపున కేంద్ర ప్రభుత్వానికి సంబంధిత కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదిక(డీపీఆర్) సమర్పించామని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పర్యాటకాంధ్రప్రదేశ్ కు సహకరించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ప్రత్యేకంగా మంత్రి కందుల దుర్గేష్ ధన్యవాదాలు తెలిపారు.

## పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు భూముల కేటాయింపు

**విజయవాడ నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూములు కేటాయించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఎకోరెన్ ఎనర్జికి రాళ్ల అనంతపురం, కురుబనహాళ్లిలో ఎకోరెన్‌కు 513.40 మెగావాట్ల సామర్థ్యమున్న ప్రాజెక్టుల ఏర్పాటుకు కేటాయించిన భూముల్లో అదనంగా మరో 277 మెగావాట్ల ప్రాజెక్టుల ఏర్పాటుకు అనుమతించింది. అదనపు మొత్తంతో కలిపి 790.40 మెగావాట్లకు సామర్థ్యం చేరింది. ఆస్ట్రాగ్రీన్ ఎనర్జికి అన్నమయ్య , కడప జిల్లాల్లో అదనపు భూమి కేటాయిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఆ సంస్థ 1800 మెగావాట్ల పంప్డ్ స్టోరేజి విద్యుత్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయనుంది. దీనికోసం గతంలో కేటాయించిన 490 ఎకరాలకు అదనంగా మరో 180 ఎకరాలను కేటాం ఐంచింది. గ్రీన్‌కో సంస్థ కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ సౌర విద్యుత్ ప్రాజెక్టుల్లో భాగంగా 800 మెగావాట్ల నుంచి 1300 సామర్థ్యం పెంచుకోడానికి అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అందులో 500 మెగావాట్లను రెండేళ్లలో పూర్తి చేసేందుకు సంస్థ అంగీకరించింది.

## మత్స్యకారులను కాపాడిన అధికారులకు అభినందనలు: మంత్రి అచ్చెన్నాయుడు

**విజయవాడ,నవంబరు 27, ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణ పట్నం పోర్టుకు సమీపంలో సముద్రంలో చిక్కుకున్న మత్యకారులను సకాలంలో గుర్తించిన అధికారులకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి మరియు మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు ధన్యవాదాలు తెలిపారు.తిరుపతికి 35 కిలోమీటర్ల దూరంలో కృష్ణ పట్నం పోర్టుకు సమీపంలో సముద్రంలో నిలిచిపోయిన మత్స్యకారుల బోటును సురక్షితంగా వెనక్కు తీసుకువచ్చిన అధికారులకు అభినందనలు. ఉదయం నుండి యుద్ద ప్రాతిపదికన చేపట్టిన చర్యలు ఫలించి బోటులో చిక్కుకున్న 9 మంది మత్స్య కారులు సురక్షితంగా ఒడ్డుకు చేరుకునేందుకు కృషి చేసిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, కృష్ణపట్నం మెరైన్ హెడ్ కెప్టెన్ రజత్, ఇతర అధికారులు, సిబ్బందికి మత్స్యకారుల తరపున కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను.

## అన్ని కులాలలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం

### - ఎక్సైజ్ భూగర్భ గనుల మంత్రి కొల్లు రవీంద్ర

**సచివాలయం,నవంబర్ 27,ప్రభాతవార్త :** అన్ని కులాలలకు న్యాయం చేయాలనే లక్ష్యంతో చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందని ఎక్సైజ్ భూగర్భ గనుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు.అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర మ్‌న్‌గా పాపారావు బాధ్యతలు చేపట్టే కార్యక్రమాన్ని అభినందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..కుల వృత్తులు చేసే అందరికి కార్పొరేషన్లు పెట్టాలని ప్రతిపాదించి,గతంలోనే 26కార్పొరేషన్లు ఏర్పాటుచేశాం,ప్రభుత్వం మారడంతో అప్పుడు కేటాయించిన నిధులు వాడకుండా నాశనం చేశారు.మనం మళ్ళీ అధికారంలోనికి రాగానే రూ.39కోట్ల బడ్జెట్ పెట్టాం.బీసీల్లోని కులాలను అభివృద్ధి పదంలో నడపాలనే లక్ష్యంతో 54సాధికార కమీటీలు ఏర్పాటుచేశాం.ఇవే కార్పొరేషన్ భవనాల్లో ధర్నాచేశాం.నిధులివ్వాలని నిలేసినందుకు అరెస్టు చేశారు.నాకు నా తల్లిదండ్రులు జన్మనిస్తే...బాబు గారు నాకు పునర్జన్మనిచ్చారు.మన బీసీలకు నిత్యం అండగా నిలిచేఏకైక పార్టీ టిడిపి మాత్రమే...కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అందించే ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి.సమాజం పట్ల ఎంతో అంకితభావంతో నడుచుకునే అగ్నికుల క్షత్రీయులకు ఇప్పుడు తమ కులాన్ని బాగుచేసుకునేందుకు అవకాశం వచ్చింది.మన కులాన్ని బలోపేతం చేసుకోవడానికి కార్పొరేషన్ ను సక్రమంగా వినియోగించుకోవాలని మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు.



అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన చిలకలపూడి పాపారావును అభినందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

## సిఎం చంద్రబాబు నిర్ణయం పై విఆర్‌వో సంఘం హర్షం

**విజయవాడ, నవంబర్ 27, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అన్ని శాఖల సంబంధించిన వారు సాయంత్రం 6 గంటల తరువాత ఆఫీసుల్లో పనిచేయాల్సిన అవసరం లేదని చెప్పటం పట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారులసంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్ర రాజు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమం త్రి ఆదేశాలు కిందిస్థాయిలో అధికారులు అమలుచేయకుండా పనిఒత్తిడి పెంచుతూ టార్గెట్లు పెడుతున్నారని, దీనికి నిదర్శనంగా ఇబ్రహీంపట్నంలో ఒక విఆర్ఓ సూసైడ్ నోట్ అని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు ఉదయం 10.30 నుండి సాయంత్రం 6 వరకు పనిచేసేలాగా, అలాగే సెలవురోజులు, పండుగ రోజుల్లో విధులకు హాజరు కాకుండా వారి కుటుంబసభ్యులతో గడపడానికి ఆరోగ్య సమస్యలపై హాస్పటల్‌కు వెళ్ళడానికి ఉద్యోగికి వున్న హక్కులను అమలుచేయాలన్నారు.

# డిసెంబరు మొదటి వారంలో సిఎం పోలవరం పర్యటన

## టన్నెల్స్ బ్యాలెన్స్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన మంత్రి రామానాయుడు

**విజయవాడ నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పనులకు సంబందించి ఏరోజు ఎంత పని జరిగింది,అని ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకునేందుకు వీలుగా వెబ్సైట్ రూపొందించి,పనుల వివరాలు ఆ వెబ్ సైట్ లో నమోదుచేయాలని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు సూచించారు. డిసెంబర్ మొదటి వారంలో పోలవరం ప్రాజెక్టు ను సందర్శించి డయా ఫ్రం వాల్,ఈసిఆర్ఎఫ్ డ్యాం పనులకు సంబంధించిన షెడ్యూల్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేస్తారని మంత్రి నిమ్మల స్పష్టం చేశారు.బుదవారం ప్రాధాన్యతా ప్రాజెక్టులపై ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.పోలవరం ప్రాజెక్టులో కీలకమైన డయా ఫ్రం వాల్ నిర్మాణం,ఈసిఆర్ఎఫ్ నిర్మాణ పనులకు సంబందించి ప్రాజెక్ట్ అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీ తయారు చేసిన వర్క్ షెడ్యూల్ పై సమీక్ష నిర్వహించారు.డయా ఫ్రం వాల్ నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి ఎటువంటి ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలనే దానిపై చర్చించారు.దీనితో పాటు ప్రాజెక్టులో కుడి,ఎడమ కాలువలను కలిపే సొరంగాల నిర్మాణాల్లో మిగిలిన తవ్వకం పనులు, అదేవిధంగా లైనింగ్ పనులను వెంటనే మొదలు పెట్టి, నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఇంక పోలవరం ఎడమ కాలువ పనులకు సంబందించిన మిగిలిన పనులను పూర్తి చేయడానికి వీలుగా ఇప్పటికే టెండర్లు పూర్తవ్వగా , వెంటనే పనులు మొదలు పెట్టాలని ఆదేశించారు.భూసేకరణ, పునరావాసం, నిర్వాసితులకు అందించాల్సిన నష్టపరిహారంకు సంబందించిన వివారాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. డిసెంబర్ 8వ తేదీన జరిగే సాగు నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే విధంగా అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఇందుకోసం రెవిన్యూ, ఇరిగేషన్ శాఖలు సమన్వయం చేసుకోవాలని సూచించారు.సాగు నీటి సంఘాల ద్వారా కాలువలు,డ్రైన్స్ వంటి ఇరిగేషన్ పనులలో రైతుల భాగస్వామ్యం తో పాటు వారికి ప్రాతినిధ్యం లభిస్తుందని మంత్రి వీటితో పాటు హంద్రీనీవా,వెలిగొండ,చింతలపూడి, గోదావరి పెన్నా నదుల అనుసంధానం, బుడమేరు,ఐడిసి రిపేర్లు,ఇరిగేషన్ లో అత్యవసరంగా చేపట్టాల్సిన పనులు,గోదావరి డెల్టా డిపిఆర్ లపై సంబందిత అధికారులు, కాంట్రాక్ట్ ఏజెన్సీలతో సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, కడ కమిషనర్ రామసుందరరెడ్డి, ఈఎన్సీ ఎం. వెంకటేశ్వరరావులు హాజరయ్యారు. డిసెంబర్ మొదటి వారంలో ముఖ్యమంత్రి పోలవరంలో పర్యటించి డయా ఫ్రం వాల్, ఈసీఆర్ఎఫ్ డ్యాం పనులు షెడ్యూల్ రివ్యూ చేస్తారని ఆయన అన్నారు. టన్నెల్స్ బ్యాలెన్స్ పనులు, లెఫ్ట్ కెనాల్ పురోగతిపై సమీక్ష చేశారు.

## సీమలో తిరిగే తిరుపతి- కదిరి దేవరపల్లి పాసింజర్ డిసెంబరు వరకు పాక్షికరద్దు!

### గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య యధావిధిగా కొనసాగుతోంది

**గుంతకల్లు రైల్వే,నవంబరు 27,ప్రభాతవార్త** ఉమ్మడి రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను డిసెంబరు ఆఖరు వరకు గుంతకల్లు- కదిరి దేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే,హుబ్లీ డివిజన్‌లోని రాయదుర్గం-కదిరి దేవరపల్లి సెక్షన్‌లో జరుగనున్న రైల్వే స్టేషన్ల యార్డు పునర్నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్న కారణంగా తిరుపతి నుంచి కదిరిదేవరపల్లి వెళ్లే నెంబర్ 07589 ప్రత్యేక పాసింజర్ రైలును డిసెంబరు 1 నుండి డిసెంబరు 31వరకు రద్దు చేశారు. అలాగే కదిరిదేవరపల్లి నుంచి తిరుపతి వెళ్లే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను డిసెంబరు 2నుంచి జనవరి 1వరకు పాక్షికంగా రద్దు చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ రైలును గుంతకల్లు-తిరుపతి-గుంతకల్లు మధ్య డిసెంబరు ఆఖరు వరకు యధావిధిగా నడుపుతున్నామన్నారు.

## సజ్జల భార్గవ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లు 29కి వాయిదా

**విజయవాడ నవంబర్ 27 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టులో వైసీపీ సోషల్ మీడియా నేతలు సజ్జల భార్గవ్ రెడ్డి అర్జున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లపై నేడు విచారణ చేపట్టింది. మొత్తం 8 కేసుల్లో ముందస్తు బెయిల్ ఇవ్వాలని సజ్జల భార్గవ్‌రెడ్డి పిటిషన్లు దాఖలు చేశారు. అయితే అన్ని పిటిషన్లపై నేడు విచారణ చేసిన ఏపీ హైకోర్టు ఈ నెల 29 కి వాయిదా వేసింది. వైసీపీ సోషల్ మీడియా వింగ్ నేత సజ్జల భార్గవ్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్లపై ఆయన తరపున వాదనలు పూర్తి చేశారు. ఏపీలో పోలీసులు రూలింగ్ పార్టీ ఒత్తిడికి ప్రభావితం అవుతున్నారని కోర్టుకు పిటిషనర్ తెలిపారు. వెంటాడి వరుసగా అక్రమ కేసులను పెట్టి ఇబ్బంది పెడుతున్నట్టు పిటిషనర్ తరపు లాయర్ హైకోర్టు తెలిపారు. అంతేకాకుండా ఒక పోస్ట్ పెడితే శ్రీకాకుళం నుంచి కుప్పం వరకు రాష్ట్రమంతా కేసులు పెడుతున్నారన్న పిటిషనర్ తరుపు లాయర్ న్యాయస్థానానికి వివరించారు. వందల సంఖ్యలో కేసులు పెట్టడం వల్ల అనేక మంది ఇబ్బందులు పెడుతున్నారని సుప్రీంకోర్టు మార్గదర్శకాలు కూడా పక్కన పెడుతున్నారని కోర్టు దృష్టికి పిటిషనర్ తీసుకువచ్చారు. ప్రస్తుతం 9 కేసులు ఉంటే అవి 90కి మించి పెరిగేలా కేసులు నమోదు ప్రక్రియ ఉందని, ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ హక్కులను కూడా కాలరాసి అక్రమ కేసులు పెట్టారని పిటిషనర్ తరుపు లాయర్ వాదించారు. ఇదిలా ఉంటే కేసుల నమోదులో ప్రాథమికంగా స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని ప్రభుత్వం తరపు న్యాయవాది హైకోర్టు తెలిపారు. ఆధారాలు సేకరించి కేసులు నమోదు చేసినట్లు అసభ్య పోస్టులు పెట్టిన వారు ఇచ్చిన స్టేట్ మెంట్ ఆధారంగా కూడా కేసులు నమోదు చేసారు.

## ఓ వైపు పొగమంచు, మరో వైపు ముసార! వర్షం అంతంత మాత్రమే!

**శ్రీకాళహస్తి,నవంబర్ 27 ప్రభాతవార్త** జిల్లాలోని తూర్పు మండలాలతో వరుస తుఫాన్లు వణికిస్తున్నాయి. బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రకటనలు భయభ్రాంతుల్ని చేయగా వర్షం మాత్రం ముసారతోనే సరిపెడుతుంది. రెండు రోజులుగా తూర్పు మండలాల్లో వర్షం అంతగా కురవ లేదు.కానీ ఓ వైపు పొగమంచు మరో వైపు ముసారతో జన జీవనం స్థంభించింది. ఈ నెల మొదటి వారం తుఫాను కుదిపేస్తుందని ఆశించిన రైతులకు నిరాశ మిగిల్చింది. ఈ రోజు జిల్లా కలెక్టర్ తుఫానుకు సంబంధించి వాతావరణ శాఖ ప్రకటించటంతో అదికారులు అప్రమత్తమయ్యారు. శ్రీకాళహస్తి పరిధిలోని లోతట్టు ప్రాంతాల జనాన్ని చైతన్యం చేస్తూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఆదివారం నుంచే ఇటు రెవెన్యూ, అటు మున్సిపాలిటి లోతట్టు ప్రాంతాల్ని గుర్తించటం సమస్యాత్మక ప్రాంత ప్రజల్ని రక్షణకేంద్రాలకు తరలించటంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు కదిలారు. సాధారణంగా రుతుపవనాల వల్ల నవంబర్ మాసంలో భారీ వర్షలు కురుస్తాయి. అయితే రుతుపవనాల వర్షాలకు తోడు తుఫాన్లు ఏర్పడ్డటంతో చెరువులు నిండేవి.మంగళ వారం ఉదయం నుంచి తుఫాను ప్రభావం కనబడుతుంది. ముసార వర్షం కురుస్తుంది.గత వారం కురిసిన వర్షాలతో మున్సిపల్, ఆర్అండ్‌బి రోడ్లు ధ్వంసమయ్యాయి. కోలుకోక ముందే మరమ్మత్తులకు నోచుకోక ముందే మళ్ళీ తుఫానుతో ఏం జరుగు తుందో అని ఆందోళన చెందుతున్నారు. మంగళవారం ఉదయం నుంచి ముసారతో పాటు 'చలిపులి' వణికి స్తుంది. వాతావరణం చల్లగా మారింది.

అన్నదాతల ఆందోళన: శ్రీకాళహస్తి పరిసరాల్లో నవంబర్ మాసం మొదటి వారం నార్లు పోసుకొని నాట్లు వేయటం ఆనవాయితి. నవంబర్ మొదటి వారంలో ఎడతెరపిలేని వర్షాలు కురుస్తాయని భావించారు. కానీ అల్పపీడనం కూడా మొహం చాటేసింది. దాంతో నార్లు వేసుకోలేదు. అక్టోబర్ చివరి వారంలో నార్లు పోసిన రైతుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. దీనికి తోడు వాతావరణ శాఖ పదే పదే హెచ్చరిస్తున్నారు. అప్రమత్తంగా ఉండండని, అవసరమైతే తప్ప ఇళ్ళ నుంచి బయటకు రావద్దని హెచ్చరిస్తుండటంతో భయం గుప్పిట్లో ఉన్నారు. స్థానిక అధికారులు అప్రమత్తమయ్యారు. మంగళవారం సాయంత్రం నుంచిభారీ వర్షం పడడంతో లోతట్టుప్రాంతాలుజలమయం అవడంతో పాటు గాంధీవీధి, మంగళవారం కైకాలవీధి, జయరాం రావువీధి, మరాఠీపాళెం, కుమరస్వామితిప్ప ప్రాంతాలు జలమయం అయ్యాయి.




పట్టణంలోకురుస్తున్న వర్షానికిజలమయమైన వీధులు

## పరవాడ ఫార్మాసిటీ ప్రమాద బాధితులకు అందుతున్న వైద్య సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖ జిల్లా పరవాడ ఫార్మాసిటీ ఠాగూర్ లేబరేటరీలో జరిగిన ప్రమాదంలో అస్వస్థతకు గురైన సిబ్బంది ఆరోగ్య పరిస్థితిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో మాట్లాడారు. హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీక్ అయిన ఘటనలో ఒకరు చనిపోగా, ఇద్దరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారని... వారిని క్రిటికల్ కేర్ సెంటర్లో ఉంచి చికిత్స అందిస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అస్వస్థతకు గురైన వారిలో మరో ఆరుగురి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, వారికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నామని జిల్లా అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయం లేకుండా చూడాలని సిఎం ఆదేశించారు. ప్రభుత్వ పరంగా అన్ని రకాలుగా వారికి సాయం అందించాలని చంద్రబాబు అధికారులుకు నిర్దేశించారు. బాధితులకు అందుతున్న సాయంపై జిల్లా యంత్రాంగం, సంబంధిత మంత్రులు స్వయంగా పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి సూచించారు.

# తిరుమల సమాచారం

## కార్తికమాసంలో పాంచరాత్రంగా పద్మావతిదేవికి లక్షకుంకుమార్చన



**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** దేవేరిపట్టపురాణి తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతిఅమ్మవారికి కార్తీకమాసం, బ్రహ్మోత్సవాలు సందర్భంగా లక్షకుంకుమార్చన బుధవారం శాస్త్రోక్తంగా జరిపించారు. హిందూ సనాతన ధర్మంలో కుంకుమార్చనకు ప్రాధాన్యత ఉంది. వివాహితురాలైన మహిళ నుదుట కుంకుమ ధరించడం వల్ల భర్తదీర్ఘాయుష్షుపొందుతాడని హిందూ ధర్మం చెబుతుంది. లక్ష్మీ,సరస్వతి, పార్వతి అమ్మవార్ల శక్తిస్వరూపిణికి ప్రతిరూపం, పద్మావతిఅమ్మవారి బ్రహ్మోత్సవాలకు ముందు ఆలయంలో బుధవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు ఆలయ అర్చకులు వేదమంత్రాలతో లక్షకుంకుమార్చన నిర్వహించారు. పెద్దసంఖ్యలో మహిళలు ఈ సేవలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒ గౌతమి. ఆలయ డిప్యూటీ ఇఒ గోవిందరాజన్, పాంచరాత్ర ఆగమసలహాదారుడు మణికంఠభట్టర్,అర్చకులు పాల్గొన్నారు.

## దర్శనం టిక్కెట్ ఉంటేనే కొండపై వసతి

### - పర్యాటకుల్లాగా వస్తే గదులు ఇవ్వరు




**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి వచ్చే భక్తులు దర్శన టిక్కెట్‌గానీ,టోకెన్ కలిగిఉంటేనే వసతి సౌకర్యం లభించనుంది. ఎటువంటి టిక్కెట్ లేకుండా తిరుమలకు వస్తే భక్తులకు గదులు ఇవ్వడం టిటిడి నిరాకరిస్తోంది. తిరుమలలో ఉన్న 7వేల గదులు మాత్రమే. రోజువారీగా లక్షమంది వరకు భక్తులు కొండకు చేరుకుంటున్నారు. సరాసరి 40వేలమంది భక్తులకు మాత్రమే వసతి కల్పించే అవకాశం ఉంది. ఇందులో ప్రముఖులు కూడా ఎక్కువే.సామాన్యభక్తుడికి సులభంగా వసతి కల్పించడమే ధ్యేయంగా టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వ్యూహం రచించారు. దీని ఆధారంగా భక్తులు దర్శన టిక్కెట్‌గానీ, టోకెన్ ఉంటేనే సిఆర్ఒ విచారణ కార్యాలయం వద్ద, పద్మావతి, ఎంబిసి విచారణ కార్యాలయాల వద్ద భక్తులకు గదులు కేటాయించేలా ఉత్వర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ప్రయోగాత్మకంగా చేపడుతున్న ఈ విధానాన్ని డిసెంబర్ 1వతేదీ నుండి పక్కాగా పటిష్టంగా అమలుచేసే దిశగా వసతి కల్పన విభాగం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పైగా దర్శన టిక్కెట్ కలిగిన భక్తులు కూడా దేవుని దర్శనం ముగించుకున్న గంట తరువాత గదిని ఖాళీ చేసేలా చూడనున్నారు. దీనివల్ల సామాన్యభక్తులు మరింతమందికి వసతి పొందే అవకాశం సులభతరం కానుంది. ఇప్పటికీ రోజుకు సరాసరి 30వేలమంది వరకు సామాన్యభక్తులు గదిని పొందలేని పరిస్థితి ఉంది. పైగా యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సౌకర్యాలు మెరుగుపరిచి,లాకర్లు సదుపాయం ఉంది. అయితే గదులు పొందడానికి సామాన్యభక్తులు సుముఖత చూపుతుండటంతో ఇప్పుడు టిటిడి అనుసరించే విధానం బావుందని భక్తులు సంతృప్తి చెందుతున్నారు.

## రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధిలో ముందంజ

### - సుపరిపాలన దిశగా అడుగులు అనగాని సత్యప్రసాద్



**తిరుమల,నవంబర్ 27ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నాయ కత్వంలో సుపరిపాలన దిశగా అడుగులు వేస్తోందని, అభివృద్ధిలో దేశంలో ముందంజలో ఉండాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండలస్వామిని ప్రార్థించినట్లు తెలిపారు. అన్ని వర్గాలకు సామాజిక, ఆర్థిక రంగాల్లో అభివృద్ధి సాధించి దేశంలోనే నంబర్ వన్ ముఖ్యమంత్రిగా పేరుప్రఖ్యాతులు గడించాలని వేంకటేశ్వరస్వామిని వేడుకున్నట్లు తెలిపారు. బుధవారం ఉదయం మంత్రి అనగాని ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## మంచుకురిసే వేళలో - హిమగిరులుగా ఏడుకొండలు

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత పదిరోజుల క్రిందట కురిసిన ,ప్రస్తుతం రెండురోజులుగా కురుస్తున్న వర్షాలతో వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. బుధవారం తెల్లవారుజామున 2గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం, పరిసరాలు,జిఎన్‌సి టోల్‌గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది.

ఆలయంలోపల మహాద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలము కున్నాయి. భక్తులు దగ్గరగా వస్తేగానీ కని పించలేని పరిస్థితి .మొత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీహిల్స్‌లో చలికాలంలో మంచుతో కప్పేసినట్లు ఉందని పలువురు భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# అరుదైన బల్లుల పట్టివేత

**గోపాలపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త** అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న అరుదైన బల్లులను విశాఖ విమానాశ్రయ కస్టమ్స్ అధికారులు పట్టుకున్న విషయం అలజడి సృష్టించింది. బుధవారం ప్రయాణికుల లగేజీలను తనిఖీ చేస్తున్న కస్టమ్స్ అధికారులకు అనుమానం వచ్చి ప్రత్యేకంగా పొందుపరిచిన పెట్టెలను తనిఖీ చేశారు. వీటిలో ఆరు అరుదైన నీలి నాలుక బల్లులను (బ్లూ టంగ్ లిజార్డ్స్) రవాణా చేస్తున్నట్టుగా గమనించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా రవాణా చేస్తున్న విషయాన్ని గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. విచారణలో తమిళనాడుకు చెందిన ఇద్దరు వ్యక్తులు వాటిని రవాణా చేస్తున్నట్టుగా కనుగొన్నారు. సదరు వ్యక్తులు బల్లులను థాయిలాండ్ లో కొనుగోలు చేసి విశాఖకు తరలిస్తున్నట్టుగా గమనించిన కస్టమ్స్ అధికారులు ఇద్దరు వ్యక్తులను అదుపు లోకి తీసుకున్నారు. విశాఖలో నివాసముంటున్న స్నేక్ క్యాచర్ కిరణ్ రప్పించి ఆయన సాయంతో బల్లుల పూర్వాపరాలను ఆరా తీశారు. వాటి వల్ల మనుషుల మీద చెడు ప్రభావం పడే అవకాశం ఉందని భావించిన అధికారులు వాటిని తిరిగి థాయిలాండ్ కు పంపించివేశారు. వన్యప్రాణుల సంరక్షణ చట్టం కింద ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు డిఆర్ఐ అధికారులు ప్రకటన ద్వారా తెలిపారు. కాగా మొదటిసారి గా విశాఖలో ఈ తరహా సంఘటన చోటు చేసుకోవడం స్థానికంగా చర్చనీయాంశం అయింది. అక్రమంగా బల్లులను రవాణా చేస్తున్న వారి వివరాలను వెల్లడించకపోవడం, వాటిని థాయిలాండ్ లో ఎక్కడ కొనుగోలు చేశారనేది స్పష్టంగా తెలపకపోవడం, విశాఖలో వాటిని ఎవరికి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని వివరాలను బయట పెట్టకపోవడం వంటి విషయాలు చర్చనీయాంశంగా మారాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.02/2024-25, తేది: 23.11.2024
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, మార్కాపురం పరిధిలోని 4 పనులకు అంచనా విలువ: రూ.15.68 లక్షలకు గాను WD & CD గ్రాంటు క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు లభ్యమగు తేది: 30.11.2024, మ.3.00 గం.ల నుండి 16.12.2024, మ.3.00 గం. వరకు. ఇతర వివరాలకు ఇ-మార్కెట్ ప్లేస్ http://www.eprocurement.gov.inలో పొందగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, మార్కాపురం
DIPR.No.14697/CL/Advt/1/1/2022-23, తేది: 27.11.2024

వార్త

ధనం లేకపోయినప్పటికీ ఏవో కోర్కెలు కలవాడు, సమర్థతలేనప్పటికీ కోపించేవాడు వీరిరువురూ తమను తామే నాశనం చేసుకుంటారు.

-జి. ఇలియట్

# పంచాయితీలను పాడుపెట్టొద్దు!

జాతిపిత మహాత్ముడు కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశలో అడుగులు వేసేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నామని ఏనాటి నుంచో పాలకపెద్దలు పదేపదే చెబుతున్నా ఆచరణకు వచ్చేసరికి అవి మాటలుగానే మిగిలిపోతున్నాయి. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటినా గ్రామీణ వ్యవస్థ నేటికీ అస్తవ్యస్తంగానే ఉంది. వాస్తవంగా గ్రామస్వరాజ్యం గూర్చి దశాబ్దాల తరబడి ఇవే మాటలు చెబుతూనే ఉన్నారు. వాటి పటిష్టతే తమ ధ్యేయమని పదేపదే ప్రకటనలు గుప్పిస్తున్నారు. రాజ్యాంగ బద్ధంగా స్థానిక సంస్థలకు కేటాయించిన నిధులు, విధులు అప్పగిస్తామని ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. కానీ క్షేత్రస్థాయిలో వాస్తవంగా చూస్తే సర్పంచులకు ఒక వ్యూహం ప్రకారం ప్రాధాన్యత తగ్గిస్తూవచ్చారు. అందుకే గతంలో ఉన్న గౌరవమర్యాదలు, అధికారాలు ప్రస్తుతం సర్పంచులకు లేవనే చెప్పొచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే అధికారాలు లేని ఉత్సవ విగ్రహాలు మార్చారు. చివరకు స్వతంత్రంగా చీపురుకట్ట కొనలేని దురదృష్టపు పరిస్థితి తెచ్చిపెట్టారు. ఇందుకు కారణం వారూవీరు అనే దాని కంటే ఎవరు అధికారంలో ఉన్నా పంచాయితీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నాలు చేశారనే చెప్పొచ్చు. గ్రామస్థాయిలో ఎన్నో కమిటీలు పెట్టి సర్పంచులను పక్కన పెట్టారు. వారి ప్రమేయం లేకుండానే వారికి తెలియకుండా ఎన్నో కార్యక్రమాలు గ్రామాల్లో జరిగే పరిస్థితి తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే గత ప్రభుత్వం వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చారు. ఇలాంటి చర్యలతో ఉన్న ప్రాధాన్యత లేకుండా పోయింది. నేతల వాగ్దానాలతో ఏదో సాధించాలని సమాజానికి ఏదో చేయాలనే నూతన ఉత్సాహంతో ఎందరో యువతీయువకులు ఎన్నికల్లో పోటీచేసి ఎన్నో వ్యయప్రయాసలకులోనై సర్పంచులయ్యారు. గ్రామాభివృద్ధికి తాముచేసిన వాగ్దానాలను తీర్చేందుకు నడుంకట్టారు. ఈ చట్టాల వలలో తాము చేయలేమనే విషయంలో అర్థంకావడానికి చాలాకాలం పట్టింది. అయితే తమ గ్రామప్రజలకు తాము చేసిన వాగ్దానాలను పూర్తి చేసేందుకు తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసికొన్ని గ్రామాల్లో పనులు పూర్తిచేశారు. అయితే ఎంతకూ ఆ బిల్లులు రాకపోవడం ఆఫీసులచుట్టూ తిరిగి తిరిగి ఇంకొకపక్క అప్పులు, వడ్డీలు పెరిగి మరొకపక్క గ్రామ ప్రజల ముందు తలవంచుకోలేక డజన్ మందికిపైగా తెలంగాణ రాష్ట్రంలోనే సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరెందరో సర్పంచులు పడుతున్న వేదన అంతా ఇంతా కాదు. ఈపరిస్థితుల్లో ఈ యేడాది జనవరి చివరి నాటికి వారి పదవీకాలం పూర్తయిపోయింది. వారు మాజీలుగా అయి దాదాపు పదినెలలు దాటిపోయింది. కుంటిసాకులతో ఎన్నికలను వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నారు. ప్రత్యేక అధికారులతో గ్రామ రాజ్యాన్ని నడుపుతున్నారు. ఇక మాజీ సర్పంచుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. బిల్లులువస్తాయో, రావో తెలియదు. ఎప్పుడు వస్తాయో చెప్పేవారు లేరు. రోడ్లెక్కుతున్నారు. ధర్నాలు చేస్తున్నారు. పెండింగ్ బిల్లులు ఇప్పించాలని కోరుతూ మొన్న సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట మాజీ సర్పంచులు ఆందోళనకు దిగారు. వారేమి అదనంగా నిధులు ఇవ్వమని అడగడం లేదు. తాము ప్రజాహిత కార్యక్రమాల్లో ప్రభుత్వ నిబంధనల మేరకు వెచ్చించిన డబ్బులు చెల్లించమని ప్రాధేయపడుతున్నారు. దాదాపు నలభైమంది మాజీ సర్పంచులను పోలీసులు ఉదయం అదుపులోకి తీసుకొని సాయంత్రం ఐదుగంటలకు వదిలిపెట్టారు. అన్ని జిల్లాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతున్నది. ఒకనాడు పంచాయితీరాజ్ వ్యవస్థలో సర్పంచులంటే ఎంతో గౌరవమర్యాదలు ఉండేవి. భారతదేశంలో స్థానిక సంస్థలకు రెండువేల సంవత్సరాలకుపైగా చరిత్ర ఉంది. చంద్రగుప్తుడికంటే ముందు నుంచే గ్రామాలు, గ్రామవ్యవస్థ అమలులో ఉన్నట్లు ఆధారాలున్నాయి. ఆనాడు కూడా గ్రామ సభలుండేవి. గ్రామ సభల నిర్ణయమే కీలకం. వాటి నిర్ణయాలను ఆనాటి రాజరిక వ్యవస్థ ఎంతోప్రాముఖ్యత ఇచ్చేది. ప్రాచీనకాలం నుండి గ్రామవ్యవస్థ ఏదో రూపంలో మనదేశంలో కొనసాగుతూనే ఉన్నది. 1882లో బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధి లార్డ్ రిప్పన్ స్థానికసంస్థలకు ప్రతిపత్తి కల్పించారు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామస్వరాజ్యం లక్ష్యంలోస్థానిక సంస్థలకు పటిష్టత అనేది ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన అధికారాలు, నిధులు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. 1952నుంచి ఎన్నోకమిటీలు, మరెన్నో అధ్యయనాలు, మార్పులు, చేర్పులు పంచాయితీరాజ్ వ్యవస్థలో చోటుచేసుకున్నాయి. కానీ సర్పంచులకు రాజ్యాంగం కల్పించిన అధికారాలు ఇవ్వడానికి మాత్రం పాలక పెద్దలకు మనసు ఒప్పడంలేదు. రానురాను పంచాయితీరాజ్ వ్యవస్థను నామమాత్రంగా చేసేందుకు ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. ప్రజాస్వామ్యపద్ధతిలో ప్రజలతో ఎన్నికైన సర్పంచులను సస్పెండ్‌చేసే అధికారం అధికారులకు కట్టబెట్టిన దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. పంచాయితీరాజ్ వ్యవస్థలో ఎన్నోమార్పులు చేర్పులు చోటుచేసుకున్నా ఎన్ని ప్రభుత్వాలు మారినా ఎందరు నేతలు మారినా అధికారపు వికేంద్రీకరణలో మాత్రం ఆది నుంచి అధికారంలో ఉన్నపెద్దలు జాగ్రత్తపడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్యానికి పంచాయితీరాజ్ వ్యవస్థ పునాది రాయివంటిది. అందులో సర్పంచులు చాలాకీలకం. రాష్ట్రానికి మరిన్ని అధికారాలు కావాలని కేంద్రం ముందు గావుకేకలు పెడుతున్న నాయకులు స్థానిక సంస్థలకు మాత్రం అధికారాలు ఇవ్వకపోవడం మాత్రం దురదృష్టకరం.



ఒక సమాజం దాని నైతిక విలువలను కోల్పోతే అది సర్వస్వం కోల్పోయినట్టే.

డ్రైడెన్



తనపై తనకు నమ్మకం ఉన్నవాడే ఇతరులకు నమ్మకస్తుడుగా ఉంటాడు.

బైరన్


# స.హ చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు!

*ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి కేటాయిస్తున్న వందల, వేలకోట్ల రూపాయల నిధుల పంపిణీలో వివిధ దశల్లో జరుగుతున్న అవినీతి మూలంగానే మధ్యదళారులు దోపిడీ చేయగలుగుతున్నారనేది రుజువైన సత్యమే. ఈ వాస్తవాన్ని గమనించిన ప్రభుత్వాలు వివిధ అభివృద్ధి పథకాలకు నిధుల కేటాయింపులు, వాస్తవిక ఖర్చుల వివరాలను పారదర్శకంగా ప్రజల ముందుంచడం ద్వారా అవినీతిని అరికట్టవచ్చనే పాలనా నిపుణులు, బుద్ధిజీవుల డిమాండ్ మేరకు సుదీర్ఘ చర్చోపచర్చలూ, తర్జన భర్జనల తర్వాత 2005వ సంవత్సరంలో యూ.పి.ఏ. నేతృత్వంలోని ఆనాటి కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా సమాచార హక్కుచట్టాన్ని జారీచేసింది. చట్టం జారీచేసిన తర్వాత సదరు చట్టసభలతోపాటు ఈ సమాచారాన్ని దేశ పౌరులందరికీ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి అప్పగించబడిందని చెప్పక తప్పదు.*



డాక్టర్
నీలం సంపత్

సమాచారమే ఇంధనమై ఆధునిక ప్రపంచ పురోగతికి ఛోదకశక్తిగా మారుతూ ఈ ప్రపంచాన్నిసమాచార ప్రపంచంగా మారుస్తున్న వైనం బహిరంగ రహస్యమే. డేటాసైన్స్, బిగ్ డేటా, డేటా టూల్స్‌ల ఆవిష్కరణలు ఈ ప్రపంచ గమనాన్ని శాసించే ప్రబలశక్తిగా సమాచారాన్ని మారుస్తున్న వైనం లోకవిదితమే. ఈ నేపథ్యంలో నూట నలభై రెండు కోట్ల పైచిలుకు జనాభా కలిగిన మన దేశంలో వారి సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన వేల, లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల సేకరణ, అవసరాలకనుగుణంగా సదరు పెట్టుబడులను ఖర్చుచేయడానికి సంబంధించి ప్రభుత్వాలు రూపొందించే విధానాలకు సంబంధించిన సమాచారమే ప్రాతిపదికగా దేశ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముడిపడివున్న నేపథ్యంలో సదరు సమాచారాన్ని స్వచ్ఛందంగా అన్ని ప్రభుత్వ పథకాల లాభానుభోక్తలైన ప్రజల ముందుంచడం ద్వారా ప్రభుత్వాలు నిధుల కేటాయింపులూ, అర్థవంతంగా వాటిని ప్రజల డిమాండ్ల కనుగుణంగా ఖర్చుచేయడానికి సంబంధించి తమ నిజాయితీని రుజువు చేసుకోవచ్చు. మన దేశంలో 1950లో మినిస్ట్రీఆఫ్ ఫైనాన్స్ ఆధ్వర్యాన ప్రారంభమైన నేషనల్ సాంపిల్‌సర్వే ఆర్గనైజేషన్ దేశంలోప్రభుత్వ, ప్రైవేటు రంగాల వర్తమాన సామాజిక, ఆర్థిక స్థితిగతుల సమాచారాన్ని గణాంకాల రూపంలోసేకరించి నిక్షిప్తం చేస్తుండడం తెలిసినదే. నిజానికి ఆ సమాచార పునాదులపైనే అభివృద్ధి ప్రణాళికల రూపకల్పన జరుగుతుంది. తద్వార దేశ ఆర్థిక వ్యవస్థ పురోభివృద్ధిని సాధిస్తుంది. స్వతంత్ర భారతంలో ప్రభుత్వాల స్వీయఅనుభవాన్ని బట్టి ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన ప్రభుత్వ పథకాల కోసం ప్రభుత్వాలు కేటాయిస్తున్న ప్రతి వంద రూపాయలలో కేవలం పదిహేను రూపాయలు మాత్రమే క్షేత్ర స్థాయిలో అంతిమ లబ్ధిదారులైన ప్రజలకు చేరుకుంటున్నాయని మిగతా ఎనభై ఐదు రూపాయలు మధ్య దళారుల దోపిడీకి గురౌతున్న వాస్తవాన్ని తొలిసారిగా రాజీవ్‌గాంధీ గుర్తించడం గమనార్హం. ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం, అభివృద్ధికి సంబంధించి కేటాయిస్తున్న వందల, వేలకోట్ల రూపాయల నిధుల పంపిణీలో వివిధ దశల్లో జరుగుతున్న అవినీతి మూలంగానే మధ్యదళారులు దోపిడీ చేయగలుగుతున్నారనేది రుజువైన సత్యమే. ఈ వాస్తవాన్ని గమనించిన ప్రభుత్వాలు వివిధ అభివృద్ధి పథకాలకు నిధుల కేటాయింపులు, వాస్తవిక ఖర్చుల వివరాలను పారదర్శకంగా ప్రజల ముందుంచడం ద్వారా అవినీతిని అరికట్టవచ్చనే పాలనా నిపుణులు, బుద్ధిజీవుల డిమాండ్ మేరకు సుదీర్ఘ చర్చోపచర్చలూ, తర్జన భర్జనల తర్వాత 2005వ సంవత్సరంలో యూ.పి.ఏ. నేతృత్వంలోని ఆనాటి కేంద్ర ప్రభుత్వం సామాన్యుడి చేతిలో వజ్రాయుధంగా సమాచార హక్కుచట్టాన్ని జారీచేసింది. భారత రాజ్యాంగంలోని ప్రాథమిక హక్కులలో సెక్షన్ 19(1) ప్రకారం సమాచారం పొందడం ఈ దేశ పౌరుల ప్రాథమిక హక్కులలో ఒకటిగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం 2005వ సంవత్సరంలో 6అధ్యాయాలతో 31 సెక్షన్లతో కూడిన ఈ సమాచార హక్కు చట్టాన్ని జారీ చేసింది. దీనిప్రకారం ప్రభుత్వాలు గతంలో భారత పార్లమెంట్‌కు, ఆయా రాష్ట్రాల విధానసభలు, విధాన పరిషత్‌లకు మాత్రమే సమాచారం ఇవ్వాల్సిన బాధ్యతను కలిగి వుండేవి. కాని ఈ సమాచారహక్కు చట్టం జారీచేసిన తర్వాత సదరు చట్ట సభలతో పాటు ఈ సమాచారాన్ని దేశ పౌరులందరికీ అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి అప్పగించబడిందని చెప్పక తప్పదు. నిజానికి ఈ చట్టం ప్రజలను సార్వభౌమాధికారులుగా మార్చింది. స్వతంత్ర భారత దేశంలో పాలనలో గుణాత్మక మార్పుకు శ్రీకారం చుట్టిన విప్లవాత్మక చట్టాలైన రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయకరణ చట్టాల సరసన ఈ చట్టం చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుంది. ప్రత్యక్షంగా ప్రభుత్వ విభా





గాలు గాని, ప్రభుత్వ ప్రత్యక్ష లేదా పరోక్ష ఆర్థిక సహాయంతో నడిచే ఏసంస్థయైనా గాని వాటికి సంబంధించిన పథకాలు, ప్రణాళికలు, ఇతర ఏ సమాచారాన్నైనా ప్రజలు ఆర్టీఐ ప్రకారం అడిగినప్పుడు తప్పని సరిగా ఇవ్వాల్సిందే. నిజం చెప్పాలంటే ప్రజలు అడగకున్నా వారిదగ్గర ఉన్న సమాచారాన్ని సిటిజన్‌ఛార్టర్ ద్వారా స్వచ్ఛందంగా ప్రజలకు వెల్లడి చేయాల్సిందే. ఈ చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచారాన్ని ఇవ్వడం కోసం ఓ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, అతనికి సహాయంచేయడానికి అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్, అప్పిలేట్ అథారిటీలపేర్లు, మొబైల్ నంబర్లతో సహా ప్రజలందరికీ తెలిసేవిధంగా ప్రదర్శించాలి. సామాన్యుడి చేతుల్లో బ్రహ్మాస్త్రంగా భావించే ఈ చట్టంనేటికీ ఆయా రాష్ట్రాలలో త్రికరణశుద్ధితో అమలుపరిచే సమర్థులైన అంకితభావం గలిగిన సమాచార కమీషనర్‌లను నియమించడం లేదు. దీనికితోడు సామాజికస్ఫూర్తిగల సేవాకార్యకర్తలను, న్యాయనిపుణులను కాకుండా విశ్రాంత ఐ.ఎ.యస్.లను రాష్ట్రాల ఇన్ఫర్మేషన్ కమీషనర్‌లుగా నియమించడంతో వారికివి ఓ పునరావాస కేంద్రాలుగా మారుతున్నాయని చెప్పక తప్పదు. సామాజిక సేవా నిరతిలేని, న్యాయపరమైన నైపుణ్యాలు లేని ఇన్ఫర్మేషన్ కమిషనర్లు క్షేత్ర స్థాయిలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లుగా, అసిస్టెంట్ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లుగా, అప్పిలేట్ అథారిటీలుగా ఆయా ప్రభుత్వ, ప్రభుత్వ నిధులతో పనిచేస్తున్న సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు తగు శిక్షణను ఇవ్వకపోవడం ఫలితంగా క్షేత్రస్థాయి అధికారులు గందరగోళానికి గురౌతున్నవైనం బాధాకరమే. అంతిమంగా రాష్ట్ర కమీషన్‌ల చొరవలోపం మూలాన నేటికీ సమాచార హక్కు చట్టం ప్రయోజనాలు గ్రామీణప్రాంతాల ప్రజల గడపకు చేరకపోవడం దురదృష్టకరంగా భావించక తప్పదు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా సమీప గతంలో పార్లమెంట్‌లో సభ్యులు లేవనెత్తిన కోవిడ్ మరణాలెన్ని? కరోన కల్లోలంలో ఎంతమంది డాక్టర్లు, నర్సులు ప్రాణాలు కోల్పోవడం జరిగింది? ఎన్ని కోట్లమంది వలసకూలీలు ఉపాధిని కోల్పోయారు? రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో వ్యవసాయ చట్టాల రద్దు కోసం పోరాడుతున్న రైతుల్లో ఎంత మంది మరణించారు? అన్న ప్రశ్నలకు మా దగ్గర సమాచారమేమీ లేదని చెప్పడం దిగ్భ్రాంతిని కలిగించింది. ఈ ప్రశ్నలన్నింటికీ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, వరల్డ్ హెల్త్ఆర్గనైజేషన్, ఇంటర్నేషనల్ మానిటరీ ఫండ్ అన్ని జాతీయ, అంతర్జాతీయ మీడియా ఏజన్సీల దగ్గర జవాబులు అందుబాటులో వున్నప్పుడు సదరు వివరాల సమాచారమే మా దగ్గరలేదని ప్రభుత్వం చెప్పడం సమాచారాన్ని ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే దాచిపెట్టిందేమోననే అనుమానాలకు తావిస్తోందనే బుద్ధిజీవుల అభిప్రాయం. 2020నుండి నేటివరకు రాష్ట్ర ప్రధాన సమాచార కమీషనర్ పదవి ఖాళీగానేవుంది. గత 20 నెలలుగా రాష్ట్రంలోని సమాచార కమిషన్‌లో ఐదుగురు సమాచార కమిషనర్ల పదవులు సైతం ఖాళీగానే వుండడం దిగ్భ్రాంతిని గొలుపుతోంది. ఈబాధాకర పరిస్థితులను గమనించిన సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ కన్వీనర్ రెండేళ్ల క్రితమే తక్షణమే సదరు పదవులను భర్తీ చేయాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించాల్సిందిగా తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని వేసినదానికి స్పందనగా ఆనాటి బి.ఆర్.యస్ ప్రభుత్వం కమిషనర్‌ల నియామకానికి సంబంధించి ధరఖాస్తులను ఆహ్వానించగా 280 మంది అర్హులైన అభ్యర్థులు దరఖాస్తుచేసుకున్నప్పటికీ ఎన్నికల మూలాన ప్రక్రియను పూర్తిచేయలేక పోయినామని చేతులెత్తేసింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తమది నిజమైన ప్రజాపాలనగా తమకు తాము అభివర్ణించుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వ పాలనా సౌలభ్యం కోసం ఇప్పటికే 37 నామినేటెడ్ పదవులను భర్తీ చేసింది. త్వరలో మరో 30 పై చిలుకు నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయడానికి సిద్ధమోతోంది. కాంగ్రెసు ప్రభుత్వం నాలుగేళ్ల కాలం నుండి పెండింగ్‌లో ఉన్న ఐదుగురు సమాచార కమిషనర్లను, గత 20నెలలుగా పెండింగ్‌లో ఉన్నరాష్ట్ర ముఖ్య సమాచార కమిషనర్‌ను తక్షణమే నియామకం చేయాలి. నిజానికి ఆ క్రమంలో ఓ ముందడుగుగా ప్రభుత్వం ఈ సంవత్సరం జూన్‌లోనే సమాచార కమిషనర్ల నియామకానికి సంబంధించిన దరఖాస్తులను ఆహ్వానించడం అభినందనీయమే. ఈనేపథ్యంలో చైతన్య శీలురైన ప్రజలు ఓవిస్తృతమైన ప్రజా ఉద్యమ రూపంలో సమాచార హక్కు చట్టాన్ని అమలు పరచడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి. కేంద్రప్రభుత్వం ముందుగాతాను చిత్తశుద్ధితో చట్టాన్నిఅమలు పరుస్తూ అన్ని రాష్ట్రప్రభుత్వాలకు ఉదాహరణగామారాలి. ●

# ప్రాణాంతకంగా మారుతున్న ప్లాస్టిక్ వాడకం


దండంరాజు రాంచందర్ రావు

ఈ రోజుల్లో మానవుని దినచర్య ప్లాస్టిక్ వాడకంతోనే మొదలవుతున్నది. కిరాణా సామాగ్రి ప్యాకేజింగ్‌నుండి మన వంటశాలలలో నిల్వచేసే కంటైనర్ల వరకు, ప్లాస్టిక్ ప్రతిచోటా ఉంటున్నది. అయితే, ఇది మనకు సౌకర్యవంతంగా ఉంటున్న పర్యావరణానికి భూమిపైఉన్న అన్ని జీవరాసులకు పెనుముప్పుగా సంభవిస్తున్నది. మైక్రోప్లాస్టిక్‌లు ఇప్పుడు మన ఆహారం, నీరు, పీల్చేగాలిలో కూడా వ్యాపించాయని వివిధ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్లాస్టిక్ ఉత్పత్తులను నిరుపయోగంగా ఉంచినప్పుడు అవి చిన్న కణాలుగా విచ్ఛిన్నమవుతున్నవి చివరికి మైక్రోప్లాస్టిక్‌లుగా మారతాయి. ఇవి శతాబ్దాలపాటు పర్యావరణంలో కొనసాగుతాయి. టాక్సిక్స్ లింక్ ఇటీవలి నివేదిక ఉప్పు, చక్కెర వంటి రోజువారీ ఆహార పదార్థాలలో మైక్రోప్లాస్టిక్ కాలుష్యం పరిధిని వెలుగులోకి తెచ్చింది. అయోడైజ్డ్ ఉప్పులో అత్యధిక కాలుష్యం కనుగొనబడింది. సముద్రపు ఆహారం పండ్లు కూరగాయలు ధాన్యాలు, తాగునీటిలో కూడా మైక్రోప్లాస్టిక్ కణాలను అధ్యయనాలు కనుగొన్నాయి. మానవ ఆరోగ్యంపై మైక్రోప్లాస్టిక్‌ల ప్రభావం అనేది ఇప్పటికీ ప్రారంభ దశలోనే ఉన్న అధ్యయన రంగం అయితే ప్రాథమిక పరిశోధనలు చాలా లోతుగా ఉన్నాయి. మెక్సికో విశ్వవిద్యాలయం నిర్వహించిన పరిశోధనలో మెదడుతో సహా మానవ అవయవాలలో మైక్రోప్లాస్టిక్‌లు పేరుకుపోతాయనివెల్లడించింది. సగటు మానవ మెదడు బరువు ప్రకారం 0.5ప్లాస్టిక్‌ను కలిగి ఉంటుందని అధ్యయనం కనుగొన్నది. అటువంటి కాలుష్యం ఆరోగ్య చిక్కులు విస్తారమైనవి. ఇప్పటికీ పెద్దగా తెలియవు అయినప్పటికీ మైక్రోప్లాస్టిక్‌లు ప్రతిస్పందనలను ప్రేరేపించగలవని సెల్యులార్ ప్రక్రియలలో జోక్యం చేసుకోవచ్చని హార్మోన్ నియంత్రణకు అంతరాయం కలిగిస్తుందని రోగనిరోధక పనితీరును బలహీనపరుస్తుందని, క్యాన్సర్ ప్రమాదాన్ని కూడా పెంచుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. మైక్రోప్లాస్టిక్‌లు మానవ శరీరంలోకి ప్రవేశించే ప్రాథమిక మార్గాలలో ఒకటి తీసుకోవడం ఉత్పత్తి ప్రాసెసింగ్ ప్యాకేజింగ్ లేదా రవాణా సమయంలో మైక్రోప్లాస్టిక్‌లతో కలుషితమైన ఆహారాన్ని మనంతినేటప్పుడు ఇది సంభవించవచ్చు. మన ఆహారంలో మైక్రోప్లాస్టిక్‌లు విస్తృతంగా ఉండేందుకు ఆహార పరిశ్రమ బాధ్యతవహిస్తుంది. ఆహార ప్రాసెసింగ్ రవాణాసమయంలో సరిపోని భద్రతాచర్యలతో కలిపి ప్లాస్టిక్ ప్యాకేజింగ్‌పై అధికంగా ఆధారపడటం మైక్రోప్లాస్టిక్‌లుఆహార సరఫరాను విస్తరించడానికి అనుకూలిస్తున్నాయి. ఈసమస్యను పరిష్కరించడానికి ఆహారపరిశ్రమ తక్షణచర్యలు తీసుకోవడం అత్యవసరం. మైక్రోప్లాస్టిక్ కాలుష్యానికి దోహదపడని ప్రత్యామ్నాయ ప్యాకేజింగ్ మెటీరియల్‌లలో పెట్టుబడి పెట్టడంతోపాటు ప్రాసెసింగ్ లేదా రవాణా సమయంలో ఆహార ఉత్పత్తులు కలుషితం కాకుండా ఉండేలా కఠినమైన నాణ్యత నియంత్రణ చర్యలనుచేపట్టాలి. ప్రజలకు అవగాహన కల్పించే ప్రచార కార్యక్రమాలలో ప్రభుత్వం పెట్టుబడి పెట్టాలి. ●

# జోబైడెన్ చర్యతో పెరిగిన యుద్ధ ముప్పు!

వి వి రమణ

మరో రెండు నెలల్లో గద్దె దిగబోతున్న తరుణంలో జోబైడెన్ రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం విషయంలో తీసుకున్న నిర్ణయం అనగా అమెరికా ఉక్రేయిన్‌కు అందజేసిన లాంగ్ రేంజ్ క్షిపణులను రష్యాపై దాడుల నిమిత్తం వాడిందుకు ఉక్రెయిన్‌కు ఆయన అనుమతి ఇవ్వడం అనేది తొందరపాటు చర్యగా భావించే పరిస్థితి కలగడంతో పాటు ప్రపంచ దేశాలకు కలవరింతకు గురిచేసిందనే చెప్పాలి. జరుగుతున్న పరిస్థితులను గమనించినట్లయితే ఇలాంటి తీవ్రఉద్రిక్తల పరిస్థితులకు ఆజ్యానికి కారణం జో బైడెన్ దేబుద్ధిహీన చర్యగా భావించాలి. అంతేగాని అమెరికాను కాదనే అభిప్రాయం కలుగుతుంది. ఎందుకంటే ప్రపంచ దేశాలు ఉక్రెయిన్ రష్యామధ్య యుద్ధం సద్దుమణిగే సమయంకోసం ఎదురుచూస్తున్న సందర్భంలో అమెరికా నూతన అధ్యక్షుడుగా పదవినలంకరించటానికి సిద్ధంగా ఉన్న ట్రంప్ ఎన్నికల సమయంలో ఉక్రెయిన్ యుద్ధం ఆపటం కోసంకృషి చేస్తానన్న హామీ ప్రపంచ దేశాలకు సాంత్వనాన్ని కలిగించాయి. అమెరికా అధ్యక్షునిగా డోనాల్డ్ ట్రంప్ విజయంతో ఇంకా వెయ్యి రోజుల యుద్ధం సద్దుమనుగుతుందని ఆశిస్తున్నా ఈ సమయంలో, జో బైడెన్‌చర్య ట్రంప్‌ను ఇరుకున పెట్టినట్లుగా ఉందని భావించాల్సిన పరిస్థితి ఏర్పడింది. శాంతికి మరింత విఘాతం కలిగించే ఇలాంటి తీవ్రచర్యలను జూనియర్ ట్రంప్ సైతం జోబైడెన్ వర్గం నిర్ణయాన్ని తప్పుపడుతూ వారు ఇంకా యుద్ధాన్ని కోరుకుంటున్నారు అని విమర్శించటం జరిగింది. అమెరికాను శత్రుదేశంగా రష్యా భావిస్తున్నప్పటికీ, డోనాల్డ్ ట్రంప్ గెలుపు వార్తలు వచ్చిన పిదప రష్యా అధ్యక్షుడు పుతిన్‌సైతం ట్రంప్‌తో ఉక్రెయిన్‌పై చర్చలకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించడం సంతోషించ తగిన విషయం. పుతిన్, ట్రంప్ మధ్య కొంత సామరస్య సంబంధాలు బాగానే ఉన్నాయనే అభిప్రాయాలు విశ్లేషకులకుంది. ఇలాంటి సందర్భాలలో జోబైడెన్ ఉక్రెయిన్‌కు రష్యాపైలాంగ్ రేంజ్ క్షిపణులను ప్రయోగించడానికి అనుమతి ఇచ్చినందుకు ప్రపంచ దేశాలు హర్షించలేకపోతున్నాయి. ఇంత పెద్ద నిర్ణయం తీసుకున్న విషయం విదేశాంగ శాఖ దగ్గర కూడా లేదని మాత్యుమిల్లర్ ప్రకటించిన నేపథ్యంలో జో బైడెన్‌వి సొంత రాజకీయ ఎజెండా ఉంటుందనే అభిప్రాయం కలగక మానదు ప్రపంచ ప్రజానీకానికి. ఇదే విధానాన్ని ఒకప్పుడు 1992లో నాటి రిపబ్లికన్ పార్టీకి చెందిన జార్జిబుష్ ఎన్నికల్లో ఓటమిపాలై గద్దెదిగిపోతున్న తరుణంలో సోమాలియా దురాక్రమణకు పూనుకున్నాడు. తర్వాత అధికారంలోకి వచ్చిన క్లింటన్ దానిని సరిదిద్దటానికి పూర్తిస్థాయిలో కష్టపడాల్సి వచ్చిందనీ చరిత్ర చెబుతుంది. ఇప్పుడు కూడా ఉన్న పరిస్థితుల దృష్ట్యా అదే విధంగా జరిగిందనే అభిప్రాయం కలగక మానదు. కొన్ని రోజుల క్రితం బ్రిటన్ సరఫరా చేసిన దీర్ఘశ్రేణి క్షిపణులను స్టార్మ్‌షాడోలను ఉక్రెయిన్ రష్యాపై ప్రయోగించటానికి బ్రిటన్ అనుమతిచ్చింది. ఇలాంటి పరిస్థితులు



చాలా ప్రమాదకరమైనవి అని, అది ప్రపంచానికి ముప్పు వాటిల్లుతుందని అమెరికా రక్షణ శాఖ భావించి బైడెన్ పై తీవ్రఒత్తిడి తీసుకొచ్చి, బ్రిటన్‌ను వారించి వాటిని ప్రయోగించకుండా ఉక్రెయిన్‌కు అడ్డుపడింది అమెరికా. నాడు అంత కష్టపడిన బైడెన్ నేడు విదేశాంగశాఖకు కూడా తెలియకుండా ఇంతటి నిర్ణయం తీసుకోవడమే కాక, రష్యా సైనిక బలం ఉక్రెయిన్‌లో ప్రవేశించకుండా యాంటీ పర్సనల్ మైన్స్ వినియోగానికి సైతం ఉక్రెయిన్‌కు బైడెన్ తన రెండో అంగీకారం తెలిపినట్లు తెలుస్తుంది. జో బైడెన్ నిర్ణయాలను ముందుగానే పసిగట్టిన పుతిన్ రష్యాపై దీర్ఘశ్రేణి ఆయుధాలు వినియోగించినట్లయితే అది అమెరికా, నాటో దేశాలు నేరుగా రష్యాపై యుద్ధం చేసినట్లే అనే భావిస్తామని ప్రకటించటం జరిగింది. అంతేగాక దానికి సమాధానంగా రష్యా నుండి అణు క్షిపణులను ప్రయోగించాల్సివస్తుందని హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ జో బైడెన్ ఈ నిర్ణయం తీసుకోవడం అనేది ప్రపంచ దేశాలకు ముప్పులో దింపినట్లే అని అనుకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. ఉక్రెయిన్ లాంగ్ రేంజ్ క్షిపణి ప్రయోగించగా దానికి బదులుగా రష్యా సైతం తన అణు విధానానికి సవరణలు చేయడం చేసింది. దీనితో యుద్ధ వాతావరణం మరింత వేడెక్కిందని నిపుణులు భావిస్తున్నారు. ఏ సమయంలోనైనా రష్యా తన అణుక్షిపణులను జారవిడవవచ్చు అనే ఊహాగానాలు ఊపొందుకునేలోపే రష్యా తన ఖండాంతర క్షిపణితో ఉక్రెయిన్‌కు సమాధానం చెప్పడంతో యుద్ధభయాలు మరింత పెరిగినట్లయింది. సహజంగా ఇలాంటి ఖండాంతర క్షిపణులకు అణ్వాస్త్రాల వంటి భారీ బాంబులను ప్రయోగించడానికి వినియోగిస్తారని విశ్లేషకులు భావిస్తున్నారు. అంతేకాకుండా బాల్టిక్ సముద్రగర్భంలో ఉన్న ఇంటర్నెట్ కేబుల్స్‌ను రష్యా ధ్వంసం చేసినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఇవి లితువేనియా స్వీడన్, ఫిన్లాండ్ జర్మనీల మధ్య ఉన్నఇంటర్నెట్ కేబుల్ సిస్టమ్. వీటి కమ్యూనికేషన్ దెబ్బతీయడానికి ఇంటర్నెట్ ట్రాఫిక్కు అంతరాయం కలిగించేందుకు, దాడిలో భాగంగా రష్యాచేసి ఉండవచ్చనే ఊహాగానాలు ఊపందుకుంటున్నాయి. అంతకుముందే పుతిన్ నాటో దేశాలపై దాడులు చేస్తామని తీవ్ర హెచ్చరికల నేపథ్యంలో పశ్చిమ దేశాలు భయాందోళనలకు గురి అవుతున్నారు. రష్యా తప్పకుండా మరో అడుగు ముందుకేస్తుందని భావించి పలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి నాటో దేశాలు. ఈ క్రమంలో అమెరికా కీవ్‌లో తమ కార్యాలయాన్ని తాత్కాలికంగామూసివేయడం చేసింది. గ్రీస్, ఇటలీ, స్పెయిన్ సైతం అదే బాటలో అనుసరిస్తున్నాయి. నిత్యావసరాలు నిలువ చేసుకోండని స్వీడన్, ఫిన్లాండ, నార్వే, డెన్మార్క్ లాంటి నాటో దేశాలు తమ పౌరులకు తగుసూచనలు చేస్తున్నాయి. స్వీడన్‌అయితే ఏ క్షణమైనా అణుముప్పు తప్పకపోవచ్చని ఏకంగా లక్షల కరపత్రాలను తమ ప్రజలకు తగు జాగ్రత్తలతో, సూచనలతో పంపిణీ చేసేందుకు సమాయత్తమవుతుంది. రష్యాకు ఉత్తరకొరియా మరిన్ని ఫిరంగి వ్యవస్థలను అందిస్తున్నదని దక్షిణ ఇంతటితో బైడెన్ తన చర్య ఆపితే పుతిన్ ప్రకటించినట్లుగా, ట్రంప్‌తో సామరస్య ధోరణితో ఉన్న పుతిన్ వారితో జరుపబోయే చర్చలు సఫలీకృతం కాగలదని, ఆయా దేశాలు యుద్ధాలను ఆపి శాంతివైపు అడుగులేస్తాయనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ●

# ప్రజావాక్కు



## దిక్కుతోచని స్థితిలో సచివాలయ వలంటీర్లు!

రాష్ట్రంలో వలంటీర్లులేరు, వలంటీర్ల వ్యవస్థ మనుగడలో లేదు అని గ్రామ సచివాలయ శాఖామంత్రి స్వయంగా అసెంబ్లీలో ప్రకటించటంతో, తమ భవిష్యత్‌పై రాష్ట్ర వ్యాప్తంగా వలంటీర్లు ఆందోళన చెందుతున్నారు. తమ భవిష్యత్ అగమ్యగోచరమై దిక్కుతోచనిస్థితిలో ఉన్న వలంటీర్లు అసలు ఈ వ్యవస్థే ఉనికిలో లేదన్న మంత్రి ప్రకటనతో దిగ్భ్రాంతికి గురయ్యారు. రాష్ట్రంలో గత వై.సీ.పీ హయాంలోవలంటీర్ వ్యవస్థ మొదలైంది. సంక్షేమ పథకాల విషయంలో లబ్ధిదారులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో ఈవ్యవస్థను ప్రారంభించారు. గతప్రభుత్వం వలంటీర్లకు నెలకు 5 వేల రూపాయలు మాత్రమే ఇచ్చి బండ చాకిరీ చేయించుకుంది. డిగ్రీలు, పీజీలు, బీటెక్ చేసిన యువత ప్రభుత్వ సర్వీస్ అవుతుందనే ఆశతో తక్కువ వేతనానికే పనిచేసారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం వలంటీర్లకు న్యాయం చేసేలా ప్రస్తుత ప్రభుత్వం ప్రకటన ఈవిషయంలో రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో తగిన చర్యలు తీసుకోవాలి.

-దాసం వెంకటరెడ్డి, ఊరదాళ్ళపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా

## గురువులను గౌరవించండి

విద్యాబుద్ధులు నేర్పించి, సంఘంలో ఉన్నతంగా జీవించేలా చేసే గురువులు అంటే నేడు విలువ లేకుండా పోయింది. కొందరు విద్యార్థులు గురువులని అవహేళన చేస్తూ, నోటికొచ్చినట్లు మాట్లాడుతూ, అమర్యాదగా ప్రవర్తిస్తూ, అగౌరవపరుస్తున్నారు. గురువులేనిదే తాములేము అనే విషయాన్ని మరచిపోతున్నారు. చిన్నప్పుడు చదువుకున్న గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వర అనే శ్లోకాన్ని, దాని భావాన్ని అర్థం చేసుకుంటే ఎవ్వరు ఇంకెప్పుడు గురువులను అగౌరవపరచక గురువులయందు భక్తి భావనతో ఉంటారు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

## గురుకులంలో ఫుడ్ పాయిజన్

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా గిరిజన గురుకులంలో ఫుడ్ పాయిజన్ జరిగి తాజాగా విద్యార్థిని మరణించడం దురదృష్టకరం. పేదవిద్యార్థులకు ఆలంబనగా ఉన్న గురుకులాలు, ప్రభుత్వపాఠశాలల్లో భోజనం తరచుగా వివాదాస్పదం కావడం తీవ్ర చర్చనీయాంశం. సెంట్రలైజ్డ్ కిచెన్లు ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

-ముత్యంరెడ్డి ,అందె , సిద్దిపేట జిల్లా

## ప్రభుత్వ వసతి గృహాలలోని విద్యార్థుల అవస్థలు

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో గిరిజన వసతి గృహాల్లోఇటీవలకాలంలో మధ్యాహ్నభోజనంలో తలెత్తిన లోపాల వల్ల అనేకమంది విద్యార్థులు అస్వస్థకు గురవుతున్నారు. అనేక మందివివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వున్నారు. కొంత మంది చనిపోయిన ఘటనలు కూడా ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్నిరకాల సంక్షేమ హాస్టల్లో శుచి శుభ్రత లేకపోవడం భోజనంలో నాణ్యత పాటించకపోవడం వలననే పురుగుల అన్నం తినితనువు చాలిస్తున్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వం ఇట్టి విషయాన్ని సీరియస్‌గా ఆలోచించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంక్షేమ గిరిజన వసతి గృహాలు కస్తూర్బా మోడల్ స్కూల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పకడ్బందీగా అమలు చేసే విధంగా జాగ్రత్తలు తీసుకొని పిల్లల ప్రాణాలు కాపాడాలి.

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

## ప్రభుత్వ కార్యాలయాలను తరలించాలి!

రాష్ట్ర విభజన జరిగి పది సంవత్సరాలు అయినా ఇంకా ఆంధ్రప్రదేశ్ కి సంబంధించిన కొన్ని కార్యాలయాలు హైదరాబాద్ నుంచే పని చేస్తున్నాయి. అలాగే కృష్ణా నది నీటి యాజమాన్య సంస్థ, పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ కూడా హైదరాబాద్ నుంచే కార్యకలాపాలను నిర్వహించడం కొనసాగుతోంది. పాలనా సౌలభ్యం, పనులు వేగవంతం, పర్యవేక్షణ అవసరాల దృష్ట్యా ఈ కార్యాలయాలను తక్షణం రాష్ట్రానికి తరలించాలి. పాలకులు ఇక్కడ, కార్యాలయాలు వేరేరాష్ట్రాల్లో కొనసాగడం సరికాదు. ప్రభుత్వం ఇటువంటి విషయాల్లో నాన్చుడు ధోరణి వీడాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## ఉపాధ్యాయుల కొరత

తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. విద్యార్థులకు ఒక్క వ్యాయామ ఉపాధ్యాయుడు కూడా లేడు. గంటల తరపున ఉపాధ్యాయులను వలంటీర్లుగా నియమించుకుని అరకొర జీతాలతో నెట్టుకుస్తుంది ప్రభుత్వం. ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తుంది. వారి భవిష్యత్తుపై ప్రభావం పడుతుంది. విద్యార్థుల కొరత కారణంగా విద్యార్థులు బడి మానేసే ప్రమాదం ఉంటుంది. తల్లిదండ్రులు పాఠశాలలకు పంపడం మానివేస్తారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి ఇకనైనా ఉపాధ్యాయులను నియమించాలి.

-గూరుడు ప్రశాంత్, గోధుర్, జగిత్యాల జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## బాల్య వివాహాలు నిరోధించాలి: కలెక్టర్ అన్సారియా

**ఒంగోలు టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం బాల్య వివాహ్ ముక్త్ భారత్ ప్రచారాన్ని ప్రారంభించిన నేపథ్యంలో జిల్లాను బాల్య వివాహ రహితంగా చేయాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బ్రోచర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత వల్ల బాల్య వివాహాలు జరుగుతున్నాయని, క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను, విద్యాహక్కు చట్టాన్ని, చదువు ప్రాముఖ్యతను వివరించి ప్రజలలో చైతన్యం తేవాలన్నారు. సార్డ్స్ డైరెక్టర్ సునీల్‌కుమార్ మాట్లాడుతూ జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ కూటమిలో స్వచ్ఛంధ సంస్థలు బాల్య వివాహాలు నిరోధించేందుకు పనిచేస్తాయని, ప్రభుత్వ సిబ్బంది సహకారంతో ర్యాలీ, అవగాహన సదస్సులు నిర్వహించి ప్రజలచే ప్రతిజ్ఞ చేయించడం జరుగుతుందన్నారు.

## కిమ్స్‌లో అడ్రినల్ కణితి సర్జరీ విజయవంతం

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లాలో కిమ్స్ హాస్పిటల్ నందు తొలిసారి గాలాపరోస్కోపిక్ అడ్రినలెక్టమీ ఆపరేషన్ విజయవంతం అయినట్లు హాస్పిటల్ బృందం తెలిపింది. 40 సంవత్సరాల వయస్సుగల స్త్రీ గత ఆరునెలలుగా కడుపునొప్పి, హైబి.పితో బాధపడుతూ కిమ్స్ హాస్పిటల్‌ను సంప్రదించింది. డాక్టర్‌లు ఆమెను పరీక్షించి తన అడ్రినల్ గ్రంధి నందు కణితి ఉందని నిర్ధారించి దానికి సర్జరీ అవసరం అని నిర్ణయించినారు. ప్రముఖ లాపరోస్కోపిక్, గ్యాస్ట్రో సర్జన్ డా.కార్తీక్ బాబు పెరుమాళ్ళ వైద్య బృందం ఆమెకి లాపరోస్కోపిక్ పద్ధతిలో ఎటువంటి కోత లేకుండా ఆ కణితిని విజయవంతంగా తొలగించారు. అడ్రినల్ గ్రంధి నుండి ఏర్పడి కణితలు తొలగించడం చాలా క్లిష్టతరం అని, ఆపరేషన్‌లో రక్తస్రావం, బిపి. పెరగడం వల్ల ప్రాణాంతకం. అందువల్ల ఇటువంటి సున్నితమైన ఆపరేషన్లు లాపరోస్కోపిక్ పద్ధతి లో చేయడం అరుదైన సాహసమని డా. కార్తీక్ బాబు పెరుమాళ్ళ తెలిపారు. ఇటువంటి క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతం చేసిన వైద్యబృందం డాక్టర్ కార్తీక్ బాబు, డాక్టర్ ఇమ్రాన్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ అనూషలను కిమ్స్ హాస్పిటల్ మెడికల్ సూపెరండెండిట్ డా. శ్రీహరిరెడ్డి అభినందించారు. ప్రకాశం జిల్లా నందు క్లిష్టమైన వ్యాధులకు అన్ని రకాలైన సౌకర్యాలు మరియు నైపుణ్యం కలిగిన వైద్య బృందం కలిగి ఉండటం జిల్లా ప్రజలకు మేలు చేకూరుస్తుందని, కాలక్రమేణా అన్ని అత్యాధునిక పరికరాలు, సేవలు అందించటంలో కిమ్స్ హాస్పిటల్ ముందు ఉంటుందని హాస్పిటల్ ఈ.డి. గిరి నాయుడు చికిత్స తెలుపుతూ వైద్యబృందాన్ని అభినందించారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్లు, తివాచీలు పంపిణీ

**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో గల కుమ్మరిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగిన బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పేర్నమిట్ట మాజీ ఉప సర్పంచ్, టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివారావు ఆధ్వర్యంలో 13 అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్లు, తివాచీలను స్వచ్ఛంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ కే.మాధురి ముఖ్య అతిధిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి పేర్నమిట్ట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రమ అధ్యక్షత వహించారు. పేర్నమిట్ట పరిధిలోని సరలా దేవి నగర్, కమ్మపాలెం, దామచర్ల కాలనీలకు మరొక మూడు అంగన్‌వాడీ కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ మాధురిని టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు, తన్నీరు వెంకటేశ్వర్లు బత్తుల శ్రీనివాసరావు, మట్టిగుంట చిరంజీవి, కైలా వెంకటరావులు ఈ సందర్భంగా కోరారు.



పేర్నమిట్టలో అంగన్‌వాడీ కేంద్ర భవనాలకు స్థలాలను మంజూరు చేయిస్తామని వాటికొత్త భవనాలను నిర్మింపచేయాలని టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు జిల్లా పీడీ మాధురిని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలు అభ్యున్నతికి తనవంతుగా కృషి చేస్తానని టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు తన ప్రసంగంలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు అభివృద్ధికి తాను తప్పక కృషి చేయనున్నట్లు కరిచేటి శ్రీనివాసరావు వెల్లడించారు. ఆరు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు యువతీ, యువకులు తప్పక విద్యనభ్యసించాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరక్టర్ మాధుని తన ప్రసంగాల్లో వెల్లడించారు. 18 సంవత్సరాల లోపు గల మహిళలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వివాహాలు చేయవద్దని పీడీ పేర్కొన్నారు. దాత టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావును జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ మాధురి, సీడీపీఓ ఫణిరాజ్ కుమారి, సూపర్‌వైజర్ రమ, ఐటీసీ పత్రం జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మీ తదితరులు సత్కరించారు. 13మంది గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. కుమ్మరిపాలెం, శాంతినగర్ పేర్నమిట్ట 5 నెంబర్ అంగన్‌వాడీ కేంద్రాలకు తమ్మవరపు రమణమ్మ, దేవీలు స్టీల్ గ్లాస్‌లను పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ రమ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, కైలా వెంకటరావు, మట్టికుంట చిరంజీవి, అంగన్‌వాడీ, సచివాలయం, ఆరోగ్య శాఖ సిబ్బంది, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు. కుమ్మరిపాలెం శాంతినగర్, పేర్నమిట్ట 5వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై పలువురు ఈ సందర్భంగా తల్లులకు వివరించారు.

## మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ

**ఒంగోలు టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**

జిల్లాలోని గ్రామీణ ప్రాంత మహిళలకు కారు డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నట్లు రూడ్‌సెట్ డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 7 నుండి జనవరి 5 దాకా శిక్షణ వుంటుందని, శిక్షణా కాలంలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఆసక్తి గల వారు 9573363141 సెల్ నంబర్‌కు ఫోన్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## శ్రీ చైతన్య విద్యార్థిని ప్రతిభ

**ఒంగోలు టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**



కీర్తి ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ వారు రవీంద్రభారతిలో నిర్వహించిన కూచిపూడి నృత్యప్రదర్శనలో స్థానిక శ్రీ చైతన్య స్కూల్ 7వ తరగతి విద్యార్థిని శ్రీనిధి అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ బహుమతి సాధించింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శేషయ్య మీడియాతో మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల పరిధిలో శ్రీనిధి అగ్రస్థానంలో నిలవడం గర్వకారణం అన్నారు. ఆర్ఐ అనిల్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, డీన్ సాయిరామ్ పుష్పగుచ్ఛాలతో శ్రీనిధిని అభినందించారు.

## మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్యకు అరుదైన గౌరవం

### - జాతీయ సదస్సుకు ఆంధ్రప్రదేశ్ నుండి దర్శి చైర్మన్

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**




దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్యకు అరుదైనగౌరవం లభించింది. భారతదేశంలోని స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు అన్ని రాష్ట్రాల మున్సిపల్ కార్పొరేషన్‌లు, మున్సిపాలిటీల నుండి మేయర్లు, చైర్‌పర్సన్‌ల నుండి సూచనలు సలహాలు తీసుకునేందుకు న్యూఢిల్లీలో జరిగిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆంధ్రప్రదేశ్ నుండి కేవలం ఇద్దరికి ఆహ్వానం లభించింది. త్వరలో ఒకరు ఒంగోలు మేయర్ కాగా, మరొకరు దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, జాతీయ స్థాయిలో స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు ఆహ్వానం అందిన మొట్టమొదటి మున్సిపల్ చైర్మన్ గా పిచ్చయ్యకు అరుదైన గౌరవం లభించింది. న్యూఢిల్లీలో జరిగినజాతీయ స్థాయి కాన్ఫరెన్స్‌లో పట్టణ స్థానిక సంస్థల అభివృద్ధి, నిధుల వినియోగం, ప్రాజెక్టుల గుర్తింపు అమలులో అవరోధాలపై ప్రధానంగా చర్చించినట్లు తెలుస్తుంది.

# ప్రకాశం




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

## విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరుపై ప్రస్తావించిన ఎంపి మాగుంట

**ఒంగోలు టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**



సాంఘికంగా, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు స్కాలర్‌షిప్ మంజూరు, ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యంగా ప్రకాశం జిల్లాలో గత ఐదేళ్లుగా లబ్ధిపొందిన విద్యార్థులు, మంజూరైన నిధులు, ఉద్యోగ అవకాశాల కల్పన గురించి పార్లమెంట్ సమావేశాల్లో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రస్తావించారు. ఇందుకు కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుకాంత మజుందార్ సమాధానం ఇస్తూ-ఉన్నత విద్యాశాఖ, యూనివర్సిటీ గ్రాంట్స్ కమీషన్, ఆలిండియా కౌన్సిల్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, సామాజిక న్యాయ, సాధికారత, వైకల్యాల వ్యక్తుల సాధికారత, గిరిజన వ్యవహారాల, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలు స్కాలర్‌షిప్ మంజూరు చేస్తాయని, గత ఐదేళ్లుగా లబ్ధిపొందిన విద్యార్థులు, మంజూరైన వివరాలు వెబ్‌సైట్‌లో పొందుపరిచినట్లు తెలిపారు.

## ఓటర్ల నమోదు పక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

*- సమీక్షాసమావేశంలో పాల్గొన్న ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ.సూర్యకుమారి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా*

**ఒంగోలు, ప్రభాతవార్త**






ఓటర్ల నమోదు పక్రియను పారదర్శకంగా నిర్వహించడంతో పాటు ఫోటో ఓటర్ల జాబితాను ఎలాంటి ఫిర్యాదులకు తావు లేకుండా పక్కాగా రూపొందించడంలో సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ.సూర్య కుమారి అన్నారు. బుధవారం ఉదయం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి, ఓటర్ల జాబితా పరిశీలకులు ఏ.సూర్య కుమారి,జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి ఎస్ఎస్ ఆర్-2025 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఈఆర్ఓలు, నోడల్ అధికారులతో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లాలో జరుగుతున్న 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయాఅంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సూర్యకుమారి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఎంతో కీలకమైనదని అటువంటి జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు తావులేకుండా సచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు పకడ్బందీగా ఓటర్ల జాబితా పరిశీలన చేయాలన్నారు.జిల్లాలో 18-20 సంవత్సరాల వయస్సు కలిగిన యువతను ముఖ్యంగా డిగ్రీ కళాశాల విద్యార్థులను నూతన ఓటర్లుగా చర్చించడంపై ప్రత్యేక శ్రద్ద పెట్టాలన్నారు. ఓటర్ కార్డుకు ఆధార్ మ్యాపింగ్ పక్రియ వందశాతం పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించా లన్నారు. ఓటర్ల జాబితా తయారీ సమయంలో ఇపి రేషియా, జండర్ రేషియో అంశాల్లో ఉన్న వ్యత్యాసాలను పరిశీలించుకోవాల న్నారు. ఓటరుగా నమోదు, సవరణకు అర్హులైన వారు ఎవరైనా సరే ఫారం-6,7,8 దరఖాస్తు ఫారాలను భర్తీ చేసి అందజేయాలన్నారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో ఒక పార్లమెంట్ నియోజకవర్గం, 8 అసెంబ్లీ నియోజకవర్గాలు, 8 మంది ఈఆర్ఓలు ఉన్నారన్నారు. ఓటరు జాబితాకు సంబంధించి అక్టోబర్ 29 నాటికి 18,19,566 మంది ఓటర్లుగా నమోదై ఉందన్నారు. వారిలో 9,06,234 మంది పురు షులు ఉండగా 9,13,218 మంది మహిళలు,114 మంది ఇతరులు ఉన్నారన్నారు.జిల్లాలో 2,183 పోలింగ్‌స్టేషన్లు ఉన్నాయని, వాటన్నిం టిని పరిశీలించడం జరిగిందన్నారు. 2025 ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్ ప్రకారం ఓటర్ నమోదు పక్రియను చేపడుతున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఈనెల నవంబర్‌లో 9,10,23,24వ తేదీల్లోప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించామన్నారు.డిసెంబర్ 24నాటికి క్లైయిమ్‌లు అభ్యంతరాలను పరిష్కరించడం పూర్తిచేస్తామన్నారు. తుది జాబితాను 2025 జనవరి 26వ తేదీన ప్రకటించడం జరుగుతుందన్నారు. జిల్లాలో తీసుకున్న ప్రత్యేక కార్యక్రమాలు ద్వారా 18-19 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేస్తున్నామన్నారు. వందశాతం ఆధార్ మ్యాపింగ్ పక్రియ పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ వివరించారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేషు, ఒంగోలు కనిగిరి ఆర్డీఓలు లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్‌రెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వరరావు, వరకుమార్, వెంకట శివ రామిరెడ్డి, ఎం.వెంకట సత్యనారాయణ, ఏఈఆర్ఓలు, వైసీపీ ప్రతినిధి దామ రాజు క్రాంతికుమార్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి రసూల్, బీజేపీ ప్రతినిధి బసినేపల్లి రాజశేఖర్,గుర్రం సత్యం, సీపీఎం రఘురాం పాల్గొన్నారు.

## అడ్రస్‌లేని వ్యాయామ విద్య కళాశాలలు

*- చిన్న గదిలోనే కళాశాల పేరుతో అడ్మిషన్స్*
*- ఇంకో చోట కళాశాల ఉంటుంది,బోధన సిబ్బంది, విద్యార్థులు,తరగతులు ఉండవు*
*- ప్రాక్టికల్స్ సమయంలో మాత్రమే విద్యార్థులు కనిపిస్తారు*

**సింగరాయకొండ, ప్రభాతవార్త**



సింగరాయకొండ పరిధిలో వ్యాయామ విద్యా కళాశాలలు ఉన్నాయా? ఒకటి వ్యాయామ విద్య కళాశాల ఉన్నట్లు గా ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం అధికారులు డంకా భాజాయించి చెప్తున్నారు. అయితే ఆ కళాశాలలు ఎక్కడ ఉన్నాయో సింగరాయకొండ ప్రజలకు తెలియడం లేదు. సింగరాయకొండ శ్రీరామ్ నగర్ ప్రాంతంలోని సిద్ధామూర్తి మల్లికార్జున ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాల పేరు తో ఒక చిన్న గేదె మాత్రమే ఆ కళాశాలలు పేరిట ఉన్నది. అప్పుడప్పుడు అడ్మిషన్స్ తప్ప ఎక్కువ రోజులు మూసి ఉంటుంది. గది తెరిచిన సమయములో ఓ వ్యక్తి మాత్రమే ఉంటారు. సింగరాయకొండకు నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉలవపాడు మండలం కరేడు గ్రామపంచాయతీ పరిధిలోని మన్నేరు ఒడ్డున రెండు పేర్లతో కళాశాలలు బోర్డులు ఉన్నాయి. ఉన్న కళాశాలల పేర్లు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒకేషనల్ జూనియర్ కాలేజి, గౌతమి బుద్ధా కళాశాల పేరుతో బోర్డులు కూడా లేకుండా అక్కడ కళాశాల పేరుతో అడ్మిషన్స్ తీసుకుంటారు. మన్నేరు సమీపంలో శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఒకేషనల్ కళాశాల, గౌతమ్ బుద్ధా కళాశాల పేరుతో అక్కడ బోర్డులు, భవనాలు తప్పా విద్యార్థులు కానీ అధ్యాపకులు గాని ఒక్కరు కూడా కనిపించారు. వాస్తవానికి ఆ భవనాలను ఎక్కువ ప్రాసెసింగ్ పరిశ్రమ కోసం కొందరు నిర్మించారు. ఆ భవనాలు ప్రాంగణంలో ఆరు నెలలకు ఒకసారి మాత్రమే విద్యార్థులు కనిపిస్తారు. ఎవరు మీరు ఎందుకు వచ్చారని అడిగితే వ్యాయామ విద్య ప్రాక్టికల్స్ కోసం వచ్చామని వాళ్లంతా ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులని చెప్తారు. ఈ కళాశాల వద్దకు వెళ్లి పరిశీలించగా అక్కడ పక్క రాష్ట్రాలు స్టూడెంట్‌లు ప్రాక్టికల్స్ కోసం వచ్చమని తెలిపారు. సింగరాయకొండ గాని మరి అక్కడ గాని ఏలాంటి తరగతి గదులు గాని అధ్యాపకులు కానీ లేని ఈరెండు కళాశాలల విషయంపై ఆంధ్రకేసరి విశ్వ విద్యాలయం రిజిస్టర్ హరిబాబును ప్రభాతవార్త వివరణ కోరగా సింగరాయకొండలోని సోమరాజుపల్లి గ్రామం సమీపంలోని విజేత బీ.ఈ.డీ కళాశాలలో రెండు కళాశాలలను నడుపు తున్నట్లు తమకు సమాచారం ఉందని తెలిపారు. వార్త విలేకరి విజేత బిఈడి కళాశాలకు వెళితే ఆ ప్రాంగణంలో సిద్ధమూర్తి మల్లికార్జున వ్యాయామ విద్యా కళాశాల ఉన్నదా అని అడిగితే అలాంటివి ఏమీ లేవు అని విజేత కళాశాల యాజమాన్యం తెలిపారు. సింగరాయకొండ ఒక గదిలో ఈ బోగస్ కళాశాల పేరు తో అడ్మిషన్స్ నిర్వహిస్తున్నారని తెలిసింది.కడప జిల్లాకు చెందిన ఓ వ్యక్తి నెల్లూరులో కాపురం ఉంటూ సింగరాయకొండలో ఈ బోగస్ కళాశాల నడుపుతున్నారని వినిపిస్తోంది. ఆంధ్రకేశ్వరి విశ్వవిద్యాలయం రికార్డులు మాత్రమే నడుస్తున్న ఈ రెండు కళాశాలల తరగతులు నిర్వహించక పోయినప్పటికీ రికార్డులలో నడుస్తున్నాయి.ఇతర రాష్ట్రాల విద్యార్థులు పరీక్షలు రాసి వెళ్లిపోతు న్నారు. ఇంత బాగోతం జరుగుతున్నప్పటికీ యూనివర్సిటీ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.



ఆంధ్రకేసరి యూనివర్సిటీ రిజిస్టర్ హరిబాబును చరవాణి ద్వారా ఇవరణ కోరగా యూనివర్సిటీ నిబంధనలు పాటించకుండా వ్యాయామ విద్య కళాశాలలను నిర్వహిస్తున్న కళాశాలలు పై ఫిర్యాదు ఇస్తే ఓ కమిటీ వేసి ఆ కమిటీ నిర్ణయం మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు..

## విజయపాల్‌కు రిమాండ్ విధించిన గుంటూరు కోర్టు

### - 14 రోజులు రిమాండ్


**ఒంగోలు, ప్రభాతవార్త**





విజయపాల్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. విజయపాల్‌కు రిమాండ్ విధించిన గుంటూరు కోర్టు బుధవారం ఈ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది. 14 రోజులు రిమాండ్ విధిస్తూ మెజిస్ట్రేట్ తీర్పు ఇచ్చారు. 11 పేజీల రిమాండ్ రిపోర్టును కోర్టుకు అందించారు. పోలీసులు. వాస్తవాలు రాబట్టేందుకు కస్టోడియల్ ఇంటరాగేషన్ అవసరమని పేర్కొన్నారు. పోలీసులు. ఇంకా రిపోర్టును పరిశీలించి విజయపాల్‌కు రిమాండ్ విధిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేసిన కోర్టు. ఆ మేరకు కీలక ఆదేశాలు ఇచ్చింది. ఇంతకముందు సీఐడీ మాజీ ఏఎస్పీ విజయపాల్‌ను భారీ భద్రత మధ్య గుంటూరుకు తరలించారు పోలీసులు. ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్ నుంచి ఎస్పీ కార్యాలయానికి విజయపాల్‌ను తీసుకెళ్లిన పోలీసులు కోర్టులో హాజరు పరిచారు. ప్రస్తుత ఉపసభాపతి రఘురామకృష్ణమరాజును అక్రమంగా అరెస్టు చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించిన కేసులో రిటైర్డ్ ఏఎస్పీ విజయపాల్‌ను మంగళవారం రాత్రి ఒంగోలు ఎస్పీ ఏఆర్ దామోదర్ అరెస్టు చేసిన విషయం తెలిసిందే ఒంగోలు జీజీహెచ్‌లో విజయపాల్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం గుంటూరు కోర్టులో హాజరు పరిచేందుకు పోలీసులు గుంటూరుకు తరలించారు. రఘురామకృష్ణమరాజు కేసులో మంగళవారం విజయపాల్ ఒంగోలు ఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరయ్యారు. విచారణ అనంతరం రాత్రి 9గంటలకు అరెస్టు చేసినట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ ప్రకటించారు. మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యాహ్నం దాక ఒంగోలు తాలూకా పోలీసు స్టేషన్‌లో విజయపాల్ ఉన్నారు.

## మాట తప్పని.. మడమ తిప్పని నాయకుడు జగనన్న

*- ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు*







**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**

ఇచ్చిన మాటకు కట్టుబడి మాట తప్పని మడమ తిప్పని ఒకే ఒక్క సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో నిలిచారని ఉమ్మడి ప్రకాశం జిల్లా రీజనల్ కోఆర్డినేటర్, మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు అన్నారు. స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తలు, నాయకులతో సమావేశం బుధవారం జరిగింది. ముఖ్య అతిధులుగా హాజరైన కారుమూరి నాగేశ్వరరావు, పార్లమెంట్ ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిలను దర్శి ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు దుశ్శాలువాలు పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉన్నా ఇచ్చిన హామీలు ఒక్కటి అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వంలో ఎటువంటి పొత్తులు లేకుండానే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసుకుని తిరిగేలా పాలించారని అన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అయినా ప్రజల్లోకి వెళ్లే పరిస్థితి లేదన్నారు. ప్రతి పేద విద్యార్థి డాక్టర్లు, లాయర్లు, ఐఎఎస్ , ఐపీఎస్‌లు కావాలని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఫీజురియింబర్స్‌మెంట్ ప్రవేశపెడితే కూటమి ప్రభుత్వం ఆ పథకాన్ని నీరుగార్చిందన్నారు. వచ్చేఎన్నికల్లో రాష్ట్రంలో 175 కి 175 సీట్లు గెలిచేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. పార్లమెంట్ ఇన్‌ఛార్జి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో ఎమ్మెల్యేల కంటే ఎంపీ అభ్యర్థి అయిన తనకు 52 వేల ఓట్లు అధికంగా వచ్చాయన్నారు. ఒకప్పుడు నంద్యాలలో ఈ పార్లమెంటు కలిసి ఉండేదని, మనందరం ఒక చోట వారమే అని చెప్పారు. తనపై అభిమానం చూపిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తాను బూచేపల్లి కుటుంబ సభ్యుడనేనని నాతమ్ముడు శివప్రసాద్‌రెడ్డితో కలిసి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీన గెలిపించి జగనన్నకు కానుకగా ఇస్తామని హామీ ఇచ్చారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ కార్యకర్తలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బలం అని చెప్పారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డిని ఎంతో కష్టపడి గెలిపించారని చెప్పారు. మళ్ళీ జరిగే ఎన్నికల్లో మరింత మెజార్టీతో గెలిపించుకునేలా గతంలో కంటే ఇంకా కష్టపడి పార్టీ బలోపేతం చేయాలన్నారు. జగనన్న సీఎం గా ఉన్నప్పుడు అన్ని పథకాలు అమలు చేశారన్నారు. ఇప్పుడు చంద్రబాబు కూటమి అధికారంలోకి వచ్చి ఒక్క పథకం కూడా అమలు చేయడం లేదన్నారు. వైసీపీ కార్యకర్తలపై కేసులు పెడితే భయపడే ప్రసక్తే లేదన్నారు. గతంలో బొట్లపాలెం ఘనటలో నిరసన తెలపాలని కోరితే కార్యకర్తలు భారీగా స్పందించారని చెప్పారు. జిల్లాలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చిన అండగా ఉంటామన్నారు. చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిపై అన్యాయంగా కేసులు పెట్టారన్నారు. మహిళలకు ఉచిత బస్సు అని చెప్పి ఆ హామీ అమలు చేయలేదన్నారు. ఉచిత ఇసుక గాలికి వదిలేశారన్నారు. ఉచితం పేరుతో టీడీపీ నాయకులు అడ్డగోలుగా ఇసుకను దోచుకుతింటున్నారన్నారు. నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రెండు రోజులు ఉంటారని ప్రతి కార్యకర్తతో మాట్లాడి వారి సాదక బాదలు తెలుసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో పాఠశాలకు కుర్చీలు పంపిణీ

**అద్దంకి , నవంబరు 27 ,ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో బుధవారం కీ॥శే॥ అళహరి వెంకట సుబ్బమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు రోటరీ సభ్యులు హరి ప్రసాద్ సౌజన్యంతో గాజుల పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు అవసరమైన స్టీల్ వాటర్ క్యాన్, కుర్చీలు, డెట్టాల్ హ్యాండ్ వాష్ బాటిల్స్ అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ విద్యార్థులు, మంచి క్రమశిక్షణతో విద్య, బుద్దులు, నేర్చుకొని ఉన్నత స్థాయికెదగాలని పేర్కొన్నారు. అనంతరం రోటరీ తరపున తమ పాఠశాలకు సహాయం చేసినందుకు ప్రధానోపాధ్యాలు కర్నాటి నాగమణి, ఉపాధ్యాయులు దామా సుబ్బారావు, సుధారాణి, రోటరీ వారు దాత హరిప్రసాద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, చిన్ని మురళీ కృష్ణ, అళహరి హరి ప్రసాద్, చిన్ని కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పూల సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందిస్తుంది

**అద్దంకి , నవంబరు 27 ,ప్రభాతవార్త**



పూల సాగుకు ప్రభుత్వం ప్రోత్సహాన్ని అందిస్తుందని ఉద్యానశాఖ అధికారిణి ఎస్. దీప్తి తెలిపారు. బుధవారం ధేనువకొండ మరియు గోపాలపురం గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారి మాట్లాడుతూ బంతి, చామంతి, రోజా, మల్లె, సంపంగి పూల సాగుకు ఎకరాకు 6400 రూపాయలు ప్రోత్సహం అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటలలో మల్చింగ్ పేపర్ వేసుకునేందుకు హెక్టార్‌కు 16వేల రూపాయలు, అందిస్తున్నట్లు తెలపారు. 5ఎకరాలలోపు భూమి వున్న రైతులకు 90శాతం రాయితీపై బిందు సేద్యపరికరాలు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ మాట్లాడుతూ రబీ ఈ పంట నమోదు మొదలైయిందని, రబీలో సాగు చేసిన పంటలు రైతులు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాగినేని రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు వీరేశ్, అన్నాబత్తిన అజయ్ బాబు, యార్రా నరసింహారావు, మార్కెట్ కమిటీ అసిస్టెంట్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలతో చెలగాటం

**బల్లికురవ, నవంబర్ 27, ప్రభాతవార్త**



స్థానిక గ్రానైట్ క్వారీల నుండి మార్టూరు, చిలకలూరిపేట, వేమవరం, గుళ్ళపల్లి గ్రానైట్ ఫ్యాక్టరీలకు నిత్యం వందల సంఖ్యలో ముడిరాళ్లను లారీలలో తరలిస్తుంటారు. లారీ యజమానులు వాహన డ్రైవర్లుగా ఏ మాత్రం అనుభవం లేని ఆటో డ్రైవర్లను నియమించుకోవడంతో వారి అవగాహన లేని డ్రైవింగ్ కారణంగా నిత్యం రహదారులపై లారీలపై నుండి రాళ్ళు దొర్లుతూనే ఉంటాయి. రహదారిపై ప్రయాణించే వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి ప్రాణాలు రాళ్ల కింద పడి నలిగి పోవాల్సిందే. నిత్యం ఏదో ఒక రహదారిలో లారీలపై నుండి రాళ్లు దొర్లుతూనే ఉంటాయి. రాళ్లు దొర్లిన ప్రతి చోట రహదారి గోతుల మయంగా మారుతూనే ఉంటుంది. బుధవారం బల్లికురవ, సంతమాగులూరు రహదారిలో భారత్ పెట్రోల్ బంకు సమీపంలో రాయి దొర్లిపోయింది. సోమవారం బీటీసీ భవనం సమీపంలో రెండు రాళ్లు దొర్లిపోయాయి. ఈ విధమైన ప్రమాదాలు తరచూ జరగడానికి కారణం అనుభవం లేని డ్రైవర్లే. ఆటోలు తోలే వారిని లారీల యజమానులు జీతం తక్కువ ఇవ్వవచ్చని డ్రైవర్లుగా నియమించుకోవడంతో తరచూ ఇలాంటి ప్రమాదాలు తప్పడం లేదు. ఎంత ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం మొద్ద నిద్ర వీడటం లేదు. అవగాహన లేని డ్రైవర్ల కారణంగా ప్రజల ప్రాణానికే ముప్పు తలెత్తకముందే అధికార యంత్రాంగం స్పందించి ఇలాంటి ప్రమాదాలను నివారించినవారవుతారు.



## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

**అర్థవీడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



అర్ధవీడు మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఎంపీడీఓ నరసయ్య ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాశాఖాధికారి లక్ష్మీనాయక్ మాట్లాడుతూ మండలంలో బాల్య వివాహాలపై ప్రతి చోట అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతిజ్ఞ చేయించారు. మాకు పనులు వద్దు చదువులు ముద్దు అనే నినాదంతో అంగన్‌వాడీ కార్యకర్తలు, సూపర్‌వైజర్ నీలోఫర్ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు పోలీసు హెడ్ కానిస్టేబుల్ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కంది పంటలో తెగుళ్ల నివారణ చర్యలు

**కొనకనమిట్ల, నవంబర్ 27, ప్రభాతవార్త**

కంది పంట మొగ్గ, పూత దశలో ఉన్నందున మారుకా(ఆకుచుట్టు పురుగు) ఆశించే అవకాశం ఉందని వ్యవసాయాధికారి కే.ప్రసన్న రంగ లక్ష్మీ అన్నారు. పురుగు వ్యాప్తి చెందక ముందే నివారణ చర్యలు చేపట్టినట్లయితే సత్ఫలితాలు సాధించే వీలుంటుందన్నారు. బుధవారం నాగరాజుకుంట, కొనకనమిట్ల గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కందిలో ఆకుచుట్టు పురుగు నివారణకు క్లోరోపైరిపాస్ 2.5 ఎంఎల్ ఒక లీటరు నీటికి లేదా డైమితోయేట్ 2ఎంఎల్ 1 లీటరు లేదా తర్వాత దశలో ఇండాక్సాకార్బ్ 1 ఎంఎల్ నొవల్యూరాన్ 1 ఎంఎల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. పీఎం ఫసల్ భీమా యోజన కింద మినుము, శనగ, వరి, మొక్కజొన్న, మిరప పంటలకు ప్రీమియం సొమ్మును మీ సేవా కేంద్రాల్లో చెల్లించాలన్నారు. పంట నష్టం జరిగినప్పుడు భీమా వర్తిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వీఏఏ జి.తిరుపతి, ఏఈఓ బి.విక్రమ్, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి - ఎస్సై మహ్మద్ ఫిరోజ్

**జరుగుమల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త**



సమాజంలో పెరుగుతున్న సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూనే డయల్ 100పై అవగాహన కలిగి ఉండాలని జరుగుమల్లి ఇన్‌ఛార్జి ఎస్సై మహ్మద్ ఫిరజ్ విద్యార్థులకు సూచించారు. ఏదైనా సమస్య ఎదురైనప్పుడు పోలీసులు సాయం పొందాల్సి వస్తే వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని చెప్పారు. పోలీసు శాఖఆధ్వర్యంలో బుధవారం జరుగుమల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ ఆధునిక టెక్నాలజీ సకాలంలో సెల్‌ఫోన్ వినియోగం పెరిగిపోయిందన్నారు. ప్రతి నిమిషం సెల్‌ఫోన్ లేనిది ఏ పని చేయలేకపోతున్నామని ప్రతిది కూడా సెల్‌ఫోన్‌తోనే లింకు అయి ఉండటంతో మన సెల్‌ఫోన్ నెంబరు కూడా మన బ్యాంకు అకౌంట్, పాన్ కార్డు, ఆధార్ కార్డు, పెన్షన్, పౌర సరఫరాల వినియోగానికి సంబంధించి అన్ని విధాలుగా మన సెల్‌ఫోన్ నెంబర్ అవసరం ఉంటుందన్నారు. దాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు మనకు ఏదో లేనిపోని ఆశలు చూపించి సైబర్ నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి బి.నాగేంద్ర వదన్, పాఠశాల ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయులు సీహెచ్ జయంతిబాబు, ఎల్.శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి సామాన్యుడి భద్రత తెలుగుదేశం పార్టీ బాధ్యత

**జరుగుమల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త**



ప్రతి సామాన్యుడి భద్రత తెలుగుదేశం పార్టీ బాధ్యత అందుకే ప్రతి ఒక్కరు పార్టీ నూతన సభ్యత్వ నమోదులో భాగం అవ్వాలని మండల పార్టీ అధ్యక్షులు పోకూరి రవీంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదుతో కార్యకర్తల కుటుంబ సభ్యులకు భీమా, ధీమ కల్పిస్తున్న తెలుగుదేశం పార్టీ, రూ.100 చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకుందాం. రెండు సంవత్సరాల పాటు 5 లక్షల రూపాయల ప్రమాద భీమాకు, రూ.10వేలు మట్టి ఖర్చులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని, తెలుగుదేశం పార్టీ నూతన సభ్యత్వ నమోదు, గత సభ్యత్వ రెన్యువల్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, అభిమానులు, ప్రజలు చేసుకోవాలని పోకూరి రవీంద్రబాబు సూచించారు.

## ప్రకృతి వ్యవసాయ పంటల సాగు చేయాలి

**పెద్దదోర్నాల, నవంబర్ 27, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండలంలోని చింతల, మద్రిపాలెం గ్రామాల్లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి డి.జవహర్‌లాల్ నాయక్ గ్రామంలోని మినుము, జొన్న, మిరప పంటలను సందర్శన చేసి రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. రసాయన ఎరువులను తగ్గించి ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పంటలు సాగు చేయాలని తెలిపారు. అలాగే రబీ పంటలకు ఈ పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో భాగంగా రసాయన ఎరువులకు బదులుగా ద్రవజీవామృతం వాడుకునేలా ప్రయోగాత్మకంగా రైతులకు చేపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈఓ చైతన్య కుమార్, వీఏఏ పరిపూర్ణ, వీహెచ్ఏ నీలా నాయక్, రైతులు పాల్గొన్నారు.

## వెలిగండ్లలో పారిశుధ్య పనులు ముమ్మరం

**కొనకనమిట్ల, నవంబర్ 27, ప్రభాతవార్త**



మండలంలోని వెలిగండ్ల ప్రధాన రహదారికి ఇరువైపులా సైడు కాలువల్లో పేరుకుపోయిన మురుగు చెత్తా చెదారాన్ని తొలగించే పనులు సర్పంచ్ పాతకోట వెంకటరెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి గుర్రం బాబు పర్యవేక్షణలో కూలీల ద్వారా చేపట్టారు. కాలువల్లో ఎక్కడ మురుగునీరు అక్కడే నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లేది. దీనికి తోడు దోమలు, ఈగలు వ్యాప్తి కూడా పెరిగిందని, కాలువల్లో మురుగు మట్టి తీయడం వల్ల పారిశుధ్యం మెరుగుపడుతుందని గ్రామస్తులంటున్నారు. పనులు చేయిస్తున్న సర్పంచ్, కార్యదర్శులకు ప్రజలు అభినందనలు తెలిపారు.

## చిర్రకూరపాడు పాఠశాలలో మాదిరి ఎలక్షన్ నిర్వహణ

**జరుగుమల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త**



మండల పరిధిలోని చిర్రకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 26వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో మాదిరి ఎలక్షన్ నిర్వహించడం జరిగింది. ఇందులో కేవలం విద్యార్థులే అభ్యర్థులకు పోలింగ్ సిబ్బందిగా, కాన్వాస్ చేసుకోవడం వారి మేనిఫెస్టోను విడుదల చేయడం పోలింగ్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవడం పోలింగ్ సిబ్బంది తరువాత ప్రతి తరగతి విద్యార్థులు బ్యాలెట్ల మీద ఓటు వేయడం, సీక్రెట్ బాక్సుల్లో వారి ఓట్లను వేయడం, తిరిగి వాటిని లెక్కించి అభ్యర్థుల విషయాన్ని ఫలితాలను ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమం మొత్తం జరుగుమల్లి ఎంఈఓ-1 బత్తుల నాగేంద్రవదన్, ఎంఈఓ-2 డోలా శ్రీనివాసులు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుని డి.అనురాధ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ముప్పూరి మల్లిఖార్జున, ఒరుగంటి వెంకటరమణయ్య ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయుల, ఉపాధ్యాయేతర సిబ్బంది సహకారంతో మాదిరి ఎన్నికలు జయప్రదంగా చిర్రికూరపాడు పాఠశాలలో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు తమకు వచ్చిన ఈ కొత్త అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఇటువంటి ఎలక్షన్ వచ్చినప్పుడు తమ తల్లిదండ్రులను చైతన్య పరుస్తామని భవిష్యత్తులో పౌరులుగా మారిన తర్వాత తాము కూడా ఓటు హక్కు యొక్క విలువను తెలుసుకుని ఓటును సక్రమంగా వినియోగిస్తామని అర్హులైన అభ్యర్థులను ఎన్నుకుంటామని తెలియజేశారు. అంతే కాక మండలాధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సామూహికంగా రాజ్యాంగ ప్రవేశికను ప్రతిజ్ఞ చేశారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించడం వల్ల విజయవంతమైనటువంటి ప్రజాస్వామ్య భారతదేశంను మనం చూస్తున్నామని ఎంఈఓ-2 డోలా శ్రీనివాసులు తెలియజేశారు. బత్తుల నాగేంద్రవదన్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, అతి పెద్ద రాజ్యాంగం. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి వలన స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వంతో జీవించడానికి, ప్రాథమిక హక్కులతో రక్షణ పొందడానికి వీలు కలిగిన రాజ్యాంగాన్ని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అందించారని తెలియజేశారు. ఇటువంటి మహోన్నత రాజ్యాంగం వలన భారతదేశ ప్రజాస్వామ్యం విజయవంతంగా పరిపాలించబడుతుందని విద్యార్థులు తమ హక్కులను తెలుసుకుని బాధ్యతతో మెలగాలని రాజ్యాంగ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

### నూతన ఇంటరీయల్ వర్క్స్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిశోర్‌రెడ్డి

**గిద్దలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని కొమరోలు బస్టాండు సమీపంలో నల్లగుంట్ల గ్రామానికి చెందిన చల్లా అశోక్‌రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన సాయిరాం అండ్ ఇంటీరియల్ వర్క్స్ షాపును గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణకిశోర్ రెడ్డి పూజా కార్యక్రమంలో పాల్గొని వ్యాపారం అభివృద్ధి చెంది లాభాలతో ముందుకు సాగాలని యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హిందూ సమ్మేళనం విజయవంతం చేయండి

**గిద్దలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని హైవేరోడ్డు సమీపంలోని రెడ్డి బాలకృష్ణ స్థలములో డిసెంబర్ 1వ తేదీన నిర్వహించతలపెట్టిన హిందూ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సమరసతా జిల్లా అధ్యక్షులు సూరె కృష్ణారావు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులులు కోరారు. హిందూ సమ్మేళనం కార్యక్రమ నిర్వహణకు సంబంధించి సమీక్షా సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ఐక్యత కోసం పాటుపడడం కార్యక్రమంయొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. హిందూ సమ్మేళనం కార్యక్రమంలో ప్రతిఒక్క హిందూ తప్పనిసరిగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో గిద్దలూరుపట్టణ బిజెపి అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్‌శంకర్, బ్రహ్మానంద రెడ్డి, విశ్వహిందూ పరిషతన మంత్రినాయక్, పొలంరెడ్డి బాలకృష్ణారెడ్డి, అశూలాల్ వ్యవస్థ ప్రముఖ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

### - 100 మందికి పాస్టర్లకు బట్టలు మహిళలకు చీరలు పంపిణీ

**గిద్దలూరు రూరల్, నవంబర్ 27 ప్రభాతవార్త**



గిద్దలూరులోని మెయిన్ చర్చి ఆవరణంలో తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ వార్షికోత్సవం మరియు సెమీ క్రిస్మస్ వేడుకలను వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించఆరు. తెలుగు బాప్టిస్ట్ అధ్యక్షుడు సేవారత్న డాక్టర్ పోతెపోగు జకరయ్య బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్ఆర్‌బి సంజీవరావు పాల్గొని మాట్లాడుతూ భూమిపైన సమాధానం కలుగజేసి ఆర్థిక అసమానతలు తొలగించేందుకు సమాన తుంకలుగజేసే సద్భోదనలను ఏసుక్రీస్తు అలవాట్లు చెడు వ్యసనాలతో ఏసుక్రీస్తును అంగీకరించడం వల్లనే తన జీవితం మారిపోయిందని చెడ్డ అలవాట్లు వదిలేసి అందరిలో గుర్తింపు తెచ్చుకోవడానికి అవకాశం ఇచ్చుఇందన్నారు. అధ్యక్షులు పోతిపోగు జయరయ్య బాబు మాట్లాడుతూ 1836 సంవత్సరంలో భారతదేశానికి వచ్చిన అమెరికన్ బాప్టిస్ట్ మిషనరీస్ అరాచకమైన వెనుకబడిన వార్గలైన పంచముల కోసం ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారాన్నరు. ఆర్థికంగా స్థితిమతులు కావడం కోసం చదువు నేర్పించి హాస్టల్‌ను ఏర్పాటు చేసి ఉచిత వైద్యం ఉచిత భోజనాలను, బట్టలను పంపిణీ చేసి సమాన ప్రాతిపదికన అనేక కార్యక్రమాలు చేశారని తెలిపారు. వారివల్లే పంచములుగా పిలవబడుతున్న వారు నేడు ఆర్థికంగా, సామాజికంగా సమాజంలో బట్టకట్టకలుగుతున్నారని అన్నారు. తెలుగు బాప్టిస్ట్ ఫీల్డ్ ఛైర్మన్ వెనుకబడిన మార్కాపురం డివిజన్‌లో అత్యధికంగా ఉన్న ఎస్సీలు చదువు, విద్య, వైద్యం రంగాల్లో సహాయం చేయడం వల్లే ఆర్థికంగా స్థిరపడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గ అధ్యక్షులుగా ఖమ్మం పట్టణానికి చెందిన కాకర్ల ప్రసాదు, సెక్రటరీగా కొంటెపు ప్రసన్న కుమార్; ఉపాధ్యక్షులుగా బి ప్రభాకర్; అసిస్టెంట్ సెక్రటరిగా సిహెచ్ విక్టర్ ట్రెజరర్‌గా గోన దేవదానం, అసిస్టెంట్ సెక్రటరీగా మార్కుతోపాటు 10మంది కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త గుర్రం శేఖర్, కర్నూల్ నుండి వచ్చిన విలియం, రెవబాలరాజు, యాకోబు, నంద్యాల నుండి విక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ శానిటైజర్ వర్కర్లు, వాచ్‌మెన్‌లకు ధృవపత్రాలు జారీ చేయాలి

**గిద్దలూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్కూల్ శానిటైజర్ వర్కర్లు, వాచ్‌మెన్‌లకు వారి విధులకు సంబంధించి డ్యూటీ సర్టిఫికేట్లు, జాయినింగ్ ఆర్డర్ కాపీలు జారీ చేయాలని కోరుతూ బుధవారం గిద్దలూరు మండల విద్యాశాఖాధికారి కావడి వెంకటేశ్వర్లుకు రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల కళాశ్రాల శానిటైజర్ వర్కర్స్ యూనియన్ సిఐటియుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి ఆవులయ్య మాట్లాడుతూ గిద్దలూరు మండలంలో దాదాపు 75మంది వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ శానిటైజర్ కార్మికులుగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వాచ్‌మెన్‌లుగా పనిచేస్తున్నా వారికి జాయినింగ్ ఆర్డర్ కాపీలుగానీ డ్యూటీ సర్టిఫికేట్లు కానీ లేవని వీరందరికీ జాయినింగ్ ఆర్డర్ కాపీ డ్యూటీ సర్టిఫికేట్లు జారీ చేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం నిర్వహించి చాలా పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటైజర్ వర్కర్లను తొలగించడం జరిగిందని అన్నారు. ఈ తొలగింపులు ఆగాలంటే పాఠశాలల్లో పనిచేస్తున్న శానిటైజర్ కార్మికులకు అందరికీ ఆర్డర్స్ కాపీ, డ్యూటీ సర్టిఫికేట్లు ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషతన స్కూల్‌లలో పనిచేస్తుఉన్న వాచ్‌మెన్ నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయంపై గిద్దలూరు మండల ఎంఈఓ స్పందిస్తూ పై అధికారులను సంప్రదించి అందరికీ ఆర్డర్స్ కాపీ, డ్యూటీ సర్టిఫికేట్లు ఇస్తామని అన్నారు. ప్రతి శానిటైజర్ వర్కర్ స్కూల్ వాచ్‌మెన్ ఆయా పాఠశాలల్లోని రిజిస్టర్‌లో సంతకాలు పెట్టాలని అన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎస్‌కె షాబీర, మల్లీశ్వరి, వై రాధా, జహీరా, తహరూన్; జి చంద్రపాల్, సిఐటియు నాయకులు జి ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పంట భీమా తప్పనిసరిగా చేయించుకోవాలి

**గిద్దలూరు రూరల్, నవంబర్ 27, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి ఫసల్ భీమాయోజనా పథకం క్రింద రైతులు స్వతహాగా వారే పంటభీమాకు రైతువాటా ప్రీమియం చెల్లించాలని గిద్దలూరు మండల వ్యవసాయ శాఖాధికారి విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని తంబళ్ళపల్లి గ్రామంలో బుధవారం ఆయన రైతులతో కలిసి పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించఆరు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ ఈ సీజన్‌లో ప్రకాశం జిల్లాలో శనగ, మినుము, వరి, జొన్న, మొక్కజొన్న, ఎండుమిరప, మొదలైన పంటలు పంటభీమా పథకం క్రింద వర్తిస్థాయని తెలిపారు. పంటలకు భీమా చేయదలచిన వారు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకాలు, పంట ధృవీకరణ పత్రం, బ్యాంకు అకౌంట్, ఫోన్ నెంబరు, మొదలైనవి తీసుకొని దగ్గరలోని మీ-సేవ, సిఎస్‌సి సెంటర్, బాంక్‌లు మొదలైన చోట నమోదు చేసుకోవచ్చని తెలిపారు. శనగ, జొన్న, మొక్కజొన్న, ఎండు మిరప మినుముల పంటల నమోదుకు డిసెంబర్ 15వ తేదీ నుండి 31వరకు గడువు ఉందని తెలిపారు. శనగ పంటకు ఎకరాకు రూ.368, మినుములకు రూ.103, జొన్నకి రూ.60, మొక్కజొన్నకి రూ.105, ఎండు మిరపకు రూ.525లు చెల్లించి భీమా నమోదు చేసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో రైతులు సాగు చేసిన కంది పంటను పరిశీలించారు. ప్రస్తుతం కంది పంట కళ్ళె నుండి పూత దశలో ఉందని ఈ దశలో మారుక మచ్చల పురుగు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. కావునా మొదట వేపనూనె 500మి.లీ, ఎకరాకు క్లోరిపైరిపాస్ 400మి.లీతో కలిపి పిచికారి చేయాలని సూచించారు. అనంతరం శనగ, కంది, పసుపు, మొదలైన పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలనచేసి ఆ పంటలలో వచ్చే చీడపీడలు మరియు వాటి నివారణచర్యల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సూక్ష్మనీటి యాజమాన్య శాఖ అధికారి మోహన్ కృష్ణ, వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గ్రామ వ్యవసాయ మరియు పట్టుపరిశ్రమ సహాయకులు నాగలక్ష్మీ, రఘు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రపూజలో పాల్గొన్న పిడతల ప్రవీణ్‌కుమార్ రెడ్డి

**గిద్దలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త**



గిద్దలూరు పట్టణంలోని రామకృష్ణ మఠంలో బుధవారం నిర్వహించిన రుద్రపూజ కార్యక్రమంలో గిద్దలూరు నియోజకవర్గం వైసిపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే పిడతల రాంభూపాల్ రెడ్డి తనయుడు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పిడతల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని అర్చకులు అందించిన తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. బెంగుళూరులాంటి సుదూర ప్రాంతాల నుండి భక్తులు పూజలో పాల్గొని పీఠాధిపతి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్‌ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బిఎస్ నారాయణ రెడ్డి, హనుమంతారెడ్డి, ఎం వెంకట రామిరెడ్డి, వేమారెడ్డి, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సన్నమూరు, అంకేపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది

**మద్రిపూడి, నవంబర్ 27, ప్రభాతవార్త**



మద్రిపూడి మండలంలోని సన్నమూరు, అంకేపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయాధికారి సీహెచ్ వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రైతుల పొలాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. ప్రస్తుత రబీ సీజన్ ఈ పంట నమోదు ప్రారంభం అయి ఉందని, రైతు మత సాగు చేస్తున్న పంటలను గ్రామ వ్యవసాయ సహాకుల ద్వారా ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. కంది పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడిపోగు తిరుపతమ్మ, పాలగుండ్ల భాస్కర్‌రెడ్డి ముత్తుముల వెంకటేశ్వరరెడ్డి, పి.బలరాం, పి.కిషోర్, బి.రాయుడు, సన్నమూరు నాయకులు పారుమంచాల లకులు, యర్రంశెట్టి శ్రీను, మాకా కోటేశ్వరరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి డేవిడ్, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈర్ల చిన్నబాబు, సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పంటల్లో సస్యరక్షణ చర్యలపై అవగాహన

**వెలిగండ్ల, నవంబర్ 27, ప్రభాతవార్త**



వెలిగండ్ల మండలం మొగుల్లూరు, మరపగుంట్ల గ్రామాల్లో వ్యవసాయశాఖ వారి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వ్యవసాయాధికారి రంగకృష్ణ రైతుల పొలాలను పరిశీలించి తగు సూచనలు, సలహాలు అందజేశారు. కంది, మినుము, వరి పంటలలో రైతులు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. కంది పంటలో వైరస్ తెగులు, వెర్రి తెగులు రాకుండా ముందు జాగ్రత్తగా వేపనూనె, సల్ఫర్ పిచికారి గురించి తెలిపారు. ప్రస్తుతం రబీ సీజన్‌లో రైతులు సాగు చేసిన రబీ పంటలు ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, పల్నాటి బాలకోటిరెడ్డి, పల్నాటి పెద్ద కోటయ్య, ఏఈఓ భాగ్యలక్ష్మి, వీఏఏ ఈశ్వర్, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

### విత్తన శుద్ధి చేసుకోవాలి - వ్యవసాయాధికారి జి .రమేష్‌బాబు

**మద్దిపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



రైతులు సాగు చేసే పంటలు విత్తన శుద్ధి చేసుకోవాలని వ్యవసాయాధికారి జి.రమేష్ బాబు తెలిపారు. బుధవారం మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం రాచవారి పాలెం, కీర్తిపాడు గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా రాయితీతో శనగ విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలోని శనగ పంట వేయు రైతులు రైతు సేవా కేంద్రం నందు రిజిస్ట్రేషన్, రైతు కట్టాల్సిన నగదును జమ చేసిన ఎడల మీకు రైతు సేవా కేంద్రంలో విత్తనాలు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. రైతు సోదరులు విత్తన శుద్ధి ట్రైకో డెర్మా విరిడి ఒక కేజీ విత్తనానికి 8 గ్రాములు చొప్పున విత్తన శుద్ధి చేసిన యెడల వెండి తెగులును నివారించవచ్చని తెలిపారు. విత్తన శుద్ధి చేయు రైతులు వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించిన యెడల ట్రైకోడెర్మా విరిడి సప్లై చేయనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## సైబర్ నేరాలపై అవగాహన సదస్స

**మద్రిపూడి, నవంబర్ 27, ప్రభాతవార్త**

సమాజంలో రోజురోజుకు పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై టి.రమేష్‌బాబు విద్యార్థులకు సూచించారు. బుధవారం స్థానిక గీతాంజలి స్కూల్లో సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హాజరై మాట్లాడారు. విద్యార్థులు విజ్ఞానంతో పాటు జరుగుతున్న నేరాలు, ఘోరాలు పట్ల జాగ్రత్తతో కూడిన అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థి దశలో విద్యార్థులు డ్రగ్స్ అలవాటు చేసుకుని భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయుల వద్ద విద్యార్థి జీవితం ఎక్కువగా గడుస్తుందని, విద్యార్థులు గురువులను గౌవించి మంచి విద్యాబుద్ధులు పొందాలన్నారు. సుగుణం మంచి ప్రవర్తన క్రమశిక్షణ విద్యార్థుల ఆభరణం లాంటివని విద్యార్థి జీవితం ప్రాముఖ్యతను వివరించారు.



## విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆహ్వానం



**మార్కాపురం, నవంబర్ 27, ప్రభాతవార్త**
సీనియర్ రాజకీయ ప్రముఖులు కందుల ఓబుల్‌రెడ్డి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబును ఆహ్వానించినట్లు కందుల ఓబుల్‌రెడ్డి మల్టీ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్ కందుల గౌతమ్ నాగిరెడ్డి తెలిపారు. కందుల ఓబుల్ రెడ్డి గుండ్లకమ్మ ప్రాజెక్టులో ఏర్పాటు చేయనున్న విగ్రహావిష్కరణ ముహూర్తం గురించి సీఎం క్యాంపు కార్యాలయంలో మంత్రి లోకేష్‌తో చర్చించినట్లు గౌతం తెలిపారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి తో కలిసి లోకేష్‌కు ఆహ్వానం పలికినట్లు తెలిపారు.

## కిట్స్ కళాశాలలో ప్లాంట్ ఫర్ మదర్ కార్యక్రమం



**మార్కాపురం, నవంబర్ 27, ప్రభాతవార్త**
కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో బుధవారం ప్లాంట్‌ఫర్ మదర్ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల కార్యదర్శి అన్న కృష్ణ చైతన్య అతిధిగా హాజరై మొక్కలను నాటి విద్యార్థులలో ప్లాంటేషన్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెద్దారవీడు పోలీసు స్టేషన్ ఆవరణలో కూడా మొక్కలను నాటారు. ఎన్ఎస్ఎస్ అధికారి పీవీ అనిల్ కుమార్, ప్రిన్సిపాల్ వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఎం.రంగనాయకులు, పెద్దారవీడు ఎస్సై పి.అనిల్ కుమార్, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## జాగ్రత్తే పంటలకు శ్రీరామరక్ష



**మార్కాపురం, నవంబర్ 27, ప్రభాతవార్త**
పంటలకు పట్టిన చీడ నివారణకు అధికారుల సూచనలు తప్పక పాటించాలని జాగ్రత్తే పంటలకు శ్రీరామరక్ష అని మండల వ్యవసాయాధికారి దేవిరెడ్డి శ్రీనివాసులురెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని కొత్తపల్లి వీడుపూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కంది, అలసంద, మిరప పంటలను ఆయన పరిశీలించారు. క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా కంది, అలసంద, పంటల యందు మారుకా మచ్చల పురుగును గమణించి రైతులకు పలు సూచనలు చేశారు. ఉధృతిని బట్టి నివారణకు ఒక ఎకరానికి క్లోరో పైరిపాస్ 50 శాతం ఇమామెక్టిన్ బెంజోయేట్ 100 గ్రాములు లేదా ఫ్లూబెండా మైడ్ 50 ఎంఎల్ వేప నూనె 300 ఎంఎల్‌తో కలిపి పిచికారి చేసుకోవడం ద్వారా వాటి ఉధృతి తగ్గుతుందన్నారు. తెగుళ్ళ గురించి తెలియజేసి వాటి నివారణ చర్యలు గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి, ఇడుపురు రైతు సేవా కేంద్రం సిబ్బంది సంధ్య, సాయిరామ్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలకు వ్యతిరేకంగా అందరూ నడుం బిగించండి



**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**
బాల్య వివాహాలు నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలనిసంతనూతలపాడు ఎంపీడీఓ డి.సురేష్‌బాబు, ఎంఈఓ డి.వెంకారెడ్డి తమతమ ప్రసంగాల్లో కోరారు. బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు హైస్కూల్లో బుధవారం మండల ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాలను ఐసీఈఎస్ సూపర్‌వైజర్లు పి.నాగలక్ష్మీ, జి.పద్మావతిలు పర్యవేక్షించారు. ప్రతి ఒక్కరూ బాల్యవివాహాలను ప్రోత్సహించవద్దని వారు సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై ఎంపీడీఓ సురేష్ బాబు, ఎంఈఓ వెంకారెడ్డిలు వివరించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా తల్లిదండ్రులను విద్యార్థులు చైతన్య పరచాలన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ఇన్‌ఛార్జీ హెచ్ఎం ఉమామహేశ్వరి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అన్నదాన కార్యక్రమం




**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**
సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధవారం 27వ వారం ఎన్నారై వంకాయలపాటి దృవ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక సేవ సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 250 మందికి పైగా అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమం ఎన్నారై ట్రస్టు ఫౌండర్ పాతూరి సంపత్, ట్రస్టు చైర్మన్ సెనగల వెంకటరమణ పర్యవేక్షణలో ట్రస్టు గౌరవ అధ్యక్షురాలు షేక్ హసీనా బేగం సూచనలతో జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప చారిటబుల్ ట్రస్టు వైస్ చైర్మన్ పావులూరి నారాయణస్వామి చౌదరి, జాయింట్ సెక్రటరీ కంకణం పాటి వెంకటేశ్వర్లు, సభ్యులు కొప్పోలు శ్రీనివాసరావు, శీలం మల్లారెడ్డి, రాంకూరి జార్జ్, కూరపాటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్లు, తివాచీలు పంపిణీ



**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**
సంతనూతలపాడు మండలం పేర్నమిట్టలో గల కుమ్మరిపాలెం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం సాయంత్రం జరిగిన బాల్య వివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పేర్నమిట్ట మాజీ ఉప సర్పంచ్, టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివారావు ఆధ్వర్యంలో 13 అంగన్‌వాడీ కేంద్రాలకు వాటర్ క్యాన్లు, తివాచీలను స్వచ్ఛంగా అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ కే.మాధురి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమానికి పేర్నమిట్ట ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జి.రమ అధ్యక్షత వహించారు. పేర్నమిట్ట పరిధిలోని సరలా దేవి నగర్, కమ్మపాలెం, దామచర్ల కాలనీలకు మరొక మూడు అంగన్‌వాడీ కొత్త కేంద్రాలను ఏర్పాటు చేయాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ మాధురిని టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు, తన్నీరు వెంకటేశ్వర్లు బత్తుల శ్రీనివాసరావు, మట్టిగుంట చిరంజీవి, కైలా వెంకటరావులు ఈ సందర్భంగా కోరారు. పేర్నమిట్టలో అంగన్‌వాడీ కేంద్ర భవనాలకు స్థలాలను మంజూరు చేయిస్తామని వాటికొత్త భవనాలను నిర్మింపచేయాలని టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు జిల్లా పీడీ మాధురిని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాలు అభ్యున్నతికి తనవంతుగా కృషి చేస్తానని టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావు తన ప్రసంగంలో తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు అభివృద్ధికి తాను తప్పక కృషి చేయనున్నట్లు కరిచేటి శ్రీనివాసరావు వెల్లడించారు. ఆరు సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు యువతీ, యువకులు తప్పక విద్యనభ్యసించాలని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ మాధుని తన ప్రసంగాల్లో వెల్లడించారు. 18 సంవత్సరాల లోపు గల మహిళలకు ఎట్టి పరిస్థితుల్లోనూ వివాహాలు చేయవద్దని పీడీ పేర్కొన్నారు. దాత టీడీపీ నాయకులు కరిచేటి శ్రీనివాసరావును జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ పీడీ మాధురి, సీడీపీఓ ఫణిరాజ్ కుమారి, సూపర్‌వైజర్ రమ, ఐటీసీ పత్రం జిల్లా కోఆర్డినేటర్ వెంకటలక్ష్మీ తదితరులు సత్కరించారు. 13మంది గర్భవతులకు శ్రీమంతాలు నిర్వహించారు. కుమ్మరిపాలెం, శాంతినగర్ పేర్నమిట్ట 5 నెంబర్ అంగన్‌వాడీ కేంద్రాలకు తమ్మవరపు రమణమ్మ, దేవీలు స్టీల్ గ్లాస్‌లను పంపిణీ చేశారు. సూపర్‌వైజర్ రమ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తన్నీరు వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, బత్తుల శ్రీనివాసరావు, కైలా వెంకటరావు, మట్టికుంట చిరంజీవి, అంగన్‌వాడీ, సచివాలయం, ఆరోగ్య శాఖ సిబ్బంది, తల్లులు చిన్నారులు పాల్గొన్నారు. కుమ్మరిపాలెం శాంతినగర్, పేర్నమిట్ట 5వ నెంబర్ అంగన్‌వాడీ కేంద్రంల ఆధ్వర్యంలో బాల్య వివాహాల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్ధాలపై పలువురు ఈ సందర్భంగా తల్లులకు వివరించారు.

## రాచర్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన సిఐ రామకోటయ్య



**రాచర్ల, నవంబర్ 27 ప్రభాతవార్త**
గిద్దలూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జె రామకోటయ్య బుధవారం రాచర్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేవారు. ముందుగా స్టేషన్‌లో కేసుల వివరాలు, స్థానిక ఎస్సై పి కోటేశ్వరరావును అడిగి తెలుసుకున్నారు. కేసులు ఏవైనా పెండింగ్‌లో ఉన్నాయా అని అందుకుగల కారణాలు ఏమిటి అని ఆరాతీశారు. రికార్డుల్లో కేసులు ఏమీ పెండింగ్‌లో లేకపోవడంతో ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రికార్డులు కేసులు రిజిస్టర్లు అన్నీ సరిగ్గా ఉండేలా చూసుకోవాలని సూచించారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరుగకుండా చూసుకోవాలని బాధితులపట్ల బాధ్యతగా వ్యవహరించాలని విధుల్లో నిర్లక్ష్యం వహించరాదని సిబ్బందికి తెలిపారు. స్టేషన్ పరిసరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పోలీస్ సిబ్బంది ప్రజలకు జవాబుదారీతనంగా ఉండాలని వారి నఉండి ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలని అన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి



**సింగరాయకొండ, నవంబర్ 27, ప్రభాతవార్త**
ప్రతి ఒక్కరు బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేయాలని ఎంపీడీఓ డి.జయమణి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ వ్యాప్తంగా బాల్య వివాహాలు నిర్మూలన కొరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో బాల్య వివాహాలు నిర్మూలన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా మండలం లోని స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ప్రాజెక్టు వారి ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ జయమణి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలికలు అన్ని రంగాల్లో ముందున్నారని బాల్య వివాహాలు నిర్మూలించవలసిన బాధ్యత మీ చేతుల్లోనే ఉందని అన్నారు. బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలకు విద్యాపరమైన అవకాశాలు ఎన్నో ఉన్నాయని మధ్యలోనే బడి మాని వేయకుండా ఉన్నత చదువులు చదివి మంచి స్థాయికి వెళ్లి కుటుంబంతో పాటుగా దేశానికి భరోసా ఇవ్వాలని తెలియజేశారు. ఫోక్సో చట్టం గురించి వివరిస్తూ 18 సంవత్సరాల లోపు బాలికలు మరియు 21 సంవత్సరాలలోపు బాలుర వివాహం చేసుకుంటే చట్ట ప్రకారం చెకకల్లదని అలా జరిగిన వివాహం బాల్య వివాహంగా పరిగణించబడుతుందని నేరం రుజువైతే వివాహ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి జైలు శిక్ష ఉంటుందని తెలియజేశారు. అనంతరంర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కె.శ్రీనివాసులు ,డిప్యూటీతహశీల్దార్ ముస్తాక్, అంగన్వాడీసూపర్‌వైజర్ రిజ్వానాహైకోర్టు జూనియర్‌న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయులుమహాలక్ష్మి, అంగన్వాడీసిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు రాంబాబుకు సత్కారం



**సింగరాయకొండ, నవంబర్ 27, ప్రభాతవార్త**
రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత అర్రిబోయిన రాంబాబును మైనార్టీ నాయకులు షేక్ సలీంభాష ,మల్లికార్జుననగర్ వాసులు, విద్యార్థుల సమక్షంలో ఘనంగా సత్కరించారు. బుధవారం పాత సింగరాయకొండ మల్లికార్జున నగర్ ప్రాథమిక పాఠశాలలో సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సలీంభాష మాట్లాడుతూ మల్లికార్జుననగర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు తనకు మంచి అవినాభావ సంబంధం ఉందని ఈ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుడు రాంబాబును రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల అభివృద్ధికి తమవంతు కృషి అందిస్తాననిఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్‌న్యాయవాది పంతగాని వెంకటేశ్వర్లు, విద్యారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నేటి నుండి రబీ ఈ పంట నమోదు



**దొనకొండ, నవంబర్ 27, ప్రభాతవార్త**
రబీ సీజన్‌లో సాగు చేసిన పంటలకి ఈ నెల 28 నుండి ఈ పంట నమోదు చేయబోతున్నట్లు మండల వ్యవసాయాధికారి ఎన్.లక్ష్మీనారాయణ తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పంట నమోదు మొబైల్ యాప్ నేటి నుండి పనిచేస్తుందని పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కొచెర్ల కోట రైతు సేవా కేంద్రం రైతులతో మాట్లాడుతూ వివరాలు తెలియజేశారు. వరి, మొక్కజొన్న, మినుములు ,పప్పుశనగ, ఎండుమిరప సాగు చేసిన వారు తప్పకుండా నమోదు చేయించు కోవాలని, వ్యవసాయ సిబ్బందికి రైతులు తాము సాగు చేసిన పంట సర్వే నెంబర్ల వివరాలతో దరఖాస్తు అందజేసినట్లయితే వారు సంబంధిత రెవెన్యూ సిబ్బందితో కలిసి పొలాలన్నీ సందర్శించి నమోదు చేస్తారన్నారు. పంట భీమా కొరకు సమీపంలోని మీ సేవా కేంద్రాలలో ప్రీమియం చెల్లించాలని కోరారు. అనంతరం బసిరెడ్డిపల్లి గ్రామంలో వ్యవసాయ సహాయకుని పర్యవేక్షణలో గొంగటి లక్ష్మీరెడ్డి సాగు చేస్తున్న నూతన వరి రకం బిపిటి 308 పొలాన్ని సందర్శించారు. బిపిటి 5204 కంటే వెన్ను పొడవుగా ఉండి గింజలు కూడా ఎక్కువగా ఉన్నట్లు గుర్తించామని చెప్పారు. దిగుబడి ఎక్కువగా రావచ్చుని, బియ్యం నాణ్యం ఉండొచ్చని రైతు ఆశాభావం వ్యక్తం చేశారు. పంట కొత తర్వాత సిద్దా యపాలెంలో కంది, మిరప పంటల్ని పరిశీలించి కొమ్మ తెగులు, మారుకా మచ్చల పురుగుల నివారణ చర్యల్ని రైతులకి తెలియజేశారు. ఆయా గ్రామాల రైతులు, గ్రామ వ్యవసాయ సహాయకులు ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాల్య వివాహరహిత భారత్





**దొనకొండ, నవంబర్ 27, ప్రభాతవార్త**
దొనకొండ మండలం జడ్పీహెచ్ స్కూల్‌లో 8,9,10 వ తరగతి విద్యార్థులకు బుధవారం ప్రాజెక్ట్ అధికారి సిహెచ్ భారతి ఆధ్వర్యంలో బాల్యవివాహరహిత భారత్ గురించి అవగాహన కల్పించారు. సిడిపిఓ భారతి విద్యార్థులకు ఆడపిల్లల వయస్సు 18 సంవత్సరాలు, మగ పిల్లలకు 21 సంవత్సరంలు తర్వాతనే వివాహం చేసుకోవాలి. అలా వివాహం చేసుకోవడం వలన ఆరోగ్యం బాగుంటుంది. ఆడపిల్లలకు 18 సంవత్సరాలలోపు వివాహం చేసిన యెడల రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానాను విధిస్తారు. అంతే కాకుండా తల్లిదండ్రులకు, వివాహం ప్రోత్సహించిన వారికి శిక్షపడుతుంది. వివాహం చేసుకున్న యెడలసామాజిక నష్టాలు, ఆరోగ్య సమస్యలు, కుటుంబ నష్టాలుఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ ఐ.సాంబశివరావు, హెచ్ఎంవివి రామాంజనేయులు, సూపర్‌వైజర్ సిహెచ్. సుభాషిణి, హెల్త్ సూపర్‌వైజర్ ప్రభావతి, మండలంలోని అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు. స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో పేదలకు కుట్టు మిషన్‌లు పంపిణీ



**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**
వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వీ205ఏ జిల్లాకు సంబంధించిన కార్యక్రమంలో భాగంగా సంతనూతలపాడు వాసవి క్లబ్, వాసవి మహిళా క్లబ్ తరుపున ఇరువురు మహిళలకు పారిశ్రామిక వేత్త, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోశాధికారి శిద్దా సూర్యప్రకాష్‌రావు ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు కొణిచేటి సురేష్, గార్లపాటి బ్రహ్మానందంలు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఒంగోలులోని సిద్దాస్ పిరమిడ్ ద్యాన కేంద్రంలో ఈ కుట్టు మిషన్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ పేర్ల సత్యనారాయణ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. జిల్లాలో ఇంటర్నేషనల్ క్లబ్ వాళ్ళు ఇచ్చిన టాస్కులు పూర్తి చేసిన 37 క్లబ్‌లకు ఈ కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. సంతనూతలపాడుకు చెందిన కారంశెట్టి సుభాషిణి, షేక్ రసూల్ బిలకు కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జిల్లా ప్రతినిధులు వేమూరి నాగేంద్ర ప్రసాద్‌రావు, గ్రంధి లక్ష్మీ ప్రసాదరావులు వాసవి క్లబ్ అధ్యక్షులు వేమూరి వెంకట శేషారావు, సెక్రటరీ చలువాది చంద్రావతి, సెక్రటరీ శిఘాకొల్లి జయశ్రీ, కోశాధికారి ఎన్‌శ్రీ లక్ష్మీ, జిల్లా ఆర్యవైశ్య సంఘం జాయింట్ సెక్రటరీ చక్కా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

### చెంచు గిరిజన గూడెంలను పరిశీలించిన డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ టి.వసుంధర



**యర్రగొండపాలెం, నవంబర్27, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గంలోని మారుముల అటవీ ప్రాంతంలోని అంకమ్మ గూడెంను బుధవారం అమె పర్యటించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ వెంకటాద్రి పాలెం పంచాయితీలోని అంకమ్మ గూడెం చెంచులకు, మహిళలకు అవసరమైన ఋణాలు తీసుకోవడానికి తమ సిబ్బంది సహాకారం తీసుకోవాలని అమె సూచించారు. మహిళలతో మరియు బాలికలతో జండర్ కు సంబందించిన అవగాహన కార్యక్రమం నిర్వహించి జండర్ ప్రతిజ్ఞ చేయించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌డి ఎపియం ఆదిశేషు, చెంచు సిసి మోహన్ పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**మద్దిపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**
మండలంలోని ఇనమనమెల్లూరు ఫీడర్లో కొత్త వీసీబీ ఏర్పాటు, మరమ్మత్తుల కారణంగా గురువారం విద్యుత్‌సరఫరా పలు గ్రామాల్లో నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ చెన్నారెడ్డి తెలిపారు. బసవన్నపాలెం, నందిపాడు, ఇనమనమెల్లూరు, సీతారాంపురం దొడ్డవరప్పాడు, పెద్దకొత్తపల్లి, నేలటూరు, గురువారెడ్డిపాలెం, మారెళ్ళ కుంటపాలెం, నర్సాయిపాలెం, మద్దిపాడు, వెల్లంపల్లి, కొలచనకోట, గుండ్లాపల్లి, బూరేపల్లి, నాగన్నపాలెం, రాచవారిపాలెం, గార్లపాడు, ఘడియపూడి, గాజులపాలెం, కీర్తిపాడు, సంతనూతలపాడు మండలంలోని రుద్రవరం గ్రామాలకు ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ తెలిపారు. వినియోగదారులు గమణించి సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

### అయ్యప్ప స్వామి పడి భజన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్



**సంతనూతలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**
ఒంగోలులోని మంగమూరు రోడ్డు, మర్రిచెట్టు సమీపంలోఅయ్యప్ప స్వాములు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి పడిభజన వేడుకల్లో సంతనూతలపాడు శాసన సభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ పాల్గొన్నారు. అయ్యప్ప స్వామిపడి భజన నిర్వాహకులు ఎమ్మెల్యే విజయ్‌కుమార్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓబుల్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, బడే సాహెబ్, తూమాటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే వచ్చి కలుస్తామని చెప్పండి

### - సిఐ రామకోటయ్య



**రాచర్ల, నవంబర్ 27 ప్రభాతవార్త**
ఎవరైనా మనకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మన సమాచారం కావాలని కోరితే ఫోన్‌ల ద్వారా చెప్పకుండా మీరు ఎక్కడున్నారో చెప్పండి వ్యక్తిగతంగా వచ్చి కలుస్తామని సమాధానం చెప్పాలని గద్దలూరు రూరల్ సిఐ రామకోటయ్య విద్యార్థులకు తెలిపారు. రాచర్ల ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో బుధవారం ఆయన సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భ:గా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ సులభ సంపాదన కొరకు కొందరు వ్యక్తులు సైబర్ నేరాలను ఎంచుకున్నారని వాటి ద్వారా ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని అన్నారు. సైబర్ నేరగాళ్ళు అమాయక ప్రజల సెల్ నెంబర్ ఆధార్ నెంబర్లను సేకరించుకొని వారికి ఫోన్‌లు చేసి మీ ఖాతాలకు మీ నంబర్లు, లింక్ కాలేదని ఏదో ఒక విషయం మిమ్మల్ని నమ్మించడానికి మీకు చెప్పి మీ ద్వారా మీ సమాచారాన్ని తెలుసుకొని మీ సొమ్మును కాజేస్తున్నారని అన్నారు. నష్టం జరిగిన తర్వాత కానీ తకు నష్టం జరిగిందని మీకు తెలుస్తుందని ఆ సైబర్‌గాళ్ళకు మీరు మీ సమాచారం చెప్పడం వల్లమీ ఖాతాల్లోని సొమ్మును వారు ఈజీగా కొట్టేస్తున్నారు అన్నారు. అలాంటి వారి పట్ల చాలా అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి పరిస్థితుల్లో సమాచారం అడిగినా తెలియని వ్యక్తులకు ఇవ్వవద్దన్నారు. అదేవిధంగా తెలిసితెలియని వయసులో పిల్లలు వాహనాలు నడపడానికి ఆసక్తి చూపిస్తున్నారని ఇద్దరు, ముగ్గురు వాహనంపై ఎక్కి మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి అవి కంట్రోల్ కాక ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని అలాంటి విషయాల్లో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. మహిళలు బాలికలపై దాడులు, అఘాయిత్యాలు, బలాత్కారాలు, బాల్య వివాహాలు, ఇలాంటి విషయాల్లో కూడా మహిళలు, బాలికలు జాగ్రత్తగా ఉండాలని ఇలాంటి సమస్యలు ఎదురైతే వెంటనే 100కు డయల్ చేస్తే పోలీసులు వచ్చి మీకు రక్షణ కల్పిస్తారని తెలిపారు. మహిళల రక్షణకు ప్రత్యేక చట్టాలు వచ్చాయని ఆ చట్టాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ర్యాగింగ్‌లు, ఈవ్‌టీజింగ్‌లు, ఇలాంటి కార్యక్రమాలకు విద్యార్థులు పూనుకోవద్దని అదేవిధంగా గంజాయి, డ్రగ్స్, మత్తుపదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. గంజాయి జూదం, మట్కా, కోడిపందాలు, ఇలాంటివి కార్యక్రమాలకు ఎవరు కూడా పాల్పడవద్దని సహకరించవద్దని ప్రజలు వీటిని వ్యతిరేకించాలని అన్నారు. అసాంఘీక కార్యక్రమాలకు ఎవరైనా పాల్పడినా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. శాంతియుత వాతావరణానికి పోలీసులకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాచర్ల ఎస్సై పి కోటేశ్వరరావు, ఏఎస్సై వై ఆదిశేషయ్య, పాఠశాల ప్రిన్సిపల్ జి సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## పండించే పంటలను ఈ - క్రాప్ చేయించుకోవాలి



**రాచర్ల, నవంబర్ 27 ప్రభాతవార్త**
రైతులు పండించే పంటలను ఈ - క్రాప్ చేయించుకోవాలని మండల వ్యవసాయ శాఖాధికారి షేక్ అబ్దుల్ రఫిక్ అన్నారు. మండలంలోని ఆరవీటికోట, గంగంపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ షేక్ అబ్దుల్ రఫిక్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సూచనలు, సలహాలు తెలుసుకొని వాటి ద్వారా తమ పంటల సాగుబడి చేసుకోవాలన్నారు. రబీ సీజన్‌లో రైతులు పండించే పంటలకు ఈ క్రాప్ చేయించుకుంటే వారు తమ పంటలు నష్టానికి గురైతే ఇన్సూరెన్స్ లభిస్తుందని అన్నారు. కాబట్టి ప్రతి రైతు తాము పండించే పంటలకు సంబంధించి ఈ క్రాప్ చేసుకోవాలని సూచించారు. రైతులు తమ పంటలకు సంబంధించి దరఖాస్తు చేసుకుంటే వ్యవసాయ శాఖ అధికారులు తమ పొలాల దగ్గరకు వచ్చి పంటలు నమోదు చేస్తారని అన్నారు. రైతులకు సంబంధించి వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాయితీపై వివిధ రకాల పథకాలు అమలవుతున్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఆయన కంది, మినుము, వరి తదితర పంటలను పరిశీలించి కొన్ని పంటలు తెగుళ్ళకు గురవుతున్నాయని వాటి నివారణకు అవసరమైన మందులను వాడి తెగుళ్ళను నివారించుకోవాలని అన్నారు. అధిక మోతాదులో రసాయన మందులు వాడితే పంటలు దెబ్బ తింటాయి అన్నారు. రైతులు పంటల మార్పిడిపై దృష్టిసారించాలని పంట మార్పిడి వలన రైతులకు మేలు కలుగుతుందని తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు కూడా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ గ్రామ సహాయకులు పి లక్ష్మీ, ఎన్ మధుశంకర్ తదితరులు పాల్గొన్నారు.

### వనభోజన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిశోర్ రెడ్డి



**గిద్దలూరు, నవంబర్ 27 ప్రభాతవార్త**
గిద్దలూరు పట్టణంలోని ఎస్టీ బాలికల వసతి గృహ ప్రాంగాణంలో కార్తీక మాసం సందర్భంగా ఉపాధ్యాయ సిబ్బంది బుధవారం కార్తీక వనభోజన కార్యక్రమానికి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి, గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వసతిగృహ ఉపాధ్యా సిబ్బంది కార్యక్రమానికి ముఖ్య అథిధులుగా పాల్గొన్నవారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వసతిగృహాల్లోని విద్యార్థులు విద్యలోరాణించి తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్తీక వనభోజనాలు విద్యార్థినీలకు ఆహ్లాదాన్ని కలిగిస్తాయని విద్యార్థులను వనభోజనాలకు తీసుకురావడంపట్ల వసతిగృహా ఉపాద్యాయులనువారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి బాలికల వసతిగృహం సంక్షేమాధికారిణి, ఉపాద్యాయులు, విదార్థినీలు తదితరులు పాల్గొన్నారు.


## బ్యాంక్ లింకేజీ కొత్తరుణాలు అవసరాల మేరకు ఇప్పించాలి

### - ప్రాజెక్టు డైరెక్టర్ టి.వసుంధర



**యర్రగొండపాలెం, నవంబర్27, ప్రభాతవార్త**
యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో బుదవారం అంబేడ్కర్ ఆడిటోరియంలో గ్రామ సంఘల ఆసిసెంట్ వారితో రివ్యూ మిటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి క్లస్టర్ ఏరియా కో ఆర్డినేటర్ డి.దానం అధ్యక్షత నిర్వాహించారు. అనంతరం విఓఏల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ప్రాజెక్టు డైరెక్టర్ టి.వసుంధర హజరైనారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ సిఐఎప్, విఆర్‌యప్, స్త్రీనిధి, ఉన్నతి, హెచ్‌డిఐయప్ రికవరీలు డిమాండ్ ప్రకారం చెల్లించాలని, ఉమెన్‌లెడ్ ఎంటర్ ప్రైజెస్ టార్గెట్ ప్రకారం ఇప్పించాలని బ్యాంక్ లింకేజీ కొత్త రుణాలు అవసరాల మేరకు ఇప్పించి ఆసెట్స్ గ్రౌండిగ్ చేయాలని అమె తెలిపారు. హెచ్‌డి ఎపియం ఆదిశేష్ మాట్లాడుతూ ఈనెల జరిగే జండర్ కార్యక్రమాలు ప్రతి విఓలో నిర్వహించి ఆన్‌లైన్‌లో ఎంటర్ చేయాలని ఆయన తెలిపారు. ఐబిట్రైనర్ విజయలక్ష్మి లోకోస్ లో సంఘాలు విఓల ప్రొఫైల్ ఎంటర్ చేసే విదానం మొబైల్ బుక్కీపింగ్ సంఘాల గ్రేడింగ్ వచ్చే విధానం శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపియం శ్రీనివాసరావు, యల్‌సి వెంకిరెడ్డి, స్త్రీనిధి మేనేజర్ వీరారెడ్డి, సిసిలు అకౌంటెంట్ ఐదు మండలాల విఓఏలు పాల్గొన్నారు.

## లేబర్ బడ్జెట్‌పై గ్రామసభ



**మద్దిపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**
మద్దిపాడు గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం 2025-26 ఫైనాన్షియల్ ఇయర్ కి సంబంధించి లేబర్ బడ్జెట్ తయారు చేయు నిమిత్తం ప్లానింగ్ గ్రామసభనిర్వహించడం జరిగింది. సభ నిర్వహన కు ముందు విలేజ్ మ్యాప్, రిసోర్సు మ్యాప్, సీజనల్ మ్యాప్‌లు తయారు చేసి బడ్జెట్ తయారు చేసే విధానం గ్రామస్తులుకు ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది తెలియ జేయడం జరిగింది. తర్వాత సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించడం జరిగింది. సభకు ముఖ్య అతిధిగా ఒంగోలు క్లస్టర్ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట స్వామి మాట్లాడుతూ గ్రామంలో జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు పనికి వచ్చే విధంగా అవగాహన కల్పించి, ఈ సంవత్సరం మద్దిపాడు గ్రామానికి కేటాయించిన 50వేల పని దినాలకు గుర్తించిన పనులు చేయించుటకు ప్రణాళికలు తయారు చేసుకోవాల్సిందిగా సిబ్బందికి గ్రామ సభలో తెలియజేశారు. ఎక్కువ పని దినాలు చేస్తేనే గ్రామాల అభివృద్ధికి అవసరమైన మెటీరియల్ కంపోనెంట్ ఫండ్స్, అదేవిధంగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పథకంలో ప్రతి ఇంటికి సోక్ పిట్స్, ప్రతి ప్రభుత్వ బిల్డింగ్ దగ్గర రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ ఏర్పాటుకు సంబంధించి ప్రతి పాదనలు జిల్లా కార్యాలయానికి ఆమోదం కోసం పంపాల్సిందిగా తెలియజేశారు. ఈ సమావేశంలో ఏపీవో ధనుంజయ వర్మ, ఏపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన దద్దాల

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**



తాడేపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో ప్రస్తుత పార్టీ పరిస్థితులపై పలు అంశాలను చర్చించారు. పార్టీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్ని విధాలుగా అండగా ఉంటానని, పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. సూపర్‌సిక్స్ పథకాలు అమలు హామీలు, కూటమి ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను, అరాచకాలను ప్రశ్నిస్తూ ప్రజలకు వివరించాలని తెలిపారని ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణయాదవ్ జరిగిన సంభాషణను వివరించారు.

## ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించండి బహుమతులు పొందండి

- డీఎం సయానా బేగం

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**




కనిగిరి డిపో పరిధిలోని పామూరు, సీఎస్‌పురం రూట్‌లలో ప్రయాణం చేసిన ప్రయాణికులకు ఏర్పాటు చేసిన లక్కీ డీప్‌ను బుధవారం ప్రయాణికుల సమక్షంలో లక్కీ డీప్ తీయడం జరిగింది. ఈ లక్కీ డీప్‌లో గెలుపొందిన ప్రయాణికులకు వారికి ఫోన్ చేసి ఈ గిఫ్ట్ ఇవ్వడం జరుగుతుందని డిపో మేనేజర్ సయానా బేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామూరు, సీఎస్‌పురం రూట్ బస్సులలో ప్రయాణం చేసిన ప్రయాణికులు టికెట్ వెనుకవైపు మీ సెల్ నెంబరు అడ్రస్ వ్రాసి బస్సులో అమిర్చిన గిఫ్ట్ బాక్సులో వేసినట్లయితే ప్రతి 15 రోజులకు ఒక సారి కనిగిరి డిపోలో లక్కీ డీప్ తీయబడుతుందని తెలిపారు. ఈ లక్కీ డీప్‌లో గెలుపొందిన వారికి ఆకర్షణమైన బహుమతి సీఎంఆర్ జ్యూయలరీ ఒంగోలు వారిచే అందించబడుతుందని తెలిపారు. కావున ఈ చక్కటి సదావకాశాన్ని ఉపయోగించుకుని ఏపీఎస్‌ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏవీ రమణమ్మ, ఏడీసీలు, డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమంపై అవగాహన

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**




బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారంలో భాగంగా రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కనిగిరి మండల న్యాయ సేవాదికార సంస్థ చైర్మన్, న్యాయమూర్తి కే.భరత్ చంద్ర నేతృత్వంలో కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ సమీకృత బాలికల వసతి గృహంలో బాల్య వివాహ రహిత భారతదేశం కోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ భారతదేశంలో బాల్య వివాహాలను అంతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక సాహసోపేతమైన అడుగు ముందుకు వేసిందని అన్నారు. బాల్య వివాహాలను నిర్మూలించేందుకు బాల్ వివాహ్ ముక్త్ భారత్ ప్రచారాన్ని ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా బాలల బంగారు భవిష్యత్ కొరకు శ్రీకారం చుట్టిన బంగారు బాల్యంపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలకు ముగింపు పలికి బాల్య వివాహ రహిత భారతదేశం, బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్, బాల్య వివాహ రహిత ప్రకాశంను నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. అనంతరం బాల్య వివాహ రహిత భారతదేశం కోసం బాల్య వివాహాలకు ముగింపు పలుకుతాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాల నారాయణ, వసతి గృహ సంక్షేమ అధికారి చంద్రకుమారి, జయంతి, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు, న్యాయసేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరి పట్టణంలో దోమల నివారణకు ఫాగింగ్ కార్యక్రమం

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**



దోమలు లేని పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్ తెలిపారు. బుధవారం కనిగిరి పట్టణంలోని పాతూరు ఎస్సీపాలెం, తదితర ప్రాంతాల్లో మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో ఫాగింగ్ చేయడం జరిగింది. పట్టణంలో దోమలు వ్యాప్తివల్ల మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాలు ప్రబలకుండా ఉండేందుకు పట్టణ ప్రజలు తమ ఇండ్ల వద్ద, పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని, మురికి కాలువల్లో చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులు తమ ఇండ్ల వద్దకు వచ్చినప్పుడు సహకరించాలన్నారు. చెత్తను రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో కాలువల్లో వేయడం వలన మురికినీరు ఆగిపోయి దుర్వాసన వచ్చే అవకాశం ఉందన్నారు. తద్వారా డెంగీ, మలేరియా వంటి జ్వరాలు వచ్చే అవకాశం ఉందని, కావున పట్టణ ప్రజలు దోమలు రాకుండా దోమతెరలు వాడుకోవాలని, సాయంత్రం అవగానే కిటికీలు,తలుపులు మూసివేయడం ద్వారా కొంతమేరకు దోమలు రాకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## మోటారు వెహికల్స్ రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- ఏఐటీయూసీ

**చీరాల టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**




మోటారు వెహికల్ రంగానికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు. చీరాల నియోజకవర్గంలో ఏఐటీయూసీ అనుబంధంగా ఆటో డ్రైవర్స్, వర్కర్స్ ఫెడరేషన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మోటార్ రంగంలో ఉన్న వారందరికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని 60 ఏళ్ళ నిండిన వారికి పెన్షన్ అందించాలని అదే విధంగా పోలీసు శాఖ అధికారులు గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులుగా కోలా నాగరాజు, కొరివి భాను ప్రకాష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేడా వెంకటరావు, చీరాల నియోజకవర్గ అధ్యక్షులు ఏ.బాబురావు, రాజేశ్వరం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## తక్కెళ్ళపాడులో పొలం పిలుస్తోంది కార్యక్రమం


**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**



కనిగిరి మండలం తక్కెళ్ళపాడు గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కనిగిరి మండల ఉద్యాన శాఖ అధికారి ఎం.అంజలి బాయి మాట్లాడుతూ ఎస్సీ రైతులకు 50 శాతం రాయితీ మీద మినీ ట్రాక్టర్, తైవాన్ పంపులు, పవర్ ట్రిల్లర్ పొందాలన్నారు. మిరప పంటలో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేశారు. మిరప పంటలో తామర పురుగు, తెల్లదోమ ఎక్కువ ఉన్నట్లు తెలిపారు. సూక్ష్మ పోషకాలు అందించడం కోసం ఫార్ములా 6 లీటరుకు ఐదు గ్రాములు చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. బొబ్బర తెగులు నివారణ చర్యలు గురించి వివరించారు. వ్యవసాయాధికారి జోష్టేవ్ మాట్లాడుతూ రబీ సీజన్లో పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. కనిగిరి మండల పశువైద్య శాఖ నుండి రేష్మ మాట్లాడుతూ గడ్డి పెంపకానికి ఎస్సీ,ఎస్టీ రైతులకు మాత్రమే పూర్తి రాయితీ పెంపకానికి తెలిపారు. ఈ గడ్డి పెంపకాన్ని ఉపాధి హామీ పథకం కింద అమలు చేస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కరిముల్ల, గ్రామ ఉద్యాన సహాయకులు ఎస్‌కే నూరొన్నిసా, రైతులు పాల్గొన్నారు.

## పోతవరంలో పొలం పిలుస్తోంది

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**



మండలంలోని పోతవరం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమానికి వ్యవసాయాధికారి బాలకృష్ణ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రైతులు వేసిన పైర్లను సందర్శించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏవో శైలజ, గ్రామ వ్యవసాయ, ఉద్యాన సహాయకులు పి.రవీంద్ర, అనూష తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన డీఎస్పీ లక్ష్మీనారాయణ

**ముండ్లమూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**





ముండ్లమూరులో ఉన్న కేజీబీవీని దర్శి డీఎస్పీ లక్ష్మీనారాయణ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పరిసరాలను పరిశీలించి పాఠశాల యాజమాన్యానికి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, స్కూల్‌కి చుట్టు పక్కల పిట్ట గోడలను రక్షణ వలయాలుగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, భోజనశాలని పరిశీలించారు. విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్పై వై.నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నూకసానిని కలిసిన కైపు వెంకటకృష్ణారెడ్డి

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**



ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూక సాని బాలాజీ ని దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ ఆన్‌ఆర్గనేసిడ్ స్టేట్ చైర్మన్ కైపు వెంకట కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. దొన కొండ బౌద్ధ ఆరామక్షేత్రం అభివృద్ధి గురించి వివరించారు. పర్యాటక ఆధ్యాత్మిక కేంద్రం గా మార్చాలని వినతిపత్రం ద్వారా కోరారు.

## బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

**ముండ్లమూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



బాల్య వివాహ రహిత భారత్ కార్యక్రమంలో భాగంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత అధ్యక్షతన ముండ్లమూరు కస్తూర్బా గాంధీ బాలికాల విద్యాలయం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్తానిక ఎంపీడీఓ ఆర్.జనార్ధన్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్న వయసులో బాల్య వివాహాలు వల్ల కలిగే అనార్ధాలు బాల్య వివాహాలను వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ సాధ్యమైనంతవరకు నిర్మూలించాలని చెప్పారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 వెంకటేశ్వర్లు, కేజీబీవీ ప్రిన్సిపాల్ సునీత, వెలుగు సీసీ కోటేశ్వరరావు, ఐబీఆర్‌సీ కోఆర్డినేటర్ తప్పెట దేవిడ్, మహిళా పోలీసు టి.శాంతి ప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేంపాడులో జాతీయ నమూనా సర్వే కార్యాలయం

**ముండ్లమూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం జేఎస్ కార్యక్రమంలో భాగంగా ప్రకాశం జిల్లాలో ఉమ్మడి పర్యవేక్షణలో భాగంగా ముండ్లమూరు మండలం వేంపాడు గ్రామం నందు జాతీయ నమూనా సర్వే కార్యాలయం జిల్లా వ్యవసాయ కార్యాలయం జిల్లా గణాంక శాఖ అధికారులు క్షేత్ర పర్యవేక్షణ నిర్వహించారు. గ్రామంలోని వ్యవసాయ భూములను ఖరీఫ్ పంట కాలంలో సాగు చేసిన పంటల వివరాలు, విస్తీర్ణం నమోదు చేయుటలో క్షేత్ర స్తాయి ఇబ్బందులను పరిశీలించారు. ఈ పంట నమోదు చేయుటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్ర స్థాయి ఉద్యోగులకు వివరించారు. రైతులందరూ తప్పక ఈ పంట నమోదు చేసుకోవాల్సిందిగా జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ఓ క్షేత్ర సహాయ సంచాలకులు గంపా శ్రీనివాసరావు, జిల్లా సహాయ గణాంకాధికారి ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన

**దర్శి, నవంబర్ 27, ప్రభాతవార్త**




ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో దర్శిలో ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా పోస్టర్ ప్రదర్శన,చర్చా కార్యక్రమం ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా రెడ్ రిబ్బన్ క్లబ్ ఆఫ్ కాలేజీతో కలిసి ఎయిడ్స్‌పై పోస్టర్ ప్రదర్శన, చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జీ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌వి రమణ మాట్లాడుతూ ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం కొత్త హెచ్‌ఐవీ ఇన్‌ఫెక్షన్‌లను నివారించడానికి, ప్రపంచ వ్యాప్తంగా హెచ్‌ఐవీతో నివసించే ప్రజలందరికి అవసరమైన సేవలను అందించడానికి మన నిబద్ధతతో స్థిరంగా ఉండాలని ఒక ముఖ్యమైన రిమైండర్‌గా పని చేస్తుందన్నారు. ఎయిడ్స్ వ్యాధి నివారణకు చర్యలు పాటించాలని సూచించారు. ఈ ఆర్‌ఆర్‌సీ కోఆర్డినేటర్ వి.సుజాత మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కే.ప్రభుదాసు, అధ్యాపకులు వరలక్ష్మి, బీవీ రమణ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

**నాగులుప్పలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు మండలం చవటపాలెం గ్రామ క్రిస్టియన్‌పాలెంలో కొమ్ముప్రసాద్ కుమారుడు వివాహ వేడుక కార్యక్రమంలో పాల్గొన్న సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తేళ్ళ మనోజ్ కుమార్, పార్లమెంట్ ఎస్సీ సెల్ సెక్రటరీ రంప తోటి అంకారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు దుర్గా సీతయ్య, ఈదర రాజా, చల్లమయ్య, మోహన్‌రావు, రవి, సుబ్బారావు, బుగ్గి, సురేష్, వెంకటరావు, అనిల్, వినోద్, స్వర్ణ కిషోర్, మెట్టు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్స్ యూనియన్ అభివృద్ధికి కృషిచేస్తా

**నాగులుప్పలపాడు, నవంబర్ 27, ప్రభాతవార్త**



పాస్టర్స్ యూనియన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండల పాస్టర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు తేళ్ళ మనోజ్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని కండ్లగుంట గ్రామంలోని క్రీస్తు సంఘం చర్చిలో సంఘ కాపరి ఉసురుపాటి దానియేలు అధ్యక్షతన దేవుని కృప ట్రస్టు, మండల పాస్టర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఐక్య క్రిస్మస్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న తేళ్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ మండల పాస్టర్స్ యూనియన్ సంఘ కాపరులు గతంలో కూటమి పార్టీ విజయానికి చేసిన కృషి మరువలేనిదన్నారు. స్థానిక ఎమ్మెల్యే విజయ్‌కుమార్, బాపట్ల ఎంపీ తేనేటి కృష్ణ ప్రసాద్ గెలుపునకు పాస్టర్స్ చేసిన ప్రార్ధనలు వారి చేసిన కృషి వలన అత్యధిక మెజార్టీతో గెలుపొందడం జరిగిందన్నారు. నిత్యం పాస్టర్స్ యూనియన్ అభివృద్ధి కి ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ కట్టుబడి ఉన్నారని వివరించారు. సమాజంలోని ప్రజలందరి కొరకు నిత్యం ప్రార్ధనలు చేస్తూ వారి మంచి కోరే దైవజనులు అంటే ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్‌కు ఎనలేని అభిమానమన్నారు. సంఘ కాపరులకు ఏ సమస్య ఉన్నా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించనున్నట్లు వివరించారు.త్వరలోనే యూనియన్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్, క్రిస్మస్ వేడుకలను జరుపుకోవాలని నిర్ణయించారు. ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.అనంతరం యూనియన్ ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు తేళ్ల మనోజ్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎరిచర్ల డేవిడ్, గడ్డం ఇశ్రాయేలు, పారి దావీదు, నంబూరి భాస్కంరావు, రెబ్బవరపు రాఘవరావు, దార్ల కోటేశ్వరరావు, వివిధ గ్రామాల సంఘ కాపరులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**కనిగిరి, నవంబర్ 27, ప్రభాతవార్త**

పట్టణ ప్రజలు తమ ఇళ్ల వద్ద, పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని మురికి కాలువల్లో చెత్త వేయకుండా పారిశుధ్య కార్మికులు తమ ఇళ్ల వద్దకు వచ్చినప్పుడు సహకరించాలని, చెత్త రోడ్లపై, ఖాళీ ప్రదేశాల్లో, కాలువల్లో వేయడం వలన మురికి నీరు ఎటు వెళ్లకుండా ఆగిపోయి, దుర్వాసన, డెంగీ, మలేరియా వంటి దోమలు ఉధృతి అయి జ్వరాలు వచ్చే అవకాశం ఉంది. కావున పట్టణ ప్రజలు దోమలు రాకుండా తమ ఇళ్లలో అందరూ దోమతెరలు వాడుకోవాలని, సాయంత్రం అవగానే కిటికీలు, తలుపులు మూసుకుని ఉంచాలని, తద్వారా కొంత మేరకు దోమలు రాకుండా నివారించవచ్చని శానిటరీ ఇన్‌స్పెక్టర్ షేక్ నాయబ్ రసూల్ తెలియజేశారు.

## మానవత్వానికి ప్రతిరూపం సూర్యచంద్రసేవాసంస్థ

- నిరుపేద మహిళలకు రక్తం అందించిన సచివాలయ ఉద్యోగి రాజమోహన్‌రెడ్డి

**పామూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



గత 25 సంవత్సరాల నుండి పామూరులోని పేద, బడుగు, బలహీన వర్గాలకు సహాయ సహకారాలు అందించేందుకు ఏర్పాటు చేసిన సూర్యచంద్ర సేవా సంస్థ వేలాది మందికి రక్తదానం గావించడమే కాక వందల ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించి ఎంతో మందికి వైద్య సేవలు ఉచితంగా అందించి శభాష్ అనిపించుకున్న మంచి మనిషిగా పామూరు మాజీ సర్పంచ్ దర్శి వెంకట మనోహర్ ప్రసాద్ నిలిచిపోతారు. ఆపదలో ఉన్న వారికి తానునానంటూ భరోసా కల్పిస్తూ వారికి అవసరమైన వైద్య సేవలతో పాటు యాక్సిడెంట్‌లో గాయపడిన వారితో పాటు గర్భిణీ స్త్రీలకు అవసరమైన రక్తాన్ని తన గ్రూపు సభ్యుల ద్వారా గంటల వ్యవధిలో అందించి మానవత్వాన్ని నిరూపించుకుంటున్నారు. సూర్యచంద్ర సేవా సంస్థ ఒక బ్రాండ్‌గా నిలిచిపోయింది. నెల్లూరు, కావలి, ఒంగోలు బ్లడ్ బ్యాంకుల్లో మనోహర్ పేరు చెప్తే అవసరమైన రక్తాన్ని బాధితులకు అందించడం జరుగుతుంది. బుధవారం ఉదయం పంచాయతీ పరిధిలోని ఏకలవ్య నగర్‌లో నివాసంలో ఉన్న కడు పేదరికానికి చెందిన గంగమ్మ అనే మహిళకు ఓ నెగిటివ్ బ్లడ్ మూడు బాటిళ్లు అవసరం కాగా తక్షణమే స్పందించిన మాజీ సర్పంచ్ మనోహర్ తన వద్ద ఉన్న సమాచారం మేరకు వారిని సంప్రదించి మహిళను ఆదుకోవడం జరిగింది. అందులో భాగంగా సచివాలయ ఉద్యోగి, మండల హౌసింగ్ ఇన్‌ఛార్జీ రాజమోహన్‌రెడ్డి మనోహర్ పిలుపు మేరకు ఓ నెగిటివ్ బ్లడ్ అందించి మానవత్వంలో తాను కూడా భాగస్వామిని అని నిరూపించారు. వార్త రిపోర్టర్ రాగిపాటి సుధాకర్, షేక్ మస్తాన్, కోటపాటి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## భీమా ప్రీమియాన్ని సకాలంలో చెల్లించాలి - ఏవో రాధ

**పామూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకాన్ని ఈ రబీ సీజన్‌లో సకాలంలో చెల్లించి ప్రభుత్వం అందించే పంటల భీమాను రైతాంగం పొందాలని మండల వ్యవసాయాధికారి కే.రాధ సూచించారు. మండలంలోని తూర్పుకట్టకిందపల్లి, రేగచెట్లపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మినుము, మిర్చి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆయా రైతులకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలపై వివరించారు. అనంతరం రైతాంగంతో సమావేశం నిర్వహించి 2024-25 సీజన్‌కు సంబంధించిన ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం గురించి ఏయే పంటకు ఎంత ప్రీమియం చెల్లించాలి, వారికి కావాల్సిన పత్రాల గురించి వివరించారు. వరికి 31-12-2024 చివరి తేదీ కావున మినుము, శనగ, ఎండుమిర్చి, మొక్కజొన్న, జొన్న పంటలకు 15-12-2024 తేదీ లోగా ప్రీమియం చెల్లించాలని, రైతులు తమ దగ్గర్లో గల సీఎస్‌సీ సెంటర్లో ప్రీమియం చెల్లించి తమ పేర్లు నమోదు చేయించుకోవాలన్నారు. ధృవీకరణ పత్రాన్ని సంబంధిత రైతు భరోసా సిబ్బందికి అందజేయాలని, లేనిచో ప్రభుత్వం నుంచి అందే భీమా పథకాన్ని నష్టపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఏఏ బాలకృష్ణ, యామిని, రైతాంగం పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో సమావేశం

**టంగుటూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరు లోని వెలుగు కార్యాలయంలో కోఆర్డినేటర్ బాధ్యతలు స్వీకరించిన కత్తి కళ్యాణ్, సీసీలా సమావేశంలో మాట్లాడుతూ మండలంలో రికవరీ లోన్లు, కొత్తగా వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు అవగాహన కల్పించి లోన్లు తీసుకునే విధంగా చూడాలన్నారు. అంతే కాకుండా రికవరి శ్రీనిధి గ్రూపులు పరిస్థితులు రికవరి దృష్టి పెట్టి ఎప్పటికప్పుడు సమీక్షించి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం, సీసీలు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన

**టంగుటూరు, నవంబర్ 27, ప్రభాతవార్త**




మండల కేంద్రమైన టంగుటూరు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు బాల్య వివాహాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ సీడీపీఓ నాగమల్లేశ్వరి పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పిల్లలను చదువుకునే విధంగా చూడాలని అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. పిల్లల తల్లిదండ్రులకు విద్య పట్ల అవగాహన కల్పించి పిల్లలను చదువుకునే విధంగా చూడాలని చెప్పారు. బాల్య వివాహాలు నిర్వహిస్తే చట్టపరంగా ఉంటాయన్నారు. శిక్షార్హులు అవుతారన్నారు. అనంతరం విద్యార్థులతో, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఇతర సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.

## 68వ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికలు

**ఒంగోలు టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**



68వ రాష్ట్రస్థాయి పోటీలకు ప్రకాశం జిల్లా జట్లను బుధవారం ఎంపిక చేయడం జరిగింది. ఈ ఎంపికలు స్థానిక భాగ్యనగర్ బొమ్మరిల్లు ఆర్ఫన్ హోమ్‌లో విద్యాశాఖ అధికారి టి. కిరణ్ కుమార్ ఆదేశాల మేరకు హెచ్డిఎఫ్ సెక్రటరీ ఎండి హాజీరా బేగం ఆధ్వర్యంలో నిర్వహించారు. క్యారమ్స్ అసోసియేషన్ స్టేట్ వైస్‌ప్రెసిడెంట్ కే సుబ్బారావు నియమ నిబంధనలతో బొమ్మరిల్లు ఆర్గనైజర్స్ ఎస్‌కె కాసిం, పి రాజ్యలక్ష్మి ప్రోత్సాహంతో మన జిల్లా నుంచి అండర్ 14 విద్యార్థులను ఎంపికచేశారు.

## ఆపద కాలంలో రైతుకు అండగా ఈ పంట ఇన్సూరెన్స్

**వేటపాలెం, నవంబర్ 27, ప్రభాతవార్త**



మండల పరిధిలో గల అక్కాయపాలెం, కొత్తపేట 1 రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అక్కాయిపాలెం, కొత్తపేట పంచాయతీ ప్రతి రైతు తమ ఈ పంట నమోదు, పీఎంఎఫ్‌బీవై ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి ఇన్సూరెన్స్ చేయించడం ద్వారా ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతు పంట భీమా క్లెయిమ్ చేసుకోవచ్చని, అదే విధంగా వారికి ఎకరాకు 232 రూపాయలు మినుము, వేరుశనగ ఎకరాకు 60 రూపాయలు, మొక్కజొన్నకి ఎకరాకు 105 రూపాయలు ప్రీమియం మీసేవ సెంటర్ నందు కట్టుకోవాలని తెలియజేశారు. అదే విధంగా ధాన్యం కొనుగోలు కూడా రైతు సేవ కేంద్రాల్లో ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి కాశీ విశ్వనాథ్, వీఏఏలు రైతులు పాల్గొన్నారు.

## వరి పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**చీరాల టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**




చీరాల మండల విజయనగర్ కాలనీ, ఈపురుపాలెం గ్రామాల్లో ఉన్న వరి పొలాలను వ్యవసాయాధికారిణి సుమతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పొలం పిలుస్తోందిలో భాగంగా ఈ రోజు విజయనగర కాలనీ, ఈపురుపాలెం గ్రామాల్లో పర్యటించి వారు వేసిన వరి పొలాలను పరిశీలించగా ఉల్లికోడు, దోమ పోటు గమణించడం జరిగిందన్నారు. వాటి నివారణకు రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగిందని రైతులు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా వ్యవసాయాదికారులను సంప్రదించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామాల రైతులు శ్రావ్య, ఆఫియా, ధీరజ్ పాల్గొన్నారు.

## కవన విజయం సాహిత్య రూపకం ప్రదర్శన

**ఒంగోలు టౌన్, నవంబర్ 27, ప్రభాతవార్త**

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్ధ కళాపీఠం ఆధ్వర్యంలో ఈనెల 28న ఉదయం 11 గంటలకు విజయవాడ సిద్ధార్థ కళాశాల ఆడిటోరియంలో డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు విరచిత కవన విజయం సాహిత్య రూపకం ప్రదర్శిస్తున్నట్లు నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం గౌరవ అధ్యక్షులు టి.అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. కవన విజయం ఒక్క ప్రదర్శన వంద సాహిత్య వ్యాసాల పెట్టు అని ఆరుద్ర కీర్తించారని, మహోన్నత సాహితీ రూపకాన్ని కవులు, రచయితలు, భాషా సాహిత్యాభిమానులు తిలకించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రధాని అభీష్టంమేరకు నడుచుకుంటా...

## సిఎం పదవిపై ఏక్‌నాథ్ షిండే స్పష్టీకరణ



**ముంబయి, నవంబరు 27:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిఎంపిక పరంగా తాను ప్రధానమంత్రి నరేంద్రమోడీ తీసుకునే నిర్ణయానికే కట్టుబడి ఉంటానని మహారాష్ట్ర కేర్‌టేకర్ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే ప్రకటించారు. దీనితో ఇప్పటివరకూ ముఖ్యమంత్రి పదవిపై ఉన్న సందిగ్ధానికి కొంతమేర స్పష్టత వచ్చినట్లయింది. దేశ ఆర్థికరాజధాని ముంబయి లాంటి మహానగరం ఉన్న మహారాష్ట్రలో కీలకమైన పదవికి అనుభవజ్ఞుడే ఉండాలన్నది బిజెపి అభిమతంగా ఉంది.

ఇప్పటివరకూ బిజెపి సంకీర్ణధర్మం ప్రకారమే ఏక్‌నాథ్‌షిండేను ముఖ్యమంత్రిని చేసి ఇద్దరు డిప్యూటి సిఎంలను ఏర్పాటుచేసింది. కానీ ఇపుడు మహారాష్ట్రలో ఏకైక అతిపెద్ద పార్టీగా అవతరించిన బిజెపి తన ఇష్టానికి అనుగుణంగా నడుచుకునే వీలు కూడా ఉంది. అయినా కూడా సంకీర్ణ ధర్మం పాటిస్తూ అభ్యర్థి ఎంపికపై తుదినిర్ణయానికి వస్తోంది. హైకమాండ్ కనుసన్నల్లో ఫడ్నవిస్ పేరు మాత్రమే వినిపిస్తోందని, మహారాష్ట్రలో కీలకమైన పదవులు అప్పగించడమా లేక షిండేను కేంద్రానికి తీసుకుపోవడమా అన్న సందిగ్ధత వ్యక్తం అవుతోంది. అయితే షిండే తన వర్గానికి కీలక పదవులతోపాటు తన కుమారుడికి కేంద్రకేబినెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. ఇక అజిత్‌పవార్ విషయానికి వస్తే తాను ఫడ్నవిస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఇప్పటికే హైకమాండ్‌కు తేటతెల్లంచేసారు. ఈక్రమంలో మరోవైపునుంచి షిండే శివసేన వర్గీయులు బీహార్ ఫార్ములా పాటించాలని ఒత్తిడితీసుకు రావాలని షిండేవద్ద ప్రస్తావిస్తున్నారు. అయితే ఏక్‌నాథ్‌షిండే మాత్రం పార్టీ ముఖ్యమని భవిష్యత్తులో బాలసాహెబ్ స్థాపించిన శివసేనగా మనమే కొనసాగాలంటే పరిస్థితులకు అనుగుణంగా పోవాలని కేడర్‌కు చెపుతున్నట్లు సమాచారం. ఈక్రమంలో ఆలోచిస్తే షిండే కొంతమేర రాజీపడి తనకు, తనతోటి సీనియర్‌లకు కీలకమైన కేబినెట్‌పదవులు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ముఖ్యమంత్రి పదవి ఎంపిక మాత్రం ప్రధాని మోడీ నిర్ణయానికి అనుగుణంగా నడుచుకుంటానని చెపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం లీడ్‌లో బిజెపి ఉన్నందున మహారాష్ట్ర సిఎం ఎంపికలో బిజెపి ఇపుడు కీలక నిర్ణయం తీసుకుంటుందని తెలుస్తోంది. ఏది ఏమైనా గురువారం తెల్లవారేసరికి నిర్ణయం వెలువడకపోతే అనిశ్చితి, ఉత్కంఠ, ఎమ్మెల్యేల్లో నిస్ప్రుహ, మంత్రిపదవుల ఆశావహుల్లో అసహనం పెరుగుతుందనడంలో సందేహంలేదు.

# డిసెంబర్ 4న షార్ నుంచి విదేశీ ఉపగ్రహ ప్రయోగం

## ఎవస్ఎల్‌వి సి-59 రాకెట్ ద్వారా యూరోపియన్ ఉపగ్రహం నింగికి



**శ్రీహరికోట (తడ), నవంబరు 27 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇటీవల మన భారీ ఉపగ్రహం జిశాట్-20ని ఎలాన్ మస్క్‌కు చెందిన ఫాల్కన్-9 రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టింది. ప్రస్తుతం అది జరిగిన రెండువారాల వ్యవధిలో మన శ్రీహరికోట నుంచి యూరోపియన్ స్పేస్ ఏజన్సీకిచెందిన ప్రోబా-3 ఉపగ్రహాన్ని ప్రయోగించనుంది. ఈ రెండు సంఘటనలు ద్వారా విదేశీ రాకెట్లు, ఉపగ్రహాల ప్రయోగాలలో ఇతర దేశాలతోను ఇస్రో సంబంధాలు మెరుగుపరుచుకున్నట్లు స్పష్టమవుతోంది. డిసెంబరు 4న పిఎస్ఎల్‌వి సి-59 రాకెట్ ద్వారా షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి ప్రోబా-3ని ప్రయోగిస్తున్నారు.

ఇది ఒకే ఉపగ్రహంగా చెప్పున్నప్పటికీ మరో రెండు కీలకమైన ఉపకరణాలను అమర్చినట్లు తెలుస్తోంది. ఆక్యూటర్ మరియు కరోనా గ్రాఫ్‌ల పరిశోధనల కోసం వీటిని ప్రయోగిస్తున్నారు. ఇప్పటికే రాకెట్ అనుసంధానం పనులు దాదాపు పూర్తి చేశారు. శ్రీహరికోటలో ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యూరోపియన్ శాస్త్రవేత్తలు కూడా సందడి చేస్తున్నారు. రాకెట్‌ను డిసెంబరు 4న సాయంత్రం 4 గంటలకు ప్రయోగించడానికి శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు.



## ట్రంప్ ప్రైవేట్ జెట్‌ను పరిచయంచేసిన ఆయన మనుమరాలు కై ట్రంప్

**వాషింగ్టన్, నవంబరు 27:** అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారం నాటి నుంచి డొనాల్డ్ ట్రంప్ మనుమరాలు కై ట్రంప్ పేరు బాగా వినిపిస్తోంది. తాజాగా ఆమె మరోసారి వార్తల్లోకి వచ్చారు. అగ్రదేశానికి కాబోయే కొత్త అధ్యక్షుడు ట్రంప్ ప్రైవేట్ జెట్ లోపల ఎలా ఉంటుందో నెటిజన్లకు పరిచయం చేశారు. ఇందుకు సంబంధించిన వీడియోను యూట్యూబ్‌లో పోస్టు చేయగా అది వైరల్ అవుతోంది. కై డొనాల్డ్ ట్రంప్‌జూనియర్ కుమార్తె. ఈ టీనేజర్ ఇటీవల తన తాతయ్యతో కలిసి స్పేస్‌ఎక్స్‌కు చెందిన ఓ భారీ స్టార్‌షిప్ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించడానికి టెక్సాస్‌లోని బ్రౌన్‌విల్లేకు వెళ్లారు. అప్పుడు ఈ ప్రైవేట్ జెట్‌లో ప్రయాణించారు. తర్వాత రాకెట్ లాంచింగ్‌ను వీక్షించారు. దానికి సంబంధించిన దృశ్యాలను షేర్ చేసిన కై ఎలాన్ మస్క్‌తో కలిసి స్పేస్‌ఎక్స్‌లో లాంచింగ్‌ను వీక్షించాను అని రాసుకొచ్చారు. ఈ వీడియోలో కై తన స్నేహితురాలితో కలిసి జెట్ లోపల సందడి చేశారు.

# ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా కాల్పుల విరమణకు జి7 మద్దతు



**ఫియుగ్గి,(ఇటలీ), నవంబరు 27:** ఇజ్రాయెల్, లెబనాన్ మిలిటెంట్‌గ్రూప్ హెజ్‌బొల్లాలమధ్య కాల్పుల విరమణకు జి7 దేశాలు ఏకగ్రీవంగా ఆమెదం తెలిపాయి. అయితే ఇజ్రాయెల్‌పై జారీ అయిన అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టు వారంట్ మాత్రం సమావేశంలో ప్రస్తావనకు రాలేదు. జి7 దేశాల విదేశాంగమంత్రుల సదస్సులో ఈ నిర్ణయం ప్రకటించారు. గాజాపై యుద్ధంపరంగా అంతర్జాతీయ కోర్టు వారంట్‌ను అమలుచేస్తారా అన్నది ప్రశ్నార్థకమే. అయితే ఇటలీ మాత్రం జి7 సమావేశం అజెండాలో ఐసిసి వారంట్‌ను తీసుకొచ్చింది. ఈ అంశంపై సభ్యులు విడిపోయారు కూడా. ఇటలీప్రధానమంత్రి జార్జియా మెలోని ఇజ్రాయల్‌కు గట్టిమద్దతుదారుగా నిలిచారు. అదువల్లనే ఆదేశంనుంచే ముందు అజెండాలో చేర్చినట్లు తెలుస్తోంది. అమెరికా ఇజ్రాయెల్‌కు అత్యంత స్నేహపూర్వకదేశం. కోర్టుసభ్యదేశాల్లో ప్రాతినిధ్యంలేదు. అయితే ఇజ్రాయెల్‌కూడా అంతర్జాతీయంగా వస్తున్న మానవతా వాద ఉదార స్వభావాలను గౌరవించాల్సిందేనని జి7 దేశాలు చెపుతున్నాయి. జి7 సభ్యులు కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యుకె, యుఎస్ఎ దేశాలు అంతర్జాతీయ మానవతా చట్టాలకు లోబడి ఉండాలని నిర్ణయించుకున్నాయి. ఇటలీ గడ్డపై అడుగుపెడితే నెతన్యాహును అరెస్టుచేస్తారా అన్న చర్చకూడా జరిగింది.

విదేశాంగమంత్రి ఆంటోనియో టాజాని మాట్లాడుతూ కోర్టు ఏర్పాటు ఒప్పందంలో భాగస్వామ్యం లేనపుడు వారంట్లను అమలుచేయడం వీలుకాదని చెప్పారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు ఇదే వర్తించినపుడు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు కూడా అదే అన్వయించాల్సి ఉంటుందని అభిప్రాయం వ్యక్తంచేసారు. ప్రస్తుతం జరిగే జి7 విదేశాంగమంత్రుల సమావేశం బైడెన్ హయాంలో అమెరికాకు చిట్టచివరి సమావేశం అని చెప్పాలి. ఇందుకు సంబంధించి ఇజ్రాయెల్, హెజ్‌బొల్లాలమధ్య కాల్పుల విరమణ త్వరలోనే అమలుకు రావచ్చని జి7 దేశాలు నిర్ణయానికి వచ్చాయి. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ మాట్లాడుతూ గాజాలో కాల్పుల విరమణ ప్రతిపాదనలను మరింత వేగవంతం చేసేందుకు కృషిచేస్తామన్నారు.

# ఒక్కో అమెరికా పౌరుడిపై రూ.91 లక్షల రుణభారం

**వాషింగ్టన్, నవంబరు 27:** అగ్రరాజ్యం అప్పుల కుప్పగా మారుతోంది. కొత్త అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న డొనాల్డ్‌ట్రంప్‌కు ఈ అప్పుల భారం పెద్ద సవాల్ అనే చెప్పాలి. తాజా లెక్కల ప్రకారం అమెరికారుణం ఏకంగా 36 లక్షలకోట్ల డాలర్లకు చేరింది. భారత కరెన్సీలో ఇది అక్షరాలా 3035 లక్షలకోట్లరూపాయలు. ఈ ఏడాది రెండు లక్షలకోట్ల డాలర్ల రుణం పెరిగింది. ఇపుడు పగటున ఒక్కో అమెరికా పౌరుడిపైనా రూ.91 లక్షల అప్పు ఉన్నట్లు ఆర్థికవేత్తల గణాంకాలు చెపుతున్నాయి. గత కొన్ని దశాబ్దాలుగా అమెరికా అప్పులు ఏటేటా భారీగా పెరుగుతున్నాయి. 2000వ సంవత్సరంలో సుమారు 5.7 లక్షల కోట్ల డాలర్ల రుణం ఉంటే 2020 నాటికి 23.2 లక్షలకోట్ల డాలర్లకు పెరిగింది. కొవిడ్ మహమ్మారి అమెరికా ఆర్థిక వ్యవస్థను భారీగా దెబ్బతీసింది. దీనితో అప్పుల భారం అమాంతం పెరిగింది. కొవిడ్ మొదలైననాటినుంచి అమెరికా రుణాలు 16 లక్షలకోట్ల డాలర్లుపెరిగాయి. ప్రపంచంలోని అనేక దేశాల ఆర్థికవ్యవస్థల విలువలకంటే అమెరికా రుణభారం అధికంగా ఉంది.

ఇపుడు కొత్త అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ నకు పెద్దసవాల్ అవుతోంది. వడ్డీభారంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం, అంతర్జాతీయ పరిణామాలనేపథ్యంలో జాతీయభద్రతకు ఖర్చు పెంచాల్సిన పరిస్థితులే రుణభారం పెరుగుదలకు దోహదంచేస్తున్నాయి. అధిక పన్నులు, వడ్డీరేట్లను తగ్గిస్తానని ట్రంప్ కూడా ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇపుడున్న పరిస్థితుల్లో ఆయనకు ఈ హామి నిలబెట్టుకోవడం మరికొంత కష్టం అవుతుందని ఆర్థికవేత్తల అంచనా.

# ఇస్కాన్‌ను నిషేధించాలంటూ బంగ్లా హైకోర్టులో పిటిషన్

**ఢాకా, నవంబరు 27:** బంగ్లాదేశ్ జెండాను అగౌరవపరిచారనే ఆరోపణలపై ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్‌ప్రభును ఢాకా విమానాశ్రయంలో పోలీసులు అరెస్టుచేసారు. అంతేకాకుండా ఇస్కాన్‌ను నిషేధిత జాబితాలో చేర్చాలంటూ బంగ్లా హైకోర్టులో పిటిషన్‌కూడా దాఖలుచేసారు. ఇస్కాన్ సంస్థ కార్యకలాపాలపై దృష్టిసారిస్తున్నట్లు ఢాకా ప్రభుత్వ వర్గాలు చెప్పాయి ఈపిటిషన్‌ను పరిగణనలోనికి తీసుకున్న హైకోర్టు దేశంలోని శాంతిభద్రతల పరిస్థితిని గురువారం ఉదయంలోగా నివేదించాలని అటార్నీ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. అక్కడి పరిస్థితులు క్షీణించకుండా చూడాలని కోర్టుప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్‌కృష్ణదాస్ గతనెలలో అక్కడ ఒక ర్యాలీలో పాల్గొన్నారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్ జెండానుద్దేశించి పలు వివాదాస్పద వ్యాఖ్యలు చేసారు. దీనితో ఢాకా విమానాశ్రయంలో ఆయన్ను పోలీసులు అరెస్టుచేసారు. మరోవైపు కృష్ణదాస్ అరెస్టును వ్యతిరేకిస్తూ పలు సంఘాలు ఆందోళనకు దిగాయి. బంగ్లాదేశ్‌లో ఇప్పటికే హిందువులు మైనార్టీలపై తీవ్రవాద గ్రూపులు దాడులకు దిగుతున్న క్రమంలో ఈ పిటిషన్ దాఖలుచేయడం భారత్ ఆందోళన వ్యక్తంచేస్తోంది. బంగ్లాదేశ్‌లో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మైనార్టీలపై దాడులు సరికాదని, హిందువులు,మైనార్టీలందరికీ భద్రత కల్పించాలని బంగ్లాదేశ్ అధికారులను కోరింది. బంగ్లాదేశ్‌లో హిందూ, మైనార్టీలపై దాడులు పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకూ రెండువేలకుపైగా దాడులు జరిగాయని అంతర్జాతీయ మానవహక్కుల వేదికలుసైతం ప్రకటిస్తున్నప్పటికీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వంలో మాత్రం ఎలాంటి స్పందనలేదు.

## సామాజిక మాధ్యమాల వినియోగంపై చట్టం తెచ్చిన ఆస్ట్రేలియా!



**మెల్‌బోర్న్, నవంబరు 27:** పిల్లలపై సామాజిక మాధ్యమాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 16 ఏళ్ల లోపు పిల్లలు సామాజిక మాధ్యమాలు వినియోగించకుండా ఓ చట్టం తీసుకురాబోతోంది. ఇందుకు సంబంధించిన బిల్లుకు ఆస్ట్రేలియా ప్రతినిధుల సభ బుధవారం ఆమోదం తెలిపింది. ఇక దీనికి సెనెట్ ఆమోదం తెలిపితే చట్టరూపం దాల్చనుంది. బుధవారం ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టగా 102 ఓట్లతో ఆమోదం పొందింది. మెజారిటీ పార్టీలు ఇందుకు అనుకూలంగా ఓటెయ్యగా సభలో 13 మంది మాత్రం వ్యతిరేకించారు. ఒకవేళ ఈ వారంలోనే ఇది చట్టరూపం దాల్చితే సామాజిక మాధ్యమాలపై ఆదేశాలు జారీ చేస్తారు. తమ ప్లాట్‌ఫామ్‌ల్లో వయో పరిమితులు ఎలా అమలుచేస్తారన్న దానిపై సామాజిక మాధ్యమాలు పనిచేసేందుకు ఒక ఏడాది పాటు సమయం ఇవ్వనున్నారు.

# విమానాలకు 994 బూటకపు బెదరింపు కాల్స్

## పార్లమెంటులో కేంద్ర మంత్రి వెల్లడి

**న్యూఢిల్లీ, నవంబరు 24:** భారత విమానయాన సంస్థలకు ఈ ఏడాది ఇప్పటివరకూ 994 భూటకపు బాంబు బెదిరింపులు వచ్చినట్లు కేంద్ర విమానయానశాఖసహాయ మంత్రిమురళీధర్ మోహోల్ తెలిపారు. 2022 నుంచి 2024 నవంబరు 13వరకూ మొత్తం 1143 బాంబు బెదిరింపులు నమోదయ్యాయని వెల్లడించారు. ఇలాంటి బెదిరింపులు క్రమంగా పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేసారు. అయితే బెదిరింపులకు పాల్పడుతున్నవారి ప్రాంతం గురించి సరైన సమాచారం తెలికపోవడంవల్ల దర్యాప్తులో జాప్యం జరుగుతున్నదని అన్నారు. ఇటువంటిచర్యలను కట్టడిచేయడానికి పౌర విమానయాన భద్రతామండలి ఏవియేషన్ సెక్యూరిటీ రెగ్యులేటర్ కృషి చేస్తున్నాయని మంత్రి తెలిపేర్కొన్నారు. ఇందులో భాగంగా విమానాశ్రయాలకు వచ్చే బెదిరింపులపై దర్యాప్తు చేయడంకోసం బాంబు థ్రెట్ అసెస్‌మెంట్ కమిటీని ఏర్పాటు చేసామన్నారు. ఇటీవల భారత్‌కు చెందిన విస్తారా ఎయిరిండియా, ఇండిగో, ఆకాశ ఎయిర్, స్పైస్‌జెట్,స్టార్ ఎయిర్ అలయన్స్ ఎయిర్ సహా వివిధ భారతీయ విమానయాన సంస్థలకు వరుసగా భూటకపు బెదిరింపులు రావడంతో ప్రయాణీకులు, ఎయిర్‌లైన్స్ సిబ్బంది



తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. దీనితో పలు సామాజిక మాధ్యమ వేదికలకు కేంద్ర ఐటిశాఖ మార్గదర్శకాలు జారీచేసింది. భూటకపు బెదిరింపులకు పాల్పడిన పులువరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసామని మంత్రి పార్లమెంటులో వివరించారు.

# పికప్‌వ్యాన్, ట్రక్కు ఢీ

## నలుగురుమహిళల మృతి

## 16 మందికి తీవ్రగాయాలు

**అహ్మదాబాద్, నవంబరు 24:** పికప్‌వ్యాన్,ట్రక్కు ఢీకొన్న సంఘటనలో నలుగురు మహిళలు దుర్మరణం పాలుకాగా మరో 16 మందికి తీవ్రగాయాలయ్యాయి. గుజరాత్‌లోని సురేందర్ నగర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. స్థానిక పోలీస్ ఇన్‌ఛార్జి ఐబివాల్వి మాట్లాడుతూ చోటిలా ప్రాంతంలో ఈప్రమాదం జరిగిందని చెప్పారు. వ్యాన్‌లో 20 మంది ప్రయాణిస్తున్నారని, ప్రమాదం జరిగిన వెంటనే తీవ్రగాయాల పాలయివారు ఆసుపత్రికి వెళ్లారన్నారు. వారికి చికిత్స జరిగిందని తెలిపారు. ఇద్దరు మహిళలు స్పాట్‌లోనే చనిపోయారని,మరో ఇద్దరు తీవ్రగాయాలతో ఆసుపత్రిలో చేరారని, వారు కూడా మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించినట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టంకోసం పంపించినట్లు తెలిపారు. రోడ్డుసైడు ధాబావద్ద ఆగేందుకు ట్రక్కు కుడివైపునకు తిరిగిందని, అదేనక్రమంలో వ్యాన్ ఎదురుగా వస్తోందని, అదుపు తప్పి ట్రక్కును ఢీకొన్నట్లు తెలిపారు. గాయాల పాలయినవారు రాజ్‌కోట్‌ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్సచేయించుకున్నారని,



మృతుల్లో 72 ఏళ్ల మాగ్జిబెన్ రెథారియా, 60 ఏళ్ల గాలాల్‌బెన్ రెథారియా, 65 ఏళ్ల మంజూబెన్ రెథారియా, 68 ఏళ్ల గౌరీబెన్ రెథారియాలున్నారని తెలి పారు.

అంతకుముందు ఇదే నెలలో 18వ తేదీ ఆరుగరు చనిపోయారు. వారిలో ముగ్గురు చిన్నారులు కూడా ఉన్నారు. మరో నలుగురు గాయపడ్డారు. ఒక ప్రైవేటు వ్యాన్ గుజరాత్‌లోని భారుచ్‌జిల్లాలో ఒక ట్రక్కును ఢీకొనడంతో ఈ ప్రమాదంజరిగింది. కాగా బుధవారంనాటి ప్రమాదంలో 20 మంది ప్రయాణీకులు లింబ్డి తాలూకాలోని షియాని గ్రామంనుంచి సోమనాథ్‌కు వెళుతున్నారని పోలీసులు తెలిపారు.

# కాంగ్రెస్‌కు రబ్బరుస్టాంప్‌గా ఉండే ప్రశ్నేలేదు

## ఇండియా కూటమికి టిఎంసి సంకేతాలు



**న్యూఢిల్లీ, నవంబరు 27:** మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయంతో ఇండియా కూటమిలో లుకలుకలు బయలుదేరాయి. కూటమిలో చీలికలను ముందే పసిగట్టిన తృణమూల్‌కాంగ్రెస్ కూటమిని హెచ్చరించింది. కాంగ్రెస్ నిర్ణయాలకు తాము రబ్బర్‌స్టాంప్ కాబోమని కుండబద్దలుకొట్టినట్లు స్పష్టంచేసింది. కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయాలను తాము వ్యతిరేకిస్తున్నట్లు టిఎంసి అధినేత్రి కూటమి నేతలకు స్పష్టంచేసినట్లు తెలుస్తోంది. విజయం పక్కా అనుకున్న హర్యానాలో ఓటమి,మహారాష్ట్రలో కూడా సీట్ల పంపకంలో వచ్చినతేడాలతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. మొదటినుంచి ఇండియా కూటమిలో వ్యతిరేక స్వరం వినిపిస్తున్న బెంగాల్ సిఎం మమతా బెనర్జీ మరోసారి బిగ్‌బాంబ్ పేల్చారు. కాంగ్రెస్‌కు షాక్‌ఇస్తూ టిఎంసి కీలకనిర్ణయం తీసుకుంది. పార్లమెంటు సమావేశాల్లో కూటమిలో చీలికకు సంకేతాలిస్తూ కాంగ్రెస్ తీరుపై టిఎంసి నేతలు విమర్శల దాడిచేసారు.

మిత్రపక్షం కాంగ్రెస్ నిర్ణయాలకు తాము రబ్బర్ స్టాంప్ కాబోమని టిఎంసి అధినేత్రి వెల్లడించినట్లుగా పార్టీప్రకటించింది. పార్లమెంట్‌లో బెంగాల్‌ప్రజల సమస్యలను లేవనెత్తేవిధంగా సభను నిర్వహించాలనికోరింది. అవినీతిపై పార్లమెంట్‌లో చర్చకొనసాగిస్తూనే రాష్ట్రప్రజల కోసం తాము చర్చలు కొనసాగాలని కోరుకుంటున్నట్లు తెలిపింది. బెంగాల్‌కు నిధుల కొరత ఉందని, కేంద్రంనుంచి రావాల్సిన నిధులు రాలేదని, అనేక సమస్యలున్నాయని, వాటిని పార్లమెంట్‌లో చర్చించాలనుకుంటున్నామని టిఎంసి ఎంపిలు వెల్లడించారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఉప ఎన్నికలు, అటు సార్వత్రిక ఎన్నికల్లోకూడా టిఎంసి ఘనవిజయం సాధించింది. మొత్తం 40 స్థానాల్లో 29 స్థానాలు గెలిచింది. ఉప ఎన్నికల్లో మొత్తం అసెంబ్లీ స్థానాలనుగెలుచుకుంది. ఇదే సమయంలో కాంగ్రెస్ ఒంటరిగా పోటీచేసి ఓటమి పాలవడంపైనా టిఎంసి ఘాటైన విమర్శల దాడిచేసింది. దీనికితోడు కాంగ్రెస్ తమకు ఎన్నికల భాగస్వామి కానేకాదని ఇండియా కూటమిలో సభ్యులయినంతమాత్రాన కాంగ్రెస్ చెప్పినట్లు నడుచుకోవాలని లేదని కాంగ్రెస్ ఏకపక్ష నిర్ణయాలను ఆమోదించలేమని అధినేత్రి మమతా బెనర్జీ తమ ఎంపిలకు సూచించినట్లు సమాచారం.

## సనాతన ధర్మరక్షణబోర్డు ఏర్పాటుకు దాఖలైన పిటిషన్ కొట్టివేసిన ఢిల్లీ హైకోర్టు

**న్యూఢిల్లీ, నవంబరు 27:** సనాతన్‌ధర్మరక్షా బోర్డు ఏర్పాటును కోరుతూ దాఖలయిన ప్రజాప్రయోజనాల వ్యాజ్యాన్నిఢిల్లీ హైకోర్టు బుధవారం తోసిపుచ్చింది. అలాంటి బోర్డు ఏర్పాటుచేయాలని తాము అధికారులను ఆదేశించలేమని విధానపరమైన నిర్ణయం అవుతుందని కోర్టుకు రావడంకంటే ముందు ప్రభుత్వాన్ని సంప్రదించాలని చీఫ్‌జస్టిస్‌మన్మోహన్ సారథ్యంలోని ధర్మాసనం స్పష్టంచేసింది. మీరు ప్రభుత్వం వద్దకు వెళ్లండి. మేం ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేం. వాళ్ల ఈ అంశాన్ని పార్లమెంటులో చర్చిస్తారు. ఈ విషయమంలో మేం చేయగలిగేది ఏమీలేదుఅని జస్టిస్ తుషార్‌రావ్ గేదెల అన్నారు. పిటిషనర్ తరపు న్యాయవాది తన వాదన వినిపిస్తూ ఇతర మతాల్లో వారికి సంబంధించిన బోర్డులున్నాయని, ఇతర మతాలను అనుసరించేవారినుంచి రక్షణకోసం బోర్డు అవసరం ఉందనిఅన్నారు. తమ విజ్ఞప్తిపై కేంద్రం నుంచి ఎలాంటి స్పందన రాలేదని కోర్టుకు తెలిపారు. అయితే పిటిషనర్‌కోరినట్లు తాము ఆదేశాలివ్వలేమని కోర్టువెల్లడించింది. ప్రభుత్వాన్ని ఆశ్రయించేందుకు పిటిషనర్‌కు స్వేచ్ఛఇస్తూ పిటిషన్‌ను క్లోజ్‌చేస్తున్నట్లు స్పష్టంచేసింది.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై పెరుగుతున్న దాడులు

**ఢాకా, నవంబరు 27:** బంగ్లాదేశ్‌లో మైనార్టీలపరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని ఆదేశ విదేశాంగశాఖ మాజీ మంత్రి హసన్‌మహమూద్ ఆందోళన వ్యక్తంచేసారు. భారత్‌పై వ్యతిరేక ప్రచారాన్ని పెంచడం, తీవ్రవాద శక్తులనుప్రోత్సహించడం వంటివి బంగ్లాదేశ్‌ను పూర్తి అరాచకంగా మారుస్తున్నాయని చెప్పారు. మహమ్మద్‌యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం చర్యలే ఇందుకుకారణమని విమర్శించారు. ఇస్కాన్ ప్రతినిధిచిన్మయ్‌కృష్ణదాస్‌ప్రభు అరెస్టు అనంతర పరిణామాలపై ఆయన స్పందించారు. ప్రస్తుతం ఆదేశంలోపరిస్థితులు అధ్వాన్నంగా మారాయని, హిందూ,బౌద్ధ దేవాలయాలపై తరచూ దాడులు జరుగుతున్నాయన్నారు.దేశంలో ఎక్కడో ఒకచోట మైనార్టీలు, ముఖ్యంగా హిందువులపై దాడులు



జరుగుతూనే ఉన్నా యని, షేక్‌హసీనా రాజీనామా అనంతరం గతంలో నిషేధానికి గురైన బంగ్లాదేశ్ జమాతే ఇస్లామీ వంటి తీవ్రవాద సంస్థలు మళీ ల్లరెచ్చిపోతున్నాయని అన్నారు. ఈ తీరును చూస్తుంటే మైనార్టీ వ్యతిరేక భావ జాలం పెరుగుతున్నట్లు స్పష్టం అవుతున్న దన్నారు. హసీనా కేబినెట్‌లో సీనియర్ మంత్రిగాపనిచేసిన ఆయన ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. హసీనా వెళ్లినతర్వాత దేశంలో రాజకీయ శూన్యత ఏర్పడిందని, అదే సమ యంలో తీవ్రవాద సంస్థలు రెచ్చిపోతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందన్నారు. వీటిలో విదేశీ జోక్యం ఉందని ఆరోపించిన ఆయన ఢాకాలోని పాక్ రాయబార సంస్థముందు చోటుచేసు కుంటున్న కార్యకలాపాలనుదహరించారు. కొన్ని తీవ్రవాద సంస్థలతో పాకిస్థాన్ సన్నిహితంగా మెలుగుతోందని బంగ్లా విదేశాంగమంత్రి ఆరోపించారు.

# ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై ప్రమాదం

## నలుగురు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్ మృతి

**లక్నో, నవంబరు 24:** లక్నో, ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై బుధవారం ఉదయం జరిగినరోడ్డుప్రమాదంలో నలుగురు డాక్టర్లు, ఒక ల్యాబ్ టెక్నీయషన్ మృతిచెందారు. వీరంతా కూడా ఉత్తరప్రదేశ్ వైద్య విశ్వవిద్యాలయానికి చెందినవారని సైఫాయినుంచి కారులో వెళుతున్నట్లు పోలీసులు తెలిపారు. అత్యంత వేగంగా వస్తున్న ఎస్‌యువి అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఎదురుగా వస్తున్న ఒక ట్రక్కును ఢీకొని ఎస్‌యువి నిలిచింది.

ఎస్‌పీ అమిత్‌కుమార్ ఆనంద్‌మాట్లాడుతూ తెల్లవారుఝామున మూడు గంటలకు ఈ ప్రమాదం జరిగిందని, ఎస్‌యువి డివైడర్‌ను ఢీకొనడంతో తీవ్రంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న నలుగురు వైద్యులు, ల్యాబ్ టెక్నీషియన్‌లు అక్కడే మృతిచెందినట్లు తెలిపారు. మరోవ్యక్తి పిజి విద్యార్థి తీవ్రగాయాల పాలయినట్లు తేలింది. ఆతడిని భీమ్‌రావ్ అంబేడ్కర్ వైద్యకళాశాల ఆసుపత్రిలో చేర్చామన్నారు. మృతులు ఆగ్రాకు చెందిన 29 ఏళ్ల



అనిరుధ్‌వర్మ, డాక్టర్ సంతోష్‌కుమార్‌మౌర్య, కన్నౌజ్‌కు చెందిన డా.అరుణ్‌కుమార్, బరేలికి చెందిన డా.నర్దేవ్‌లు కాగా ల్యాబ్‌టెక్నిషియన్ వయసు 38 ఏళ్లనితెలిపారు. సర్కిల్ అధికారి డా.ప్రియాంక బాజ్‌పాయ్ మాట్లాడుతూ తీవ్రగాయాల పాలయిన జైవీర్‌సింగ్ (39)మొరాదాబాద్‌కు చెందినవాడని, ఆతడిని తిర్వా వైద్యకళాశాలలో చేర్చామని తెలిపారు. మృతదేహాలను పోస్టు మార్టంకు పంపించినట్లు తెలిపారు.

28-11Pg6exHMNWJQE.qxd:28-11Pg6exHMNWJQE.qxd 01/01/01 9:21 AM Page 1



# మా ఉద్యోగ భద్రత పై హామీని నెరవేర్చండి: ఔట్‌సోర్సింగ్ గిరిజన గురుకుల టీచర్ల వేడుకోలు

**విజయవాడ, నవంబర్ 27, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలోని ఏ విద్యాసంస్థలోగానీ, గురుకుల వ్యవస్థల్లోకానీ లేని ఔట్‌సోర్సింగ్ టీచింగ్ చేస్తున్న మాకు ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన గురుకుల టీచర్లు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. బుధవారం వారు శాంతియుత నిరసన విజయవాడలోచేశారు. ఈ సందర్భంగా ఏపిటిడబు ్ల్యఆర్ఇఐ స్కూల్ ఔట్‌సోర్సింగ్ టీచర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె మల్లిఖార్జున నాయక్, రాష్ట్ర అధ్యక్షుడు కె లక్ష్మీనాయక్‌లు మాట్లాడుతూ కుటుంబ పోషణకు చాలీ చాలనీ తక్కువ జీతంతోనే పనిచేస్తున్న తాము గురుకులం రూపొందించే అన్ని కార్యక్రమాలను విజయవంతం చేస్తున్నామని అయినా గత పది సంవత్సరాల నుండి తమ సమస్యలు తీరడం లేదని ఆవేదనను పలు మార్లు ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఇక సిఎం చంద్రబాబు నాయుడు జోక్యం చేసుకుని తమను ఆదుకోవాలని ప్రజావేదికవద్ద మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఇచ్చిన హామీని నెరవేర్చాలని వినతించారు. అలాగే ఈనెల 25న గిరిజన గురుకుల సెక్రటరీ సదాభార్గవి మూడు రోజుల్లో మీ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఇప్పటికీ ఎటువంటి పరిష్కారం చేయలేదన్నారు. శాంతియుతంగా తాము ఈనెల 16 నుండి నిరసనలు చేస్తుంటే ఆ



మోకాళ్లపై కూర్చుని నినాదాలిస్తున్న గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు

ఆరు రోజుల జీతాన్ని కట్‌చేశారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన మెగా డిఎస్‌సి నుండి ఇప్పటికే పనిచేస్తున్న ట్రైబల్ గురుకులంలో పనిచేస్తున్న 1143 మంది ఔట్‌సోర్సింగ్ టీచర్లను మినహాయించాలని, ఈ నోటిఫికేషన్లోనే తమను క్రమబద్ధీకరించాలని, 2022 లేదా 2015 పిఆర్‌సి తమకు అమలు చేయాలని, ఔట్‌సోర్సింగ్ నుండి తమను కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ టీచర్లుగా మార్చాలని తదితర సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ పెద్దలు సహృదయంతో ఆలోచించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నేతలు ఎన్ పరమేష్, ఎం విజయ్‌కుమార్ నాయక్, జి బ్రహ్మయ్య, యూనియన్ స్టేట్ సలహా దారులతో పాటు పలువురు యూనియన్ నేతలు, పలువురు గిరిజన గురుకుల ఔట్‌సోర్సింగ్ టీచర్లు పాల్గొన్నారు.

# హుండీ లెక్కింపుల్లో రూ.3కోట్ల 80లక్షలు ఆదాయం



ఎస్‌టి కమీషన్‌చైర్మన్ డా డివిజి శంకర్‌రావుకు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్నదృశ్యం



**ఇంద్రకీలాద్రి, నవంబర్ 27, ప్రభాత'వార్త' :** దుర్గమ్మవారికి హుండీల్లో భక్తులు సమర్పించిన కానుకలు బుధవారం లెక్కించగా రు.3కోట్ల 80 లక్షల 77వేల 021ల నగదు లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అలాగే బంగారం 559 గ్రాములు, వెండి 7 కెజిల 020 గ్రాములు, విదేశీకరెన్సీ 615 యుఎస్‌ఏ డాలర్లు, 55 ఆస్ట్రేలియన్ డాలర్స్, 7 కువైట్ దీనార్లు, 27 కతార్ రియాల్స్, 110 యుఎఇ దిర్హమ్స్, 33 మలేషియన్ రింగేట్లు, 30 ఇంగ్లాండ్ పౌండ్లు, 10 యూరోలు, 25 కెనడా డాలర్స్, 0.5 ఒమన్ రియాల్స్, 10 సింగపూర్ డాలర్స్ లభించాయన్నారు. కార్యక్రమాన్ని ఇఓ కెఎస్ రామారావు పర్యవేక్షణలో ఆలయ డిప్యూటి ఇఓ, ఎం రత్నరాజు, దేవదాయ శాఖాధికారులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, వన్‌టౌన్ పోలీస్, శ్రీ అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

- వేదోక్తంగా కార్తీకమాస పూజలు:

దుర్గమ్మవారి ఆలయంలో వేదోక్తంగా బుధవారం కార్తీకమాస పూజలు నిర్వహించారు. ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని వెలిగించారు. మధ్యాహ్నం 3.30గంటల నుండి సాయంత్రం 7 వరకు సహస్ర లింగార్చన, ఉదయం 8 గంటలనుండి 11 వరకు కారక పారాయణ, శివపంచాక్షరి, లక్ష్మిగణపతి జపములు, ప్రదోషకాలంలో మహానివేదనలు నిర్వహించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అభిషేకాది క్రతువులతో పూజాదికాలు అందుకున్న అనంతరం శ్రీస్వామి అమ్మవార్లు సాయం సంధ్యాకాలంలో నిర్వహించిన ఊంజల్‌సేవలో సహస్ర దీపాల శోభతో భక్తులను అనుగ్రహించారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చన్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

- దుర్గమ్మ సేవలో ఎస్‌టి కమీషన్ చైర్మన్:

దుర్గమ్మను బుధవారం రాష్ట్ర ఎస్‌టి కమీషన్‌చైర్మన్ డా.డివిజి శంకర్ రావు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- దుర్గమ్మ సేవలో శ్రీశ్రీశ్రీ గోవిందానంద సరస్వతి స్వామీజీ :

దుర్గమ్మను బుధవారం కర్నాటక పంపా క్షేత్ర సాధకులు, ద్వారక, బద్రి, జ్యోతిష్ పీఠం శిష్యులు శ్రీశ్రీశ్రీ గోవింద నంద సరస్వతి స్వామీజి దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- నిత్యాన్నదానానికి విరాళం:

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి విజయవాడకు చెందిన కేశినేని ఈశ్వర్, శిల్ప లు బుధవారం రు.1,11,116లను విరాళంగ అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన తరువాత దుర్గమ్మవారి ప్రసాదం,శేషవస్త్రం, మెమొంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

# కృష్ణా జిల్లా గుడివాడలో సిఎంఆర్ షాపింగ్ మాల్



సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభ సందర్భంగా మీడియా సమావేశంలో చలనచిత్ర కథానాయికలు నైనా సారిక.సంయుక్త మీనన్,మాల్ అధినేత

**గుడివాడ,నవంబరు27,ప్రభాతవార్త:** కృష్ణా జిల్లా గుడివాడలో సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభమైంది.ఏపీ.టీజీ,ఒడిశా రాష్ట్రాల్లో అతిపెద్ద వస్త్ర.జ్యూయలర్స్ ప్రైవేట్ సంస్థగా గుర్తింపు పొంది సీఎంఆర్ సంస్థ ఈ మాల్‌ను ఏర్పాటుచేసింది.గుడివాడ ఎంఎల్ఏ వెనిగండ్ల రాము మాల్‌ను ఉత్స భరిత వాతావరణంలో జ్యోతి ప్రజ్వలనతో ఆరంభించారు. కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా కైకలూరు ఎంఎల్ఏ కామినేని శ్రీనివాస్.జాతీయ విశ్వహిందీ పరిషత్ అధ్యక్షులు పద్మభూషణ్ అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు,గుడివాడ కొపరేటివ్ అర్బన్ బ్యాంకు మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, ఏపీ వేర్ హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు,ఎన్టీఆర్ క్రీడా ప్రాంగణం వైస్ చైర్మన్ యలపర్తి శ్రీనివాసరావు,గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,గన్నవరం విమానాశ్రయ అభివృద్ధి కమిటీ సభ్యురాలు కామేపల్లి తులసీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు, చైర్మన్ మావూరి వెంకటరమణ,ఎండి మావూరి మోహన్ బాలాజీ మాట్లాడుతూ తమ సంస్థను గత నాలుగు దశాబ్దాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వినియోగదారులు ఎంతగానో ఆదరిస్తున్నారు.స్వయంగా తమ సంస్థ మగ్గాలపై నేయించిన వస్త్రాలు తమ మాల్‌లో అందుబాటులో ఉంటాయన్నారు.అన్ని వర్గాల వినియోగదారులకు తాము అందుబాటులో ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో చలన చిత్ర కథానాయికలు నైనా సారిక.సంయుక్త మీనన్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.జ్యోతి ప్రజ్వలన అనంతరం వారు మాల్‌లోని అన్ని విభాగాల్లో తిరిగి.మంచి పట్టువస్త్రాలతో పాటు ఆకర్షణీయ వస్త్రాలు మాల్‌లో అందుబాటులో ఉన్నాయని వ్యాఖ్యానించారు.

# మైనారిటీ విద్యార్థులకు డిఎస్సీ 2024 ఉచిత కోచింగ్

**- రాష్ట్ర న్యాయ, మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**విజయవాడ నవంబర్ 27, ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని మైనార్టీల విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ బద్ధంగా చర్యలు తీసుకోవడమే కాకుండా అమలు చేస్తున్నదని రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో డీ ఎస్ సి 2024 ను కూటమి ప్రభుత్వం నిర్వహించబోతున్నదని తెలిపారు. ఇందులో భాగంగా డీఎస్ సి కి హాజరయ్యే రాష్ట్రంలోని మైనార్టీ వర్గాలకు చెందిన విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. మైనారిటీ విద్యార్థులైన ముస్లింలు, క్రైస్తవులు (బి సి సి ), సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీ లు తదితరులుకు ఉచిత కోచింగ్ ప్రోగ్రామ్‌ను అందించడానికి అర్హులైన సంస్థల నుండి దరఖాస్తులను ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు. మైనార్టీ సంక్షేమ శాఖ ద్వారా రాష్ట్రంలోని ప్రఖ్యాత ప్రైవేట్ సంస్థలతో ఎంప్యానెల్ చేయడం ద్వారా ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు వెల్లడించారు... ఇందుకోసం రాష్ట్రంలోని ఆసక్తిగల సంస్థలు, అభ్యర్థులు వెబ్‌సైట్:పోర్టల్ ద్వారా లేదా డైరెక్టర్ కార్యాలయం, మైనారిటీల విద్యా అభివృద్ధి కేంద్రం, స్వాతి థియేటర్ ఎదురుగా, భవానీపురం, విజయవాడ520012కి డిసెంబర్ 10 నా లేదా అంతకు ముందు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఇతర ముఖ్య వివరాలు తెలుసుకొనుటకు 08662970567 సంప్రదించవచ్చునని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో మైనార్టీల అభివృద్ధికి సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి మైనారిటీలందరూ సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు.

# కార్తికంలో 'పార్వతీ శతకం'



పార్వతి శతకం గ్రంధం ఆవిష్కరణ సభలో కవి,స్వీయకర్తలు

**శ్రీకాళహస్తి,నవంబర్ 27 ప్రభాతవార్త** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తి. మిగిలిన నాలుగు లింగాలు తమిళనాడులో వెలసి భక్తుల కొంగుబంగారంగా విరాలజిల్లుతుండగా మనిషి మనుగడకు ఆయువు పట్టు అయిన వాయువు రూపంలో ఇక్కడ స్వామి వెలసి భక్తుల మనోరధాన్ని తీర్చుతున్నారు.ఇక్కడ అమ్మవారు జ్ఞాన ప్రసూనాంబ దేవిగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.ఈ దివ్యక్షేత్రం గురించి అష్టదిగ్గాజాల్లో ఒకరైన ధూర్జటి మహాకవి విపులంగా తన గ్రంధాల్లో పేర్కొన్నారు.అంతేకాక ఈ దివ్యక్షేత్రంపై ధూర్జటి శతకం కూడా ఉంది. శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం గురించి ఇక్కడ గిరి ప్రదక్షిణ గురించి చాగంటి కోటేశ్వరరావు మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో వివరించిన తరువాత ప్రతి పౌర్ణమి నాడు రాత్రి గిరి ప్రదక్షిణం నిర్వహిస్తున్నారు.ఈ ఉత్స వాన్ని ఎనలేని ప్రాధాన్యత సంతరించుకుంది. హాస్యబ్రహ్మ శంకర నారాయణ ఇక్కడ వెలసిన దేవేరి పార్వతి దేవి(జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారు) శతకాన్ని రచించారు. దీనిని కార్తీక మాసం సందర్భంగా బుధవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న కార్తీక మాసోత్స వాల సాంస్కృతిక కార్యక్రమాల వేదిక మీద ఆవిష్కరించారు.ఈ కార్యక్రమాలకు చిత్తూరులోని శ్రీతం కళాశాల ప్రిన్సి పల్ నయనారు వెంకటాచలపతి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాదుకు చెందిన రమ్యానాయుడు, సారధ్యంలో రాగ,రమ్య సంస్థచే సంగీత,నృత్య,సాహిత్య కార్యక్రమాలను నిర్వహించారు.ఈ కార్యక్రమాలు కన్నుల పండువగా సాగాయి. ఈ సందర్భంగా గ్రంధ కర్త శంకరనారాయణ మాట్లాడుతూ తాను ఈ శతకం రాయటానికి స్ఫూర్తి ధూర్జటి మహాకవి అన్నారు.ఈ శతకాన్ని శ్రీతం కళాశాల డీన్ ప్రొఫేసర్ నందం సాంబశివరావుకు అంకితం ఇస్తున్నట్లు ప్రకటించి ఆయనకు అందించారు.ఈ వేదిక మీద నృత్య గురువులు మంగళం పల్లి మాధురి, జానకి, పద్మలతలు తమ శిష్యబృందంచే ప్రదర్శనలు సభికులను ఆకట్టుకున్నాయి.

# పశ్చిమ రైల్వేలో హైస్పీడ్ రైలు మార్గం పనులు

**- తెలుగు రాష్ట్రాల నుంచి గుజరాత్ వెళ్లే రైళ్ల రాకపోకలలో మార్పులు**

**గుంతకల్లు రైల్వే,నవంబరు 27,ప్రభాతవార్త** పశ్చిమ రైల్వే జోన్ పరిధిలో యుద్ధ ప్రాతి పదికన జరుగుతున్న నేషనల్ హైస్పీడ్ రైల్ కార్పొరేషన్(ఎన్‌హెచ్ఎస్ఆర్‌సిఎల్),రైల్ ల్యాండ్ డెవలప్‌మెంట్ అథారిటీ(ఆర్ఎల్‌డిఏ) పనుల కారణంగా గుజరాత్‌లోని ప్రధాన వాణిజ్య నగరమైన అహ్మదాబాద్ వెళ్లే రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. చెన్నైసెంట్రల్ నుంచి అహ్మదాబాద్ వెళ్లే నెంబర్ 20953సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఇకనుంచి వత్వా నుంచి రాకపోకలు సాగిస్తోంది. చెన్నై-అహ్మదాబాద్-చెన్నైల మద్య తిరిగే నెంబర్ 12655/56 నవజీవన్ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ అసర్వా నుంచి రాక పోకలు సాగిస్తోంది. అహ్మదాబాద్- యశ్వంత్‌పూర్-అహ్మదాబాద్‌ల మద్య తిరిగే నెంబర్ 22689/90వీక్లీ సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, అహ్మదా బాద్-చెన్నై సెంట్రల్-అహ్మదాబాద్‌ల మద్య తిరిగే నెంబర్ 22920/19హంసఫర్ ఎక్ స్ప్రెస్ రైళ్లు ఇకపై రాజ్‌కోట్ నుంచి రాకపోకలు సాగిస్తాయి. రామేశ్వరం నుంచి ఓఖా వెళ్లే నెంబర్ 16733ఓఖా ఎక్స్‌ప్రెస్,విశాఖపట్నం నుంచి గాంధీధామ్ వెళ్లే నెంబర్ 20803ఎక్స్‌ప్రెస్ రైళ్లు మనిననగర్,సబర్మతిలలో నిలుస్తాయి. అలాగే బెంగళూరు నుంచి గాంధీధామ్ వెళ్లే నెంబర్ 16506,బెంగళూరు నుంచి జోధ్‌పూర్ వెళ్లే నెంబర్ 16534,బెంగళూరు నుంచి జోధ్‌పూర్ వెళ్లే నెంబర్ 16508,మైసూర్ నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 16210,బెంగళూరు నుంచి అజ్మీర్ వెళ్లే నెంబర్ 16532గరీబ్ నవాజ్ ఎక్స్‌ప్రెస్, కొచ్చువేళి నుంచి శ్రీగంగా నగర్ వెళ్లే నెంబర్ 16312,కొచ్చువేళి నుంచి భావనగర్ వెళ్లే నెంబర్ 19259ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మనిన నగర్,సబర్మతిలలో నిలుస్తాయి.

# పాఠశాల విద్యలో మార్పులు తీసుకొస్తున్నాం

## విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్



మాట్లాడుతున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్

**అనంతపురం న్యూటౌన్, నవంబర్ 27 ప్రభాతవార్త** పాఠశాల విద్యలో సమూల మార్పులు తీసుకొస్తున్నామని ఏపి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కోన శశిధర్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం నగర శివారు ఎరా ఇంటర్నేషనల్ స్కూల్లో ఆరు రోజుల పాటు నిర్వహిస్తున్న లీడర్ షిప్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను ప్రిన్సిపల్ సెక్రెటరీ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రెటరీ మాట్లాడుతూ...పాఠశాల విద్యలో ఫలితాలు బాగుండాలని, విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు చెప్పాలన్నారు. మన వద్ద ఉత్తమ ఉపాధ్యాయులు,, ఉత్తమ విద్యార్థులు, ఉత్తమ మౌళిక సదుపాయాలు ఉన్నాయని, మంచి పాఠశాలలు ఉన్నాయని, టీచర్ల కొరతలేదని, అయితే ఫలితాలు ఎందుకు తక్కువగా వస్తున్నాయో ప్రతి ఒక్కరు ఆలోచించాలని, ఇందులో నాణ్యత కొరత ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్నారు. మంచి ఫలితాల కోసం శిక్షణ అనేది ఎంతో ముఖ్యమన్నారు. కేంద్రం శిక్షణ కార్యక్రమాలను ఖచ్చితంగా చేయాలని చెప్పడం జరిగిందని, ప్రభుత్వ క్షణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోందన్నారు. మార్పు తీసుకురావడంలో భాగంగా ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో 46 యాప్‌లు ఉండగా, వాటన్నిటిని కలిపి ఒకటి, రెండు యాప్‌లను చేస్తున్నామని, వాటిలోనే అన్ని అంశాలు వచ్చేలా చూస్తున్నామన్నారు. ఎంఈవోలు, హెచ్ఎంలు ముఖ్యంగా మూడు విషయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అవి లర్నింగ్ అవుట్ కం బాగుండాలని, తాను, జిల్లా కలెక్టర్, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అందరూ అడగబోయేది ఫలితాల గురించేనని, చివరికి మంచి ఫలితాలు రావడం ముఖ్యమన్నారు. పాఠశాల విద్యకు అత్యవసర చికిత్స చేయాల్సి న అవసరం ఉందని, పాఠశాలలో ఫలితాలు రాకపోవడానికి నాయకత్వ లోపం కారణమని, నాయకత్వ లోపం ఉండకుండా చూసుకోవాలన్నారు. పాఠశాల విద్యలో మార్పులు తీసుకురావడానికి ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి అందరూ ప్రయత్నిస్తున్నామన్నారు. పిల్లల్లో కూడా మార్పు తీసుకురావచ్చని, ఉపాధ్యాయులు, హెచ్ఎంలు, ఎంఈవోలు చేయాల్సి ంది నాయకత్వాన్ని అందించాల్సి ఉందన్నారు. ఉపాధ్యాయులు తరగతులకు పాఠాలు చెబుతున్నారని, పిల్లలకు చెప్పడం లేదని, వారికి అర్థమయ్యేలా పాఠాలు బోధించాలన్నారు. ట్యాబ్‌ల వల్ల మంచి జరగడం లేదని హెచ్ఎంలు, ఎంఈవోలు, చెప్పగా...చిన్న పిల్లలకు చెడు ఆలోచనలు వస్తే సమాజానికి, దేశానికి ప్రమాదమని, ట్యాబ్స్ పై చర్చిస్తామన్నారు. .

# ఠాగూర్ లైబ్రరీ విద్యార్థులకు స్టడీ ప్యాడ్స్ పంపిణీ..



**విజయవాడ,నవంబరు 27,ప్రభాత వార్తప్రతినిధి:** విజయవాడ గవర్నర్ పేట, ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో బుధవారం సుంకేసుల లక్ష్మీ కార్తీక పుట్టినరోజు సంధర్భంగా ఖతార్ లో ఉంటున్న వారి తల్లితండ్రులు సుంకేశుల సత్యనారాయణ హరితవిద్యార్దులకు స్టడి ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రంథాలయాదికారిణి కె.రమా దేవి మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధి కొరకు వారు అందించిన ఈ తోడ్పాటు ఎంతో ముదావహం అన్నారు. ఈ పుట్టిన రోజును పురస్కరించుకుని 5 వేల రూపాయల విలువ గల 50 స్టడీ ప్యాడ్స్ విద్యార్థులకు అందచేశారున్నారు. తమ లైబ్రరీలో పోటీ పరీక్షలకు హజరయ్యేవారికి అవసరమైన పుస్తకాలు,సాంకేతిక సమాచారం అందుబాటులో ఉంచుతామన్నారు.తమ లైబ్రరీ అధ్యయన కేంద్రంగా ప్రభుత్వ నిర్దేశిత వేళల్లో అందుబాటులో ఉంటుందన్నారు.సివిల్స్,గ్రూప్స్ కు అవసరమైన మెటీరియల్ తమ వద్ద ఉందన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని , విద్యార్థులు, గ్రంధాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్రాంక్‌వీడియో ఉదంతంపై బిగ్‌బాస్ ఫేమ్‌పై కేసు

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల అలిపిరి నడకదారిలో కొంతకాలం క్రిందట 7వమైలు వద్ద చిరుతపులిసంచారం పేరుతో వీడియోతీసి భక్తులను భయబ్రాంతులకు గురిచేసిన ఉదంతంలో ఎట్టకేలకు బిగ్‌బాస్ ఫేమ్‌పై కేసు నమోదైంది. టిటిడి అధికారులు ఈ ఘటనపై తీవ్రంగా పరిగణిస్తూ విజిలెన్స్‌ద్వారా పోలీసులకు బిగ్‌బాస్‌ఫేమ్ ప్రియాంకజైన్, బుల్లితెరనటుడు శివకుమార్‌పై కేసు పెట్టారు.ఈ కేసు పోలీసులు విచారణ చేపట్టనున్నారు.

# హిజ్రా లీడర్ హాసిని దారుణ హత్య



**కొడవలూరు(నెల్లూరు), నవంబర్ 27, ప్రభాతవార్త** రాయలసీమ హిజ్రా నాయకురాలు హాసిని మంగళవారం రాత్రి హత్యకు గురైన సంఘటన తపా తోపు రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. హాసిని విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న మాహ లక్ష్మమ్మ గుడి నందు పూజ కార్యక్రమాల్లో పాల్గొని అక్కడి నుండి తిరిగి తన కారులో నెల్లూరుకి వెళ్తుండగా రైల్వే అండర్ బ్రిడ్జి కింద ఆమె కారును వెనుక నుంచి వస్తున్న కారు ఎదురుగా వస్తున్న కారు అడ్డగించి గుర్తు తెలియని వ్యక్తులు విచక్షణా రహితంగా కత్తులతో పొడిచి అక్కడి నుంచి పరారైనట్లు తదుపరి ఆమెను 108 వాహనంలో నెల్లూరు ప్రైవేట్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలోనే మృతి చెందినట్లు వెల్లడించారు. ఈ ఘటనపై సీఐ సురేంద్రబాబు, విడవలూరు కొడవలూరు ఎస్సైలు హంతకుల కోసం గాలింపులు చేపట్టారు.

కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ దురదృష్ట సంఘటన తెలుసుకున్న నెల్లూరు, తిరుపతి జిల్లాలు హిజ్రాయిలు వందల సంఖ్యలో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు చేరుకుని కన్నీరు మున్నిరయ్యారు. మృత్యురాలు హాసిని పార్లపల్లి గ్రామానికి చెందిన హిజ్రా చిన్న వయసులోనే ఊరు విడిచి వెళ్లిపోయారు. పుట్టుక గ్రామం మర్చిపోకూడదని సంకల్పంతో మహాలక్ష్మమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేయాలని తోడ్పడ్డారు. దురదృష్ట శాతం కొంతమంది వలన మృత్యు వార్త వినాల్సి వచ్చిందని పార్లపల్లి స్థానిక ప్రజలు శోకసముద్రంలో మునిగిపోయారు.

# అదానీ సోలార్ ప్రాజెక్టు విషయాన్ని సిఎం చంద్రబాబు పరిశీలిస్తున్నారు :ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి: ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నాన్‌స్టాప్ భేటీలతో బిజీబిజీగా గడుపుతున్నారు.. కేంద్రమంత్రులు గజేంద్రసింగ్ షెకావత్, సీఆర్ పాటిల్, అశ్విని వైష్ణవ్, నిర్మలా సీతారామన్ ఇలా పలువురు నేతలతో భేటీ అయిన పవన్ కల్యాణ్.. రాష్ట్రానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చలు జరిపారు.. పవన్ కల్యాణ్ బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీ కానున్నారు. దానికి ముందు పలువురు కేంద్ర మంత్రులతో భేటీ అవుతున్నారు. ఈ క్రమంలో కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్ ను పవన్ కల్యాణ్ కలిశారు.. ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని, దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ వేలంలో మెరుగైన ఫలితాలు వస్తాయని తెలియచేశారు. ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటీకి ముందు పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. గత ప్రభుత్వం అనేక అవకతవకలకు పాల్పడిందంటూ పేర్కొన్నారు. దీంతోపాటు.. ఆదానీ కేసు గురించి కూడా మాట్లాడారు.. అదానీ సోలార్ ప్రాజెక్టు విషయంలో సీఎం చంద్రబాబు పరిశీలిస్తున్నారంటూ పేర్కొన్నారు. అదానీ పవర్ విషయంలో లోతుగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ విషయంలో అంతర్జాతీయ స్థాయిలో ఏం జరిగింది అన్నది తెలుసుకోవాల్సి ఉందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.దీనిపై మంత్రివర్గం కూడా చర్చిస్తోందన్నారు.గత ప్రభుత్వంలో అనేక అవకతవకలు జరిగాయన్నారు. స్వయంగా అప్పటి సీ ఎం గా వ్యవహరించిన వైఎస్ జగన్మోహనరెడ్డి స్వయంగా పలు అవి నీతి, అవక తవకలు బంగ్లాదేశ్ లో ఇస్కాన్ ప్రచార కుడు చిన్మయి కృష్ణదాస్ అరెస్టును పవన్ కల్యాణ్ ఖండించారు. దీనిపై కలసికట్టుగా పోరాడదామని పిలుపునిచ్చారు. హిందువులను లక్ష్యంగా చేసుకున్న తీరు తమను తీవ్రంగా కలచివేస్తోందని



తెలిపారు. హిందువులపై అఘాయిత్యాలను ఆపాలని బంగ్లాదేశ్ ప్రభుత్వ తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్‌కు విజ్ఞప్తి చేశారు. బంగ్లాదేశ్ ఏర్పాటు కోసం భారత సైన్యం రక్తం చిందించిందని గుర్తుచేశారు. ఇందుకోసం దేశ వనరులు ఖర్చవడంతో పాటు మన ఆర్మీ జవాన్లు ప్రాణాలు కోల్పోయారని పవన్ ట్వీట్ చేశారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింస చాలా బాధాకరమని.. తీవ్ర ఆవేదన చెందుతున్నామంటూ పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. బంగ్లాదేశ్ ఏర్పడిందే భారత సైన్యం త్యాగాలతో అని.. భారత్ లో మైనార్టీలను ఎలా చూస్తున్నాం, అక్కడ మైనార్టీ హిందువులను ఎలా చూస్తున్నారు..? అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. పాలస్తీనాలో ఏదైనా జరిగితే స్పందించే ప్రముఖులు, బంగ్లాదేశ్‌లో జరిగే అంశాలపై ఎందుకు స్పందించరన్నారు.

# రాష్ట్రంలో నూతన పారిశ్రామిక విధానం 4.0ను క్రియాశీలకంగా అమలు

## - ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్‌కు స్పెషల్ ప్యాకేజీ కింద ప్రోత్సాహకాలు

## - ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు చెందిన సమీకృత స్టీల్ ప్లాంట్ కు పారిశ్రామిక రాయితీలు

**విజయవాడ,నవంబరు 27,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానం 4.0ను క్రియాశీలకంగా అమలు చేస్తోంది. ఈ క్రమంలోఅనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ సంస్థకు చెందిన సమీకృత స్టీల్ ప్లాంట్ కు పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు ప్రభుత్వం పాలనానుమతి ఇచ్చింది. కొత్త పారిశ్రామిక అభివృద్ధి విధానం 4.0 ప్రకారం ప్రోత్సాహకాలు కల్పనకు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్. యువరాజ్ ఉత్తర్వులు ఇచ్చారు. ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ సంస్థ 2 దశల్లో ఏడాదికి 17 8 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థంతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. మొదటి దశలో 7.3 మిలియన్ టన్నులు ఉత్పత్తి సామర్థంతో స్టీల్ ప్లాంట్ నిర్మాణం చేయనుంది. రెండో దశలో 10.5 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తి సామర్థంతో ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. రెండు దశల్లోనూ 60 వేల ఎకరాల్లో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని మిట్టల్ సంస్థ ప్రతిపాదన చేసింది. రెండు దశల్లోనూ రూ.1,35,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్టు వెల్లడించింది. మొత్తంగా 55,000 మందికి ఉద్యోగాలు కల్పించినట్టు ఆర్సెలర్ మిట్టల్ స్పష్టం చేసింది. 2029 నాటికి మొదటి దశ 2033 నాటికి రెండోదశ యూనిట్లను పూర్తి చేయాలని నిర్ణయించింది. మూలధన పెట్టుబడిపై 50 ప్రోత్సాహకాన్ని ఇవ్వాలని నిర్ణయించింది. తిరుపతి జిల్లా శ్రీసిటీలో ఎల్జి మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కు ప్రోత్సాహకాలను ఇచ్చేందుకు ప్రభుత్వం పాలనానుమతి ఇచ్చింది. నూతన పారిశ్రామిక విధానం 4.0 మేరకు ఎల్జి ఉపకరణాల ఉత్పత్తి ప్లాంట్ కు పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేసింది. రిఫ్రిజిరేటర్లు ఎయిర్ కండిషనర్లు వాషింగ్ మెషిన్లు కంప్రెసర్ల ఉత్పత్తికి ఎల్జి యూనిట్ ప్రారంభించనుంది. 5000 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు ఎల్జి ఎలక్ట్రానిక్స్ పెడుతుందని ప్రభుత్వం పేర్కొంది. ప్లాంట్ ఏర్పాటుకు శ్రీసీటిలో 247 ఎకరాలు అవసరం అని ఎల్ జి ఎలక్ట్రానిక్స్ సంస్థ తెలిపింది. ఇందులో 188 ఎకరాలను సేకరణకు ప్రభుత్వం ఏపీ ఐఐసీకి అనుమతి ఇచ్చింది. వాస్తవ ధరకే భూ కేటాయింపులు చేయాలని నిర్ణయించింది. రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సిఫార్సు మేరకు ఎల్ జీ ఎలక్ట్రానిక్స్ కు స్పెషల్ ప్యాకేజీ కింద ప్రోత్సాహకాలు ఇవ్వనుంది. మొత్తం పెట్టుబడులపై 100 శాతం ఆర్థిక ప్రోత్సాహకాలు 20 ఏళ్ల పాటు ఇచ్చేందుకు నిర్ణయించింది. స్టాంప్ డ్యూటీ రిజిస్ట్రేషన్ చార్జీల మినహాయింపు ఇవ్వనుంది. 20 ఏళ్ల పాటు 100 శాతం సబ్సిడీతో నీటి సరఫరాకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. 20 ఏళ్ల పాటు 100 శాతం విద్యుత్ డ్యూటీ మినహాయింపుకు ఆమోదం తెలిపింది. 5 ఏళ్ల పాటు ఉత్పత్తి ప్లాంట్ లో పని చేసే కార్మికులకు నైపుణ్యాభివృద్ధి సబ్సిడీ కింద నెలకు 6 వేల చొప్పున ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది.



- కేంద్రమంత్రి భూపేంద్ర యాదవ్‌తో పవన్ కళ్యాణ్ బేటీ

# ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలి

## - ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే ఈ - వేలంలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. ఎర్రచందనం అమ్మకాలు, ఎగుమతుల ప్రక్రియను సింగల్ విండో విధానానికి మార్చాలని కోరారు. కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌ను ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కలుసుకున్నారు. ఈ విషయాన్ని బేటీలో పవన్ కేంద్రమంత్రికి తెలియచేశారు. ఎర్రచందనం రక్షణ, స్మగ్లింగ్ నిరోధం, దుంగల అమ్మకం విషయంలో అనుసరిస్తున్న విధానాల మీద కేంద్ర మంత్రితో చర్చించారు.

పవన్ కల్యాణ్ కేంద్ర మంత్రి దృష్టికి ఈ విషయాలు తీసుకువచ్చారు. బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా ఇటీవల ప్రతిపాదించిన ప్రకారం ఎర్రచందనం అమ్మకం, ఎగుమతి చేసే విషయంలో సింగిల్ విండో విధానం ఉంటే మేలు జరుగుతుంది. ఈ విధానానికి ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ కస్టోడియన్ గా వ్యవహరిస్తుంది. ఈ ప్రతిపాదనను పరిశీలించలరు. ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో ఎర్రచందనం గ్రేడింగ్, వేలం, ఎగుమతి సాగిస్తుంది. తద్వారా ఈవేలం ద్వారా రెవెన్యూ పెరుగుతుందన్నారు. ఎర్రచందనం అరుదైన వృక్ష సంపద. ఆంధ్ర ప్రదేశ్ అటవీ ప్రాంతంలోనే పెరుగుతుంది. ఈ క్రమంలో కేంద్రం నిబంధనలను సవరించి ఆంధ్రప్రదేశ్ వెలుపల పట్టుబడిన ఎర్రచందనం సైతం సింగిల్ విండో వేలంలో భాగం కస్టోడియన్ గా ఉండే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికే దక్కేలా చూడాలి. దీనివల్ల ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో పట్టుబడిన ఎర్రచందనం అమ్ముకోవడానికి కుదరదు. అమ్మకాలు, ఎగుమతులు ఒకే విధానం ద్వారా కొనసాగుతుంది. కేంద్ర పర్యవేక్షణతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కస్టోడియన్ గా కొనసాగుతుందని పవన్ కళ్యాణ్ వివరించారు.

# గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం' ఈగల్ ' యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ ఏర్పాటు : హోంమంత్రి అనిత

## -ముఖ్యమంత్రి చేతులమీదుగా త్వరలోనే ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబర్ ఆవిష్కరణ

**విజయవాడ.నవంబర్,27,ప్రభాతవార్తప్రతినిది;** గంజాయి, డ్రగ్స్ నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన యాంటి నార్కోటిక్స్ టాస్క్ ఫోర్స్ కు ఈగల్ పేరును నిర్ణయించినట్లు హోంమంత్రి వంగపూడి అనిత వెల్లడించారు. అక్రమ, అసాంఘిక, సంఘ విద్రోహ శక్తుల పీచమణిచేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పేరును సరిగ్గా సూచించారని హోంమంత్రి పేర్కొన్నారు. సచివాలయంలో బుధవారం జరిగిన మంత్రుల సబ్ కమిటీలో హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. గంజాయి సాగు, సరఫరాపై ఉక్కుపాదం మోపేలా ప్రతి జిల్లాలో నార్కోటిక్ కంట్రోల్ సెల్, నార్కోటిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజలను చైతన్యపరచి డ్రగ్స్ వాడకాన్నీ పూర్తిగా నిరోధిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఖిమహ సంకల్పంఖి పేరుతో భారీ అవగాహన సదస్సుల నిర్వహణకు కసరత్తు జరుగుతోందన్నారు. స్లోగన్స్, ప్లెడ్జ్ లతో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామస్థాయి కమిటీల ద్వారా అవగాహన సదస్సుల నిర్వహణకు ప్రణాళిక రచిస్తున్నట్లు తెలిపారు. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీలు, గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని యువతను భాగస్వామ్య చేసి పెద్దఎత్తున క్యాంపెయిన్లు నిర్వహించనున్నట్లు స్పష్టం చేశారు. అవగాహన సదస్సులతో పాటు ఐ అండ్ పీఆర్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ల భాగస్వామ్యంతో ప్రచారం కల్పించి ప్రక్షాళన చేవడతావమన్నారు. ముఖ్య మంత్రి చేతులమీదుగా త్వరలోనే ఈగల్ 1972 టోల్ ఫ్రీ నంబర్ ఆవిష్కరించున్నట్లు హోంమంత్రి స్పష్టం చేశారు. ఎక్కడ గంజాయి, డ్రగ్స్ గురించిన సమాచారం తెలియ పరచినా సత్వరమే స్పందించి చర్యలు తీసుకునేలా పటిష్ఠ వ్యవస్థను రూపొందిస్తున్నామన్నారు. గంజాయి సాగు, సరఫరాపై డేగకన్నేసి నిశితంగా నిఘా పెట్టనున్నట్లు హోంమంత్రి పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ గమ్యస్థానాలను అంతమొందిస్తామన్నారు. జాయింట్ టాస్క్ ఫోర్స్ ద్వారా గంజాయి రవాణా మార్గాలను మట్టుబెడతామన్నారు. అత్యాధునిక టెక్నాలజీ వినియోగంతో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు అడుగులు వేస్తున్నామన్నారు. జీపీఎస్, ఆర్ఎఫ్ఐడీ, ట్రాకింగ్ సిస్టం, ఏఐ ఆధారిత సీసీ నిఘా, ఫేసియల్ రికగ్నిషన్, ప్రొఫైలింగ్, సోషల్ మీడియా మానిటరింగ్, డిజిటల్ ఫోరెన్సిక్, సైబర్ ఇంటెలిజెన్స్, ఐటీ టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు.



యాంటీ నారోటిక్స్‌పై జరిగిప మంత్రివర్గ ఉప సంఘంలో ఈగల్ వివరాలు వెల్లడిస్తున్న హోంమంత్రి అనిత

పోలీస్, జీఏడీ, వైద్య, అటవీశాఖ, జిల్లాలలోని అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుని క్షేత్రస్థాయిలో తుదముట్టించనున్నట్లు చెప్పారు. విద్య, మున్సిపల్, రవాణా, యువజన, గిరిజన శాఖల సహకారంతో ముందుకు వెళతామన్నారు. రాబోయే ఆరు నెలల్లో గంజాయిని అంతమొందించే దిశగా అన్ని మార్గాలపైనా దృష్టిసారిస్తామని హోంమంత్రి తెలిపారు. గంజాయి, డ్రగ్స్ నియంత్రణపై జరిగిన మంత్రుల కమిటీ భేటీలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, వైద్యశాఖ మంత్రి సత్యకుమార్ , స్త్రీ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ మంత్రి సంధ్యారాణి, ఎక్సైజ్, మైనింగ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రలు పాల్గొన్నారు.

# ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో ర్యాంప్ స్కీమ్

## ఎపియమ్‌యస్‌యమ్ఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్

**సచివాలయం. నవంబర్ 27. ప్రభాతవార్త.** యమ్ యస్ యమ్ ఈ ల పని తీరును మెరుగు పరచడం మరియు అభివృద్ధి వేగవంతం చేయడం కోసం ప్రపంచ బ్యాంకు వారి ఆర్థిక సహకారంతో కేంద్ర ప్రభుత్వం ర్యాంప్ అనే స్కీమును ప్రకటించిందని ఎపియమ్‌యస్ యమ్ఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తెలిపారు. ర్యాంప్‌లోని ఒక అంశమైన యమ్ యస్ యమ్ ఈ ల పార్మలైజేషన్‌లో భాగంగా రాష్ట్రంలోని అన్ని యమ్ యస్ యమ్ ఈ లను సర్వే చేయడనం కోసం ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా జివోను జారీ చేసిందన్నారు. ఈ సర్వే ద్వారా తయారీ, సేవ మరియు వాణిజ్య రంగాలలోని అన్ని యమ్ యస్ యమ్ ఈ లను సర్వే చేసి వాటిని డిజిటల్ ప్లాట్ ఫామ్‌లోనికి తీసుకువచ్చి ఏపీయమ్ యస్ యమ్ ఈ సన్ పోర్టల్‌కు అనుసంధానించడం, నమోదు కాని వ్యాపారాలను ఉద్యమ అసిస్ట్‌లో నమోదు చేయడంను ఈ యమ్ యస్ యమ్ ఈ పార్మలైజ్ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఈ సర్వే కోసం యమ్ యస్ యమ్ ఈ సర్వే అండ్ సపోర్ట్ అనే మొబైల్ యాప్‌ను రూపొందించడం జరిగిందన్నారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో జీవిఎస్‌డబ్యుఎస్ డిపార్టుమెంటుకు చెందిన ఉద్యోలందరు ఈ సర్వేను 29.11.2024 నుండి 01.02.2025 వరకు చేస్తారన్నారు. ఎంపీడీవోలు, మున్సిపల్ కమీషనర్‌లు మరియు అడిషినల్ డెవలప్‌మెంట్ కమీషనర్లు ద్వారా ఈ సర్వే పురోగతిని జిల్లా పరిశ్రమల కేంద్రం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తుందన్నారు. ఈ సర్వే ద్వారా రాష్ట్రంలో ఉన్న అన్ని యమ్ యస్ యమ్ ఈ ల డేటా బేస్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. వివిధ కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల పథకాలపై అవగాహన కల్పించడం, మహిళలు మరియు ఎస్టీ, ఎస్సీ పారిశ్రామిక వేత్తల నైపుణ్యాలను అభివృద్ధి పరచడం, సర్వేలో గుర్తించిన నమోదు కాని యమ్ యస్ యమ్ ఈలకు అవగాహన శిబిరాలు నిర్వహించి ఉద్యమ లేదా ఉద్యం అసిస్ట్ ద్వారా నమోదు చేస్తారన్నారు. ఇలా చేయడం వలన వివిధ రకాల ప్రభుత్వ ప్రోత్సహకాలను పొందేందుకు అర్హులు అవుతారన్నారు. అలాగే బ్యాంకు రుణ సదుపాయాలు సులభతరం అవుతాయన్నారు. రాష్ట్రంలో ఉన్నటు వంటి ఎస్‌హెచ్‌జీ ఉమెన్ ఎంటర్‌ప్రజెస్ సర్వే చేసి వాటిని కూడా ఉద్యమ రిజిస్ట్రేషన్‌లోకి తీసుకురావటం జరుగుతుందన్నారు. కావున యమ్ యస్ యమ్ ఈ అసోసియేషన్లు, ఇతర పరిశ్రమల అసోషియేషన్లు, వర్తక, వాణిజ్య సంఘాలు సర్వే టీమ్‌కు సహకరించి సర్వేకు అవసరమైన వివరాలు అందించాలని ఏపీయమ్ యస్ యమ్ ఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోరారు.

# క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

## ఎల్బీ స్టేడియంలో సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యే వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## 95 అసెంబ్లీ నియోజకవర్గాలు, జిహెచ్ఎంసి పరిధిలో 200 ప్రాంతాల్లో క్రిస్మస్ వేడుకలు

## క్రిస్మస్ సెలబ్రేషన్ కమిటీ సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి



బుధవారం క్రిస్మస్ వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్షిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, నవంబరు27:** ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. క్రిస్మస్ వేడుకల నిర్వహణపై బుధవారం ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సెలెబ్రేషన్ కమిటీ సభ్యులు, ఉన్నత అధికారులతో సమీక్షించారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రెండు వందల ప్రాంతాలు, 95 అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాష్ట్ర ప్రభుత్వం తరఫున నిర్వహించే క్రిస్మస్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. క్రిస్మస్ వేడుకలు నిర్వహణ సందర్భంగా జిహెచ్ఎంసి తో పాటు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా కమిటీలు వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎల్‌బి స్టేడియంలో జరిగే క్రిస్మస్ వేడుకలకు సిఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. సీఎం హాజరవుతున్న వేడుకలకు రాష్ట్రంలో ఉన్న అన్ని చర్చిల అధిపతులు పాల్గొనే విధంగా చూడాలన్నారు. అన్ని చర్చిల అధిపతులకు, క్రైస్తవ మత పెద్దలకు క్రిస్మస్ వేడుకల ఆహ్వానాలను అందజేయాలని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కు సూచించారు. సోషల్ వర్క్, మెడికల్, ఎడ్యుకేషన్, లిట్రరి, స్పోర్ట్స్, ఫైన్ ఆర్ట్స్ రంగాల్లో అవార్డులకు ఎం పికైన వారికి సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా లక్ష రూపాయలు, అదే విధంగా సోషల్ వర్క్, మెడికల్, ఎడ్యుకేషన్ అవార్డులకు ఎంపికైన సంస్థలకు రూ. 2లక్షల చెక్కులను అందిస్తామన్నారు. అవార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రధాన పత్రికల్లో నోటిఫికేషన్ వేయాలని క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సబితను ఆదేశించారు. క్రిస్మస్ వేడుకల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే విందుకు ఎలాంటి లోటు పాట్లు లేకుండా చూడాలన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి తఫ్సీర్ ఎక్బాల్, జీఏడి డైరెక్టర్ ఎస్. వెంకట్రావు, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ వీసీ ఎండీ కాంతి వెస్లీ, మాజీ ఎమ్మెల్యే క్రిస్టెన్ లాజరస్, తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సబిత తదితరులు పాల్గొన్నారు.

# ఎంవిఐ, ఎఎంవిఐల ఫీల్డ్ శిక్షణకు నిధులివ్వండి

## కేంద్ర మంత్రి గడ్కరీకి మంత్రి పొన్నం విజ్ఞప్తి



బుధవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త :** తెలంగాణలో ఎంవిఐలు, ఎఎంవిఐలకు నాణ్యమైన సాంకేతిక ఫీల్డ్ శిక్షణ ఇవ్వడానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. అలాగే, రాష్ట్రంలో 37 ఆటోమేటెడ్ వెహికిల్ ఫిట్‌నెస్ టెస్టింగ్‌స్టేషన్ల ఏర్పాటుకు పరిపాలనా అనుమతులు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు మంత్రి పొన్నం బుధవారం కేంద్రమంత్రి గడ్కరీతో ఢిల్లీలోని ఆయన నివాసంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో రవాణా శాఖ వాహనాల రిజిస్ట్రేషన్లను వాహన్ పోర్టల్‌కు డ్రైవింగ్ లైసెన్సులు, సారథి పోర్టల్‌కు మార్చడం, వాహన స్క్రాపింగ్ సౌకర్యాల ఏర్పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్‌నెస్ పార్కుల ఏర్పాటు రోడ్డు భద్రత కార్యక్రమాలను చేపడుతోందని చెప్పారు. రెండు రిజిస్టర్డ్ వెహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ కేంద్రాలు ఇప్పటికే ఆమోదింపబడ్డాయనీ, ఎలక్ట్రిక్ వాహనాల వాడకం, కొనుగోలును ప్రోత్సహించడానికి 100 శాతం రోడ్డు పన్ను, రిజిస్ట్రేషన్ ఫీజులు మినహాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఇటీవల 40 ఎకరాల ప్రభుత్వ భూమిని గుర్తించామనీ, అక్కడ ఢిల్లీలోని ఐడిఐఆర్ తరహాలో 15వ ఫైనాన్స్ కమిషన్ కింద హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియాలో డ్రైవర్లకు శిక్షణకు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ట్రైనింగ్ అండ్ రీసర్చ్ ఏర్పాటుకు అనుమతివ్వాలని విజ్ఞప్తి చేశారు. బహుళ లేన్ ఆటోమేటిక్ వెహికిల్స్ ఫిట్‌నెస్ టెస్టింగ్ స్టేషన్‌ను నిర్మించడానికి అనుమతి ఇవ్వాలనీ, రోడ్ సేఫ్టీ కోసం పబ్లిక్ వాహనాల పర్యవేక్షణ కోసం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలనికోరారు. ఇవి చార్జింగ్ స్టేషన్ల స్థాపనకు భారీ డిమాండ్, ఎప్ప టికప్పుడు అభివృద్ధి చెందుతున్న సాంకేతితకతను దృష్టిలో ఉంచుకుని సహకరించాలనీ, అందుబాటులో ఉన్న 21 డ్రైవింగ్ టెస్టింట్ ట్రాక్‌లను ఆటోమేట్ చేయడానికి మద్దతు ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా తన నియోజకవర్గం హుస్నాబాద్ లో పలు సింగిల్ రోడ్లను డబుల్ రోడ్లుగా విస్తరిం చేందుకు నిధులు మంజూరు చేయాలనీ, మంత్రి పొన్నం కేంద్ర మంత్రి గడ్కరీని కోరారు. మంత్రి వెంట ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, రఘురాం రెడ్డి, వంశీకృష్ణ, సురేష్ షెట్కార్ ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో తండ్రి, కొడుకు మృతి

## ముగ్గురికి తీవ్ర గాయాలు



ప్రమాదానికి గురైన కారు

**అల్లాదుర్గం, నవంబరు 26, ప్రభాతవార్త:** హైవే బ్రిడ్జిని కారు ఢీకొన్న సంఘటనలో తండ్రీ కొడుకులు మృతి చెందిన సంఘటన పోలీసు ఠాణా సమీపంలోని 161వ జాతీయ రహదారిపై బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి కథనం ప్రకారం రాజశేఖర్, తండ్రి శివరాజ్, తల్లి లక్ష్మీబాయి, తమ్ముడి భార్య అరుణ, కూతురు అనన్యలతో కలిసి బుధవారం హైద్రాబాద్ నుంచి బోధన్‌కు కారులో వెళుతుండగా మండల కేంద్రమైన అల్లాదుర్గం వద్దకు చేరుకోగానే బ్రిడ్జికి కారు బలంగా ఢీకొందన్నారు. క్షతగాత్రులను జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ రాజశేఖర్ మరణించాడన్నారు. మెరుగైన చికిత్స కోసం జోగిపేట ఆసుపత్రి నుంచి సంగారెడ్డి అసుపత్రికి తరలించగా తండ్రి శివరాజ్ కానరానిలోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడు శివరాజ్ మెడికల్ కళాశాల ప్రొఫెసర్‌గా గుర్తించారు. రోడ్డు ప్రమాదానికి గురైన వారందరూ నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందినవారన్నారు. మృతుడు రాజశేఖర్ సోదరుడు దేశ్‌ముఖ్ చంద్రశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రవీన్‌రెడ్డి వివరించారు.

# లగచర్ల గిరిజనులపై దాడి వాస్తవం

## ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్య

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** లగచర్లలో గిరిజనులపై పోలీసులు విచక్షణారహితంగా దాడి చేశారన్నది వాస్తవమని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. కొంతమంది పోలీసులు మద్యం మత్తులో ఇండ్లలోకి చొరబడి మహిళలని కూడా చూడకుండా ఇష్టమొచ్చినట్టు కొట్టినట్లు అక్కడి గిరిజన రైతులు, మహిళలు తమతో చెప్పినట్లు పేర్కొన్నారు. ఒక ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడిస్తూ బూటుకాళ్లతో చెప్పుకోలేని చోట తన్నారని కూడా మహిళలు విలపించినట్లు తెలిపారు. అంతేకాకుండా భూమిలిచ్చేందుకు సిద్ధంగా లేమని చెప్తున్నారని తెలిపారు. అక్కడి వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదించాలని కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. ఈ విష యంపై త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి కూడా ఎస్సీ, ఎస్టీ కమిషన్ తీసుకెళ్లాలని నిర్ణయించిందని వెల్లడించారు. ఇటీవల లగచర్ల గ్రామంతోపాటు చుట్టుపక్కల గ్రామాలను తమ కమిషన్ సందర్శించిందన్నారు. సంగారెడ్డి జైల్లో ఉన్న గిరిజనరైతులను స్వయంగా వెళ్లి కలిసిందని చెప్పారు.

# ఎఇ పోస్టులకు నేడు సర్టిఫికెట్ పరిశీలన

## హాజరు కాని వారికి 29న అవకాశం షెడ్యూల్ ప్రకటించిన టీజీపీఎస్సీ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్లలో అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ), మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నికల్ ఆఫీసర్ అండ్ జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ పోస్టులకి ఎంపికైన అభ్యర్థులకి రెండో విడతలో సర్టిఫికెట్ వెరిఫికేషన్ షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుధవారం ప్రకటించింది. గురువారం కమిషన్ కార్యాలయంలో సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను నిర్వహించనున్నట్టు తెలిపింది.

ఎవరైనా ఏదైనా కారణాలతో గురువారం(నవంబర్ 28) హాజరు కాకపోతే శుక్రవారం(నవంబర్ 29)న నిర్వహిం చనున్నట్టు కమిషన్ ప్రకటించింది. అభ్యర్థులు గురువారం ఉదయం 10.30 గంటగల నుంచి హాజరు కావాలని సూచించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పండగే

## రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారం

**షాద్‌నగర్, నవంబరు 27 ప్రభాతవార్త :** కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు పండగేనని దేశంలో ఎక్కడా లేని విధంగా 22 లక్షల మంది రైతులకు 18వేల కోట్లు రుణమాఫీ చేశామని, త్వరలోనే పాలమూరు జిల్లాలో జరిగే రైతు పండగ ద్వారా రుణమాఫీ అందని రైతులకు అందరికీ మూడువేల కోట్ల రూపాయలను అందజేయబోతు న్నామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నూతన మార్కెట్ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి మంత్రి తుమ్మల, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ నాగేశ్వర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, బీష్వ కిష్టయ్య, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన ప్రమాణస్వీకారోత్సవ సభలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్‌గా సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీఖాన్ బాబర్‌లతో పాటు మరో 12 మంది డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి మార్కెట్ యార్డు వరకు మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే శంకర్ వేలాది మంది కార్యకర్తలు, రైతులతో కలిసి రోడ్డుషో ద్వారా కార్యక్రమానికి తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పులు చేసిందని, వాటికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వడ్డీలు చెల్లిస్తూ పరిపాలనను కూడా సజావుగా సాగిస్తున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యవ సాయ రంగానికి ప్రాధాన్యతనిస్తూ 47 వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించారని కొని యాడారు. రంగారెడ్డి జిల్లా కొహిడలో వెయ్యి కోట్లతో నిర్మించనున్న మోడల్ మార్కెట్ ఎంతో ప్రయోజనాత్మకంగా ఉంటుందన్నారు.

**షాద్‌నగర్‌కు మంత్రి తుమ్మల వరాల జల్లు:** స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మంత్రి తుమ్మలను ప్రాంత అభివృద్ధి కోసం కొందుర్గు మండల వ్యవసాయ నూతన మార్కెట్ కమిటీని అదనంగా ఏర్పాటు చేయా లని కోరారు. అదేవిధంగా ఈ ప్రాంతంలో రైతుల సంక్షేమం కోసం పంటలను నిల్వ ఉంచుకోవడానికి కోల్డ్ స్టోరేజ్‌ను ఏర్పాటు చేయాలని విన్నవించగా మంత్రి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎంతో గొప్ప అభివృద్ధి సాధిస్తున్న ఈ ప్రాంతాన్ని తాను ప్రత్యేక దృష్టితో అభివృద్ధి చేస్తానని భరోసా ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యే శంకర్ మంత్రికి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నూతన కమిటీకి మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే శంకర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

28-11pg10.qxd:28-11pg10.qxd 01/01/01 7:08 AM Page 1



# ఐపిఎల్‌లో తెలుగు క్రికెటర్లు

## స్టార్ ప్లేయర్లపై యూత్ ఆధిక్యం
## వీరిపైనే ఫ్రాంచైజీల భారీ అంచనాలు



**ఢిల్లీ:** ఐపిఎల్ 2025 హంగామా మొదలైంది. ఐపిఎల్ ఉన్న 182 మంది ఆటగాళ్లలో 10వ వంతు ఆటగాళ్లు తెలుగు క్రికెటర్లే ఉన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ నుండి ఐపిఎల్ వేలంలో పాల్గొన్న క్రికెటర్లకు కళ్లు చెదిరే డిమాండ్ కనిపించింది. కొంతమంది సీనియర్స్, స్టార్ ఇమేజ్ ఉన్న క్రికెటర్స్ కంటే ఈ యువ తెలుగు క్రికెటర్లే ఎక్కువ ధర పలికారు. హైదరాబాద్లోనే పుట్టి, పెరిగిన ఫాస్ట్ బౌలర్ మొహమ్మద్ సిరాజ్‌కు ఐపిఎల్లో భారీ డిమాండ్ ఉంది. గతంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ప్రాతినిథ్యం వహించిన సిరాజును దక్కించుకునేందుకు గుజరాత్ టైటాన్స్, రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఆసక్తి చూపించడంతో రూ.2 కోట్ల బేస్ ప్రైస్ ఉన్న సిరాజ్ ధర ఏకంగా రూ.12.25 కోట్లకు పెరిగింది. తొలుత గుజరాత్, చెన్నై పోటాపోటీగా సిరాజ్ ధరను రూ. 8 కోట్ల ధర వరకు పెంచాయి. ఆ తరువాత గుజరాత్, బెంగళూరు జట్ల మధ్య పోటీ ఏర్పడింది. అంతిమంగా గుజరాత్ రూ.12.25 కోట్లు పెట్టి సిరాజును సొంతం చేసుకుంది.

ఐపిఎల్లో క్రేజ్ ఉన్న మరో హైదరాబాద్ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ. తిలక్‌ను వేలానికి ముందుగా ముంబై జట్టు రూ.8 కోట్లకు రీటెయిన్ చేసుకుంది. గత ఐపిఎల్ సీజన్లో అతను తన సత్తా చాటుకుని డిమాండ్ ఉన్న ప్లేయర్ అనిపించుకున్నాడు. మ్యాచ్ ఎలాంటి పరిస్థితిలో ఉన్నా సరే ఒత్తిడికి గురికాకుండా అగ్రెసివ్ స్టైల్లో బ్యాటింగ్ చేయడం అతడి ప్రత్యేకత. టీ20 ఫార్మాట్ వరుసగా మూడు సెంచరీలు చేసిన మొదటి బ్యాట్స్‌మన్ కూడా కావడం విశేషం. టీ20 ఇన్నింగ్స్‌లో 150 ప్లస్ రన్స్ చేసిన ఫస్ట్ ఇండియన్ బ్యాట్స్‌మెన్ కూడా తిలకే. ఇక ఆల్ రౌండర్ విశాఖపట్నం నితీష్ కుమార్‌రెడ్డి పర్ ఫార్మెన్స్ చూస్తే చేతికి బాల్ ఇచ్చినా, బ్యాట్ ఇచ్చినా రెచ్చిపోవడమే పనిగా పెట్టుకున్నాడు. నితీష్‌ని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.6 కోట్లు పెట్టి రీటెయిన్ చేసుకుంది. గత ఐపిఎల్లో నితీష్ పర్ఫార్మెన్స్ ఆ తరువాత టీమిండియాలోనూ ఛాన్స్ దక్కేలా చేసింది. ఈ వేలంలో సీనియర్స్ సిరాజ్, తిలక్, నితీష్ కుమార్‌రెడ్డికి పలికిన ధరలు కంటే ఎక్కువ. ఐపిఎల్లోకి వీళ్లకంటే ముందే ఎంట్రీ ఇచ్చి సీనియర్స్ అజింక్య రహానే, వాషింగ్టన్ సుందర్, కృనాల్ పాండ్య లాంటి ఆటగాళ్లు కూడా అంత ధర పలకలేదు. కాగా ఐపిఎల్ ఫాలో అయ్యే వారికి గుర్తుకొచ్చే గుంటూరు షేక్ రషీద్‌ను చెన్నై సూపర్ కింగ్స్ రూ.30 లక్షలు పెట్టి కొనుగోలు చేసింది.

గతేడాది కూడా ఆయన చెన్నై సూపర్ కింగ్స్‌లోనే ఉన్నాడు. ఈ ఏడాది కూడా ఆ జట్టు మరోసారి అతడిని సెలెక్ట్ చేసుకుందంటే అది అతడిపై ఉన్న నమ్మకాన్ని సూచిస్తోంది. అలాగే కాకినాడకు చెందిన పెనుమత్స సత్యనారాయణరాజును ముంబై ఇండియన్స్ రూ.30 లక్షలు పెట్టి సొంతం చేసుకుంది. డొమెస్టిక్ క్రికెట్‌లో రాణిస్తున్న అతనికి ఇదే తొలి ఐపిఎల్ సీజన్. పేస్ బౌలింగ్‌లో రాజు దిట్ట. అందుకే ముంబై అతన్ని సెలెక్ట్ చేసుకుంది. డొమెస్టిక్ క్రికెట్లో రాణిస్తున్న మరో క్రికెటర్ శ్రీకాకుళానికి చెందిన త్రిపురపై ఢిల్లీ క్యాపిటల్స్ ఆశలు పెట్టుకుంది. రూ.30 లక్షలు పెట్టి వేలంలో అతన్ని సొంతం చేసుకుంది. ఢిల్లీ క్యాపిటల్స్ స్పిన్ బౌలింగ్‌కు అతడు ఒక అసెట్ అవుతాడని ఢిల్లీ ప్లాన్ చేసుకుంటోంది. ఏపి డొమెస్టిక్ క్రికెట్లో రాణిస్తున్న మరో యువ కెరటం పైలా అవినాష్. విశాఖపట్నానికి చెందిన ఈ యువ క్రికెటర్ ను పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ ఆల్ రౌండర్ కోసం పంజాబ్ రూ.30 లక్షలు వెచ్చించింది.

# గ్లోబల్ సూపర్ లీగ్‌లో.. 'అమెజాన్' గెలుపు

### 6 వికెట్ల తేడాతో ఓడిన లాహోర్ ఖలందర్స్

**ఢిల్లీ:** గ్లోబల్ సూపర్ లీగ్-2024లో భాగంగా లాహోర్ ఖలందర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అమెజాన్ వారియర్స్ విజయం సాధించింది. గయానా వేదికగా గ్లోబల్ సూపర్ లీగ్ భారత కాలమానం ప్రకారం బుధవారం నుండి ప్రారంభమైంది. ఈ లీగ్‌లో భాగంగా లాహోర్ ఖలందర్స్,గయానాఅమెజాన్ వారియర్స్ జట్లు తలపడ్డాయిది.




ఈ మ్యాచ్‌లో 6 వికెట్ల తేడాతో అమెజాన్ వారియర్స్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఖలందర్స్ 19.2 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌట్ అయింది. టామ్ ఏబెల్ 48 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, వికెట్ కీపర్ రొసింగ్టన్ 25 పరుగులు, లూక్ వెల్స్ 11 పరుగులతో రెండంకెల స్కోర్లు చేయగలిగారు. అమెజాన్ వారియర్స్ బౌలర్లలో ప్రిటోరియస్ 4 వికెట్లు, తంజిమ్ మసన్ సకీబ్ 2 వికెట్లు, హసన్ ఖాన్ 2 వికెట్లు, ఇమ్రాన్ తాహిర్ ఒక వికెట్‌ను దక్కించుకున్నారు. 126 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన అమెజాన్ వారియర్స్ బ్యాటర్ షాయ్ హోప్ 45 పరుగులతో నాటౌట్‌గాను, కీమో పాల్ 27 పరుగులు చేసి నాటౌట్‌గా రాణించడంతో 17.5 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి విజయ తీరాలకు చేరింది. వారియర్స్ ఇన్నింగ్స్‌లో మొయిన్ లీ 17 పరుగులు, మార్క్ దయాల్ 1 పరుగు, షిమ్రోన్ హెట్‌మైర్ 14 పరుగులు, రోస్టన్ ఛేస్ 15 పరుగులు చేశారు. ఖలందర్స్ బౌలర్లలో సలనఖమన్ మిర్జా 2 వికెట్లు, ఆసిఫ్ అఫ్రిది 2 వికెట్లు పడగొట్టారు.




## డోపింగ్ టెస్ట్ నిరాకరణతో బజరంగ్ 4 యేళ్లు బ్యాన్

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ బజరంగ్ పునియా తాజాగా నిషేధానికి గురయ్యాడు. యాంటీ డోపింగ్ నిబంధనలు ఉల్లంఘించినందుకు నాడా అతడిపై నాలుగేళ్ల నిషేధం విధించింది. మార్చి 10న జాతీయ జట్టుకు ఎంపిక ట్రయల్స్ సందర్భంగా డోప్ టెస్ట్ కోసం నమూనా ఇవ్వడానికి అతడు నిరాకరించడం వల్ల ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

# బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ శుభారంభం



**ఢిల్లీ:** సయ్యద్ మోదీ ఇంటర్నేషనల్ వరల్డ్ టూర్ సూపర్-300 బ్యాడ్మింటన్ టోర్నీ మిక్స్‌డ్ డబుల్స్, మహిళల, పురుషుల సింగిల్స్ విభాగాల్లో భారత ఆటగాళ్లు శుభారంభం చేశారు. తెలంగాణకు చెందిన సిక్కిరెడ్డి-సుమిత్‌రెడ్డి ద్వయం గద్దె రుత్విక శివాని-రోహన్ కపూర్ జోడీ, కె మనీషా-షేక్ గౌస్ జంట తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. తొల రౌండ్ మ్యాచ్‌ల్లో టాప్ సీడ్ సిక్కి-సుమిత్ 21-10, 21-18తో సంజిత్ సుబ్రమణియన్-గౌరీ కృష్ణలపైన, శివాని-రోహన్ జోడీ 21-14, 21-12తో నితిన్-అనఘా ద్వయంపై విజయం సాధించారు. హైదరాబాద్‌కు చెందిన కె మనీషా-షేక్ గౌస్ జోడీ కూడా ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరింది. తొలి రౌండ్‌లో మనీషా-గౌస్ ద్వయం 21-16, 12-21, 21-19తో నితిన్ కుమార్-రిధి కౌర్ తూర్‌లను ఓడించింది. ఇక మహిళల సింగిల్స్ విభాగంలో భారత ప్లేయర్లు నవ్య కందేరి, తన్వీ శర్మ, మాన్సిసింగ్ మెయిన్ డ్రాకు అర్హత పొందారు. క్వాలిఫయింగ్ మ్యాచ్‌ల్లో నవ్య 21-8, 21-8తో సాక్షి గహ్లావత్‌పై, తన్వీ శర్మ 21-12, 21-10తో అశి రావత్‌పైన, మాన్సి సింగ్ 21-11, 14-21, 21-12తో బోనం ప్రశంసపై గెలిచారు. కాగా పురుషుల సింగిల్స్ విభాగంలో భారత క్రీడాకారులు రిత్విక్, సిద్దార్థ ప్రతాప్ సింగ్, సనీత్ దయానంద్ మెయిన్ డ్రాకు చేరుకున్నారు.. మరోవైపు పురుషుల డబుల్స్ విభాగం నుండి టాప్ సీడ్ సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ చివరి నిముషంలో వైదొలగింది.

## బిడబ్ల్యూఎఫ్ ఫైనల్స్‌కు గాయత్రి, ట్రెసా



**ఢిల్లీ:** ప్రపంచ బ్యాడ్మింటన్ సమాఖ్య (బిడబ్ల్యూఎఫ్) వరల్డ్ టూర్ ఫైనల్స్‌కు భారత్ జంట పుల్లెల గాయత్రి గోపీచంద్-ట్రెసా జాలీ జోడీ అర్హత సాధించింది. మహిళల డబుల్స్‌లో గాయత్రి-ట్రెసా వరల్డ్ ర్యాంకింగ్‌నప్రకారం అర్హత సాధించారు. బిడబ్ల్యూఎఫ్ ప్రకటించిన ఈ ర్యాంకింగ్స్‌లో టాప్ 8 జోడీలు ప్రతిష్టాత్మక టోర్నీ ఆడతాయి.

భారత్ నుండి ఈ టోర్నీలో వీరిద్దరు మాత్రమే బరిలోకి దిగుతున్నారు. ఈ సీజన్‌లో గాయత్రి-ట్రెసా నిలకడగా రాణించారు. చైనా మాస్టర్స్ టోర్నమెంట్‌లో ప్రిక్వార్టర్స్‌లోనే ఓడినా, ఇతర టోర్నీల ప్రదర్శన వారికి ఈ అవకాశం కల్పింప చేసింది. సింగపూర్ ఓపెన్, మకావు ఓపెన్‌లలో గాయత్రి, ట్రెసా సెమీఫైనకు చేరారు. ఇప్పటి వరకూ బిడబ్ల్యూఎఫ్ టూర్ ఫైనల్స్‌లో మహిళల సింగిల్స్ విభాగంలో పీవీ సింధు మాత్రమే 2018లో విజేతగా నిలిచింది. చైనాలోని హాంగ్జూలో డిసెంబరు 11-15 తేదీల మధ్య బీడబ్ల్యూఎఫ్ ఫైనల్స్ జరుగుతాయి.

## వాణిజ్యం


# ఆర్‌బిఐ గవర్నర్ పదవీకాలం పొడిగింపు!

**న్యూఢిల్లీ, నవంబరు 27:** తాజాగా చెన్నైలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో ఎసిడిటీ సంబంధిత కారణంగా చేరిన రిజర్వ్‌బ్యాంక్ గవర్నర్ మంగళవారం డిశ్చార్జ్ అయినా సంగతి మీకు తెలిసిందే.అయితే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్‌గా శక్తికాంత దాస్ పదవీకాలం వచ్చే నెల డిసెంబర్‌తో ముగియనుంది. కానీ శక్తికాంత దాస్ ఆర్బిఐ గవర్నర్‌గా మరోసారి కొనసాగే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అయితే అతను మరోసారి మూడేళ్ల పదవీకాలం పాటు కొనసాగుతాడా లేదా అనేది స్పష్టంగా లేదు. ప్రస్తుత పదవీకాలం డిసెంబర్ 12తో ముగియడంతో ఆయన మరో రెండేళ్ల పాటు పదవిలో కొనసాగుతారని అంచనా వేస్తున్నారు. శక్తికాంత దాస్‌కు గవర్నరుగా మూడోసారి అవకాశం గురించి చర్చలు కొనసాగుతున్నాయని, త్వరలో ప్రకటన వెలువడే అవకాశం ఉందని ఒకనివేదిక పేర్కొంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా శక్తికాంత దాస్‌ను తిరిగి నియమించేందుకు ఆర్థిక మంత్రిత్వ శాఖ నుంచి ఒక సిఫార్సును అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆఫ్ క్యాబినెట్ (ఏసీసీ)కి అందజేయడం జరిగింది. ఈ విషయంపై త్వరలో ఫైనల్ నిర్ణయం వెలువడే అవకాశంఉంది అని తెలిపారు. నివేదికల ప్రకారం మహారాష్ట్ర, జార్ఖండ్‌రాష్ట్రాల ఎన్నికల కారణంగా శక్తికాంత దాస్‌ను ఆర్‌బిఐ గవర్నర్‌గా తిరిగి నియమించడంలో ఆలస్యం జరిగి ఉండవచ్చు. మరోవారం రోజుల్లోగా ఆయన నియామకంపై చివరినిర్ణయం వెలువడే అవకాశంఉంది. ప్రైమ్‌మినిస్టర్ ఆఫీసులో కేబినెట్ నియామకాల కమిటీగవర్నర్ని నియమించే బాధ్యత ఉంటుంది. శక్తికాంత దాస్ మళ్లీ నియమితులైతే తన పదవీ కాలాన్ని రెండుసార్లు పొడిగించిన రెండవ ఆర్‌బిఐగవర్నర్‌అవుతారు. అలాగే అతని పదవీకాలాన్ని ఏడాదికి మించి పొడిగిస్తే అతను ఎక్కువ కాలం పని చేసిన ఆర్‌బిఐ గవర్నర్ల ర్యాంక్‌లో చేరతారు. 12 డిసెంబర్ 2018న ఉర్జిత్ పటేల్ తర్వాత గవర్నర్‌గా బాధ్య తలు చేపట్టిన శక్తి కాంతదాస్ మూడేళ్ల పూర్తయిన తర్వాత 2021 డిసెంబర్‌లోరెండ వసారి తిరిగి గవర్నర్‌గా నియమితుల య్యారు. 2024లో వరుసగా రెండవ సంవత్సరం, గ్లోబల్ ఫైనాన్స్ ద్వారా దాస్ ప్రపంచంలోని టాప్ సెంట్రల్ బ్యాంకర్‌గా పేరుపొందారు.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్‌మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ, చివరికి లాభాల్లో స్థిరపడ్డాయి.అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు సూచీలకు కలిసాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్ హెజ్ బల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం మన మార్కెట్లకు కలిసొచ్చింది. సెన్సెక్స్ ఉదయం 80,121.03 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 80,004.06) లాభాల్లో పరిశీలన. ఉదయం కాసేపు ఒడుదుడుకులు ఎదుర్కొన్నారు. మధ్యాహ్నం తర్వాత కొనుగోళ మద్దతుతో లాభాల్లో కొనసాగుతోంది. చివరికి 230 పాయింట్ల లాభంతో 80234 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 80 పాయింట్ల లాభంతో 24274.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 84.44గా ఉంది. అదానీ పోర్ట్స్, ఎన్టీపీసీ, హెచ్ డీఎఫ్సీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్, మారుతి సుజుకీ షేర్లు లాభాల్లో ముగిశాయి. టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఎస్బీఐ, సన్ఫార్మా, ఏషియన్ కంపెనీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 72:33 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 2673 డాలర్ వద్ద ట్రేడవుతోంది. అదానీ గ్రూప్ స్టాక్స్ రాణించాయి. తమ గ్రూప్ కంపెనీలపై వచ్చిన ఆరోపణలపై ఆ గ్రూప్ వివరణ ఇచ్చిన నేపథ్యంలో దాదాపు అన్ని స్టాక్స్ లాభాల్లో ముగిశాయి. అదానీ పవర్, అదానీ టోటల్



గ్యాస్ 20 శాతం చొప్పున లాభపడగా, అదానీ ఎనర్జీ, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు 10 శాతం చొప్పున రాణించాయి. మిగిలిన షేర్లూ ఓ మోస్తరుగా లాభపడ్డాయి.

## తక్కువకే ఎన్‌టిపిసి లిస్టింగ్

**ముంబై, నవంబరు 27:** మెయిన్ కేటగిరీలో వచ్చిన ఐపీవో బుధవారం దేశీయ స్టాక్ మార్కెట్లలోకి అడుగుపెట్టింది. అయితే కంపెనీ ఎన్ఎస్ఈలో ఒక్కోటి రూ.111.50తో 3.24 శాతం ప్రీమియం రేటు వద్ద జాబితా అయ్యాయి. ఇదేక్రమంలో బీఎస్ఈలో కంపెనీ షేర్లు ఒక్కోటి 3.33 శాతం ప్రీమియం రేటు రూ.111.60కి అడుగుపెట్టాయి. వాస్తవానికి ఈ గ్రీన్ ఎనర్జీ కంపెనీ ఊహించిన స్థాయిలో లిస్ట్ కాకుండా మ్యూటెడ్ లిస్టింగ్ నమోదు చేసింది. దీంతో చాలా మంది పెట్టుబడిదారులు తొలుత నిరాశకు గురయ్యారు. అయితే అడుగుపెట్టిన కొద్దినిమిషాల్లోనే పెట్టుబడిదారుల నుంచి కొన సాగిన కొనుగోళ్ల కోలాహలంతో స్టాక్ ధర ఏకంగా 10 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ తాకింది. అప్పర్ సర్క్యూట్ తాకిన తర్వాత ఎన్ఎస్ఈలో కంపెనీ షేర్ల ధర ఒక్కోటి రూ.122.65 వద్ద ట్రేడింగ్ కొనసాగిస్తున్నాయి. ఇదే క్రమంలో మాతృసంస్థ ఎన్టీపీసీ స్టాక్ ధర 2.07 శాతం పెరిగి ఎన్ఎస్ఈలో ఒక్కోటి రూ.369.15కి చేరుకుంది. ఇక్కడ కంపెనీ మరో గుడ్ న్యూస్ కూడా ప్రకటించింది. గ్రీన్ ఎనర్జీ ప్రైస్ బ్యాండ్ ఒక్కో షేరుకు రూ.102 నుండి రూ.108 వద్ద ఉంచిన సంగతి తెలిసిందే. దీంతో




కంపెనీ లాట్ పరిమాణాన్ని 138 షేర్లుగా ఉంచటంతో ఇన్వెస్టర్లు కనీసం రూ.14,904 పెట్టుబడిగా పెట్టాల్సి వచ్చింది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపీవోలో ఒక్కో షేరును రూ.5 తగ్గింపు ధరకు విక్రయించింది. రిటైల్ పెట్టుబడి దారుల కోసం కంపెనీ తన ఐపీవోను నవంబర్ 19 నుంచి నవంబర్ 22 వరకు తెరచి ఉంచింది. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ తాజా ఐపీవో ద్వారా దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి ఏకంగా రూ.10,000 కోట్లను సమీకరించాలని లక్ష్యంతో వచ్చిన సంగతి తెలిసిందే. ఇందుకోసం కంపెనీ 92.59 కోట్ల తాజా షేర్లను పెట్టుబడిదారులకు విక్రయిం చింది. అలాగే యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.3960 కోట్లను సమీకరించింది. 2022 ఏప్రిల్‌లో స్థాపించబడిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ ఆగస్టు చివరి నాటికి 3,071 లీజూ సోలార్ ఎనర్జీ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇదే క్రమంలో విండ్ ఎనర్జీ కేటగిరీ కింద 100 లీజూ కార్యాచరణ సామర్థ్యాన్ని కలిగి ఉంది. కంపెనీ పోర్ట్‌ఫోలియోలో 14,696 మెగావాట్లు ఉండగా.. ఇందులో 2,925 మెగావాట్ల కార్యాచరణ ప్రాజెక్టులు, 11,771 మెగావాట్ల కాంట్రాక్ట్‌తో పాటు కొన్ని పూర్తయిన ప్రాజెక్టులు ఉన్నాయి.

# అదానీకి మరో షాక్

**ముంబై, నవంబరు 27:** అదానీ సంస్థకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అదానీ సంస్థ భాగస్వామిగా ఉన్న కొలంబో పోర్టు టెర్మినల్ ప్రాజెక్టు నిర్మాణానికి యూఎస్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (డీఎఫ్‌సీ) నుంచి రావాల్సిన రుణం ఆగిపోయింది. శ్రీలంక రాజధానిలో చేపడుతున్న ఈ ప్రాజెక్టు కోసం రూ.4,661 కోట్ల రుణాన్ని మంజూరు చేసేందుకు గత నవంబర్‌లో అమెరికా ప్రభుత్వ సంస్థ అయిన డీఎఫ్‌సీ అంగీకరించింది. అయితే, భారత ప్రభుత్వ అధికా రులకు లంచాలు ఇచ్చారని గౌతమ్ ఆదానీ సహా అదానీ గ్రూప్ ముఖ్యులపై అమెరికా న్యాయ శాఖ ఆరోపణల నేపథ్యంలో ఈ రుణం ఆగిపోయింది. ఇప్పటివరకు ఈ రుణం కింద నిధులు విడుదల చేయని డీఎఫ్‌సీ ఇప్పుడు తన నిర్ణ యాన్ని సమీక్షి ంచుకుంటున్నది. అదానీపై అమెరికా న్యాయశాఖ చేసిన ఆరోపణలపై అవగాహన ఉందని, ఈ అంశాన్ని సమీక్షి స్తున్నామని డీఎఫ్‌సీ ఒక ప్రకటనలో పేర్కొన్నది. పోర్టు టెర్మినల్ నిర్మాణానికి రుణం ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని తెలిపింది. మా ప్రాజెక్టులు, భాగస్వాములు అత్యు న్నత నిబద్ధత, సమగ్రతా ప్రమాణాలను పాటించేందుకు మేం కట్టుబడి ఉన్నాం అని డీఎఫ్‌సీ పేర్కొన్నది.




# భారత్‌లో 5జి జోష్

**న్యూఢిల్లీ, నవంబరు 27:** టెలికం రంగంలో భారత్‌లో 5జి కొత్త పుంతలు తొక్కుతోంది. 2030 నాటికి 5జీ చందాదార్ల సంఖ్య మూడు రెట్లు దూసుకెళ్లి 97 కోట్లకు చేరుతుందని నెట్‌వర్కింగ్, టెలికమ్యూనికేషన్స్ దిగ్గజం ఎరిక్సన్ రూపొందించిన కంజ్యూమర్ ల్యాబ్ రీసర్చ్ నివేదిక ఆ సమయానికి మొత్తం మొబైల్ కస్టమర్లలో 5జీ యూజర్ల వాటా ఏకంగా 74 ఎగబాకుతుందని అందిస్తుంది. ఎరిక్సన్ మొబిలిటీ రిపోర్ట్




ప్రకారం 2024 చివరి నాటికి భారత్‌లో 5జీ సబ్‌స్క్రిప్షన్‌లు 27 కోట్లు నమోదు కావొచ్చనిఅంచనా. ఇది దేశంలోని మొత్తం మొబైల్ కస్టమర్లలో 23శాతం. ఇక అంతర్జాతీయంగా 50 చందాదార్ల సంఖ్య ఈ ఏడాది చివరికల్లా దాదాపు 230 కోట్లుగా ఉంటుంది. ఇది మొత్తం గ్లోబల్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్లలో 25 సమానం. 2030 నాటికి ప్రపంచవ్యాప్తంగా 630 కోట్ల మంది 50 మొబైల్ సేవలను వినియోగిస్తారని నివేదిక అంచనా వేస్తోంది. 5జీ వినియోగదార్ల సంఖ్య 2027లో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 4జీ సబ్‌స్క్రిప్షన్‌లను అధిగమిస్తుందని అంచనా. మొదటిసారిగా 6జి సేవలు 2030లో ప్రారం భం కావొచ్చు. భారతదేశంలోని స్మార్ట్‌ఫోన్ వినియోగ దారుల మెరుగైన పనితీరు కోసం వీడియో కాలింగ్, స్టీమింగ్, ఆన్‌లైన్ చెల్లింపులకు అదనంగా ఖర్చు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. 5జీ వినియోగదార్లలో ఆరుగురిలో ఒకరు తమ ప్రస్తుత నెలవారీమొబైల్ ఖర్చులో 20శాతం ఎక్కువ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారని ఎరిక్సన్ ఆగ్నేయాసియా, భారత్ నెట్‌వర్క్ సొల్యూషన్స్ హెడ్ ఉమాంగ్ జిందాల్ తెలిపారు. జనరేటివ్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (జెన్ ఏఐ) అప్లికేషన్లు 5జ్ పనితీరును నడిపించే కీలక సాధనాలుగా ఉద్భవించాయి. జెన్ ఏఐ యాప్‌లను ఉపయోగించే స్మార్ట్‌ఫోన్ యూజర్ల సంఖ్య వచ్చేఐదేళ్లలో పెరుగుతుంది. భారత్‌లోని 5జీ స్మార్ట్‌ఫోన్ కస్టమర్లలో 67 శాతం మంది ఐదేళ్లలో ప్రతీ వారం జెన్ ఏఐ యాప్‌లను ఉపయోగిస్తారని నివేదిక వివరించింది.

## వారెన్ బఫెట్ భారీ విరాళం

**ముంబై, నవంబరు 27:** వరల్డ్ బిలియనీర్, బెర్కైషైర్ హాథవే చైర్మన్ (బెర్క్‌షైర్ హాత్వే చైర్మన్) వారెన్ బఫెట్ (వారెన్ బఫెట్ గొప్ప మనసు చాటుకున్నారు. ఇప్పటికే కొన్ని వేల కోట్ల రూపాయలు విరాళంగా ఇచ్చిన ఆయన తాజాగా దాతృత్వ కార్యక్రమాలు(దాతృత్వ కార్యక్రమాలు) కోసం మరోసారి ఏకంగా 1.10 బిలియన్ డాలర్లు (ఇండియన్ కరెన్సీలో రూ.9300 కోట్లు)



విరాళంగా అందించారు. బెర్క్ షైర్ హాథవే వాటాలను 4 ఫౌండేషన్‌లకు ఈ నెల 25న విరాళంగా అందించారు. 147.4 బిలియన్ డాలర్లను పదేళ్ల వ్యవధిలో తన ముగ్గురు సంతానం వారసత్వంగా అందుకుంటారని బఫెట్ గతంలో తెలిపిన విషయం తెలిసిందే.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps